




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

గురువారం 5-6-2025 పేజీలు: 21


# విశాఖలో డీజీపీ పర్యటన



- అంతర్జాతీయ యోగ డే ఏర్పాట్లను పరిశీలించిన డీజీపీ
- ఈనెల 21న యోగ డే కార్యక్రమం
- ముఖ్య అతిథిగా హాజరుకానున్న ప్రధాని
- పోలీసు అధికారులతో డీజీపీ సమీక్ష
- ఆరు లక్షల మందితో గిన్నిస్ రికార్డుకు ప్రయత్నం
- ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

విశాఖలో ఇంటర్నేషనల్ యోగ డే ఈనెల 21న నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంది. ఈ కార్యక్రమానికి సంబంధించి కోఆర్డినేషన్ మీటింగు డీజీపీ హరీష్ కుమార్ గుప్త విశాఖలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కలెక్టర్ అలాగే సిపి అదే విధంగా రాష్ట్ర స్థాయి పోలీసు ఉన్నతాధికారులు ఐ జి టెక్నికల్ శ్రీకాంత్, ఫకీరప్ప , లా అండ్ ఆర్డర్ ఐజి పలువురు పాల్గొన్నారు. వీరితోపాటు రేంజ్ డీఐజీ , రేంజ్ ఎస్పీలు హాజరయ్యారు. అలాగే స్టేషన్ ఎస్ హెచ్ ఓ లు, ఏసీపీలు కూడా పాల్గొన్నారు. విశాఖలో నిర్వహించే యోగ డే కార్యక్రమంలో ప్రధానమంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొంటున్న (తరువాయి 2వ పేజీలో)

## బెట్టింగ్ మాఫియా

# గుట్టు విప్పిన టాస్క్‌ఫోర్స్



- పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్ ఆకస్మిక తనిఖీలు
- సైబర్ క్రైమ్‌కు నిందితుల అప్పగింత..!
- సైబర్ క్రైం విచారణలో వెలుగు చూడనున్న బెట్టింగ్ బాగోతం
- నేరస్తులపై పంజా విసురుతున్న టాస్క్ ఫోర్స్
- ఇప్పటికే శాంతి ఆశ్రయం భూ కబ్జా కేసులో ప్రధాన రౌడీ షీటర్లు అదుపులో..!
- సిపి నేతృత్వంలో టాస్క్ ఫోర్స్ దూకుడు

7వ పేజీలో



ప్రధాన నిందితుడు..?

# 'వెన్నుపోటు దినం' విజయవంతం



2వ పేజీలో

- చైతన్య పిలుపుతో జనంలో చైతన్యం
- వేలాదిగా తరలివచ్చిన నాయకులు ప్రజలు
- సూపర్ సిక్స్ హామీలు అమలు ఎక్కడ?
- ప్రశ్నిస్తామన్న పవన్ ప్యాకేజీతో కామ్
- యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య

## డీఎస్సీ పరీక్షల నిర్వహణకు

# పటిష్ట ఏర్పాట్లు చేయాలి



- అధికారుల సమీక్షలో జె.సి మయూర్ అశోక్ ఆదేశం
- 6వ నుంచి 12 కేంద్రాల్లో పరీక్షలు
- హాజరుకానున్న 57,895 మంది అభ్యర్థులు

విశాఖపట్నం, మేజర్ న్యూస్: ఈ నెల 06 నుంచి 30వ తేదీ వరకు జరగనున్న డీఎస్సీ పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని, సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ ఆదేశించారు. ఈ పరీక్షల నిర్వహణకు (తరువాయి 2వ పేజీలో)

## వైసీపీ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం

# నిరసన ర్యాలీ


## అధిక సంఖ్యలో పాల్గొన్న వైసీపీ క్యాడర్




**విశాఖపట్నం, రీజనల్ బ్యూరో చీఫ్:** కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆరోపిస్తూ వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు వెన్నుపోటు దినాన్ని బుధవారం విశాఖ నగరంలో వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించాయి. జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె రాజు, దక్షిణ, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్తలు వాసుపల్లి గణేష్ కుమార్, మొల్లి అప్పారావు ఆధ్వర్యంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విశాఖపట్నం జిల్లా పరిషత్తు (తరువాయి 2వ పేజీలో)

## 'వెన్నుపోటు దినం'

# విజయవంతం





**నరసన్నపేట జూన్ 4 మేజర్ న్యూస్ :** నరసన్నపేట నియోజకవర్గ యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో బుధవారం నరసన్నపేట పట్టణంలో నిర్వహించిన వెన్నుపోటు దినం నిరసన ర్యాలీ విజయవంతమైంది. నియోజకవర్గ నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీ ప్రారంభించిన ధర్మాన కృష్ణ చైతన్య. వేలాదిమంది నాయకులు కార్యకర్తలు ప్రజలతో కలిసి ర్యాలీ కూటమి ప్రభుత్వ ఏడాది పాలన పట్ల నిరసన వ్యక్తం చేస్తూ, సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు అందజేయడంలో విఫలమైన సర్కార్ పై వ్యంగ్యంగా నినాదాలు చేస్తూ ముందుకు కదిలారు. వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కృష్ణ చైతన్య స్థానిక తహసిల్దార్ కార్యాలయానికి చేరుకుని, తహసిల్దార్ కు వినతి పత్రం అందించారు. అనంతరము మీడియాతో మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి ఏడాది పాలన పూర్తి చేసుకున్న కూటమి ప్రభుత్వం, ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకుండా ప్రజలకు మోసం చేసి వెన్నుపోటు పొడిచిందని అన్నారు. కూటమి ఏడాది పాలనలో రాష్ట్రంలో అన్యాయాలు అక్రమాలు పెరిగాయని, గత ప్రభుత్వ పథకాలను రద్దు చేస్తూ, ప్రజా సంక్షేమానికి వెన్నుపోటు పొడిచిందని, ప్రతినెలా కేంద్రం నుండి అప్పులు తెచ్చి చంద్రబాబు ఆ నిధులు ఎక్కడికి మళ్లిస్తున్నారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రశ్నిస్తామన్న పవన్ కళ్యాణ్ ప్యాకేజీ తో కామ్ గా ఉండిపోయారని కృష్ణ చైతన్య అన్నారు. కూటమి పాలన కేవలం వైయస్సార్ కాంగ్రెస్ నాయకులను ఇబ్బందులు గురి చేయడానికి జరుగుతుందని, కార్యకర్తలను, నాయకులను, భయభ్రాంతులకు గురి చేయాలనే కూటమి నాయకుల కుతంత్రాలను నేటి వెన్నుపోటు దినం సమాధానంగా మిగిలిందని కృష్ణ చైతన్య అన్నారు. ప్రజలందరూ గడప దాటి కూటమి పాలనకు వ్యతిరేకంగా ముందుకు వచ్చారని, ఇప్పటికైనా పాలకులు కళ్ళు తెరిచి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ పథకాలను రద్దు చేస్తూ ప్రజలను ఇబ్బంది పెట్టడం చంద్రబాబు దుష్టపాలనకు అద్దం పడుతుందని కృష్ణ చైతన్య అన్నారు. ప్రజలందరికీ సంక్షేమాన్ని, ప్రభుత్వ పథకాలను చేరువచేసే వాలంటీర్ వ్యవస్థను రద్దు చేయడం, ఇంటింటికి రేషన్ సరుకులు అందించే రేషన్ బళ్లను తీసివేయడం, ప్రభుత్వ పాఠశాలలలో ఇంగ్లీష్ మీడియం విద్యను రద్దు చేయడం, చంద్రబాబు వికలాంగులను వృద్ధులను, మహిళలను పేదలను కష్టపెట్టేందుకు కంకణం కట్టుకున్నారని ధర్మాన కృష్ణ చైతన్య అన్నారు. మండుతున్న ఎండల సైతం లెక్కచేయకుండా వెన్నుపోటు దినం నిరసన ర్యాలీలో పాల్గొని విజయవంతం చేసిన నాలుగు మండలాల నాయకులకు, కార్యకర్తలకు ప్రజలకు ధర్మాన కృష్ణ చైతన్య కృతజ్ఞతలు తెలియజేశారు.

(మొదటి పేజీ తరువాయి)

## పటిష్ట ఏర్పాట్లు చేయాలి



సంబంధించిన ఏర్పాటు పై మేరకు బుధవారం తన ఛాంబర్లో అధికారులతో సమీక్షించారు. జిల్లాలో 12 కేంద్రాల్లో పరీక్షల జరగనున్న నేపథ్యంలో సమన్వయం వహించాలని, ఎక్కడా చిన్నపాటి లోపం కూడా తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. జూన్ 6 నుంచి 30వ తేదీ వరకు డీఎస్సీ షెడ్యూల్ ఉంటుందని, సుమారు 57,895 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. జిల్లాలో కొమ్మాది చైతన్య ఇంజనీరింగ్ కాలేజ్, పెద గంట్యాడ ఎస్.వి.ఎస్. సొల్యూషన్స్, షీలా నగర్, చినముషిడివాడ-1, 2 ఐయాన్ డిజిటల్ సెంటర్లు, ఎన్ఎస్టీఎల్ సమీపంలోని ఏడీజడ్ ఆర్వోనా డిజిటల్, మధురువాడ, రుషికొండ గాయిత్రీ విద్యా పరిషత్, దువ్వాడ విజ్ఞాన్, కాపు జగ్గరాజుపేట విజ్ఞాన్, శొంఠ్యాం ఎన్.ఎస్.ఆర్.ఐ.టి., నర్వా విట్స్ కళాశాలల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఆన్‌లైన్ విధానంలో ఉదయం 9.30 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటలు వరకు రెండు పూటలా పరీక్ష జరుగుతుందన్నారు. అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి గంట ముందుగా హాజరుకావాలని, హాల్ టిక్కెట్‌తో పాటు తప్పనిసరిగా ఆధార్ లేదా ఏదైనా గుర్తింపు కార్డును తీసుకురావాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని జేసీ ఆదేశించారు. ప్రతీ పరీక్షా కేంద్రానికి ఒక ఛీఫ్ సూపరింటిండెంట్, సిట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేయాలని సూచించారు.

## నిరసన ర్యాలీ

జంక్షన్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేకే రాజు మాట్లాడుతూ ఆనాడు ఎన్టీఆర్ ను వెన్నుపోటు పొడిచి దొడ్డిదారిలో ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు నాయుడు ఈరోజు ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారం చేపట్టి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచారని ఆయన ఆరోపించారు. అధికారం చేపట్టిన నాటి నుండి వైసీపీ నాయకులను, కార్యకర్తలను టార్గెట్ చేస్తూ అనేక రకాలుగా కేసులు బనాయించి అరాచక పాలన సాగిస్తూ సంవత్సరం గడిపేసారని, ప్రజల సంక్షేమం కోసం ఏనాడు పట్టించుకోవడం లేదని విమర్శించారు . వచ్చే ఎన్నికల్లో వీటి అన్నిటికీ తగిన మూల్యం చెల్లించుకోవలసి ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు గొల్ల బాబు రావు,శాసనమండలి సభ్యురాలు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి, మాజీఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు, కార్పొరేటర్లు, మాజీకార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు,సభ్యులు, రాష్ట్ర,పార్లమెంట్,సిటీ నాయకులు,మహిళా విభాగం నాయకులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్ ఆధ్వర్యంలో..

పెందుర్తి నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలు,వైసీపీ కార్యకర్తలు పాల్గొని తమ నిరసన తెలియచేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని,చేసిన మోసాలను తెలుపుతూ నేడు రాంపురం కార్యాలయం నుండి పెందుర్తి తహశీల్దార్ కార్యాలయం వరకు కార్యకర్తలతో ర్యాలీగా వెళ్ళి తహశీల్దార్ ఆనంద్ కుమార్ కి వినతి పత్రం ఇచ్చారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజు మాట్లాడుతూ హామీలు అమలు చేసే బాధ్యత నాది అని చెప్పి చంద్రబాబు,పవన్ కళ్యాణ్ లు ప్రజలకు బాండ్ పేపర్లు ఇచ్చారు..ఆ బాండ్ పేపర్లు ఇప్పుడు ఏం చేయాలి? అని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? అని ప్రజలు ప్రశ్నస్తున్నారు.చంద్రబాబు చేసిన మోసం అర్థమయ్యి జగన్ ను ఎందుకు ఓడించామని ప్రజలు బాధపడుతున్నారని అదీప్ రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి భగవాన్ జయరాం,పెందుర్తి ఎంపీపీ మదుపద నాగమణి అంజి,జడ్పీటీసీ ఉప్పిలి దేవి కనకరాజు, పైలా శ్రీనివాస్ రావు,పరవాడ జడ్పీటీసీ పైలా సన్యాసి రాజు,మాజీ కార్పొరేటర్ చొప్ప నాగరాజు,వార్డు అధ్యక్షులు మెంతి మహేష్,దాడి ఉమా మహేష్,దాసరి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

### మాజీ మేయర్ గొలగాని ఆధ్వర్యంలో..

మహా విశాఖ నగర మాజీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఆధ్వర్యంలో ఆరిలోవ ప్రాంతం నుంచి అధిక సంఖ్యలో వైసిపి కార్యకర్తలు నాయకులు బుధవారం జరిగిన వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆరిలోవ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లు అప్పారావు ,మక్బూల్ గారు ,షాకీనా, నాయకులు ,కార్యకర్తలు ,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విశాఖలో డీజీపీ పర్యటన

దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఈ సమావేశంలో పోలీసు ఉన్నతాధికారులు చర్చించారు. అంతకు ముందు యోగ డే కార్యక్రమాన్ని విశాఖలో ఎక్కడెక్కడ నిర్వహించాలని ఏర్పాట్లు చేశారో ఆ ప్రాంతాలను డిజిపి సందర్శించడం జరిగింది.బీచ్ రోడ్డు నుంచి భీమిలి,భీమిలి నుంచి పనోరమ హిల్స్ మీదుగా,మధురవాడ నుంచి ఆంధ్ర యూనివర్సిటీ, ఏయూ హెలిపాడ్,ఏయూ గ్రౌండ్స్ ను డిజిపి సందర్శించారు. ఈ ప్రాంతాల సందర్శన అనంతరం డిజిపి పోలీస్ ఉన్నతాధికారులతో కోఆర్డినేషన్ మీటింగ్ పెట్టారు.జూన్ 21న విశాఖ నిర్వహించే యోగ డే గిన్నిస్ రికార్డు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. సుమారు 6 లక్షల మందికి పైగా ప్రజలు ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొనే అవకాశం ఉంది.

### గిన్నిస్ రికార్డుకు ప్రయత్నం..!

విశాఖలో జూన్ 21న ప్రతిష్టాత్మకంగా నిర్వహించే యోగ డే కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. సుమారుగా రెండు లక్షల మందికి పైగా ఈ యోగ డే కార్యక్రమం లో పాల్గొనే అవకాశం ఉంది. అయితే ప్రస్తుతం పరిస్థితులు దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని గిన్నిస్ బుక్ లో రికార్డ్ నమోదు చేసినందుకు సుమారు 6 లక్షల మందికి పైగా విశాఖ ప్రజలు ఈ యోగ డే కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొనబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే చాలామంది ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి తమ పేర్లను నమోదు చేసుకున్నారు. అలాగే భద్రతపరమైన ఏర్పాట్ల విషయంలో కూడా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. డీజీపీ స్వయంగా ఏర్పాట్లను పరిశీలించారు.

## జన ఔషధి కేంద్రాన్ని ప్రారంభించిన గంటా



**విశాఖపట్నం, జూన్ 4, మేజర్ న్యూస్ :** మండలంలోని పందలపాక ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ 56 వ బెటాలియన్ లో ఏర్పాటు చేసిన జన ఔషధి కేంద్రాన్ని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన జనరిక్ మందులను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ కేంద్రాలను ప్రారంభిస్తున్నట్టు చెప్పారు. తక్కువ ధరలో లభించే ఈ మందులకు విస్తృత ప్రాచుర్యం కల్పించాలని చెప్పారు. అంతకు ముందు బోర్డర్ పోలీస్ ఫోర్స్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. జనరిక్ మందులను పంపిణీ చేశారు. డిఐజి పి.కె. అగర్వాల్, కమాండెంట్ హరిసింగ్, స్థానిక నాయకులు బి.ఆర్.బి.నాయుడు, తాత్రాజు అప్పారావు, ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, బమ్మిడి ఉమ, కాకర రమణ, కర్రోతు సత్యనారాయణ, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజలకు అందిస్తున్న సేవలు నిర్ణీత సమయంలోగా అందజేయాలి

## జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 4, మేజర్ న్యూస్:** ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సేవలు, సర్వీసులు నిర్ణీత గడువులోగా అందించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో పి.జీ.ఆర్.ఎస్. అర్జీలు, మ్యుటేషన్లు, రేషను షాపులు ద్వారా సరుకులు పంపిణీ, ఎపి సేవా సర్వీసులు, నీటితీరువా వసూళు ,,ఇంటిస్థలధరఖాస్తులుపరిశీలన, బాణాసంచా తయారీ యూనిట్ల తనిఖీ తదితర అంశాలపై రెవిన్యూ అదికారులతో జిల్లా కలెక్టరు సమీక్షా సమావేశం నిర్వహించారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో ప్రజలు అందజేసిన అర్జీలను నిర్ణీత సమయం లోగా పరిష్కరించాలని, అర్జీలు పెండింగు లేకుండా చర్యలు తీసుకోవాలని, తీసుకున్న చర్యలు యొక్క ఎండార్సుమెంటు కాపీని అర్జీదారునికి అందించాలని తెలిపారు. అర్జీల పరిష్కారం, శాఖాపరంగా అందిస్తున్న సేవలకు సంబంధించి ప్రజాభిప్రాయం అనుకూలంగా ఉండేటట్లు పనిచేయాలని తెలిపారు. బాణాసంచా తయారీ యూనిట్లలో తనిఖీలు నిర్వహించి నిబంధనల ప్రకారం పనిచేయని యూనిట్లపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. రెన్యువల్ కు వచ్చే ధరఖాస్తులను క్షుణ్ణంగా తనిఖీల అనంతరం మాత్రమే ఆమోదించాలని తెలిపారు. రేషను షాపుల ద్వారా సరుకుల పంపిణీ కార్యక్రమం సక్రమంగా అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. దివ్యాంగులు, వృద్ధులకు వారి ఇంటివద్దనే సరుకులు డీలర్లు అందించాలని, వారికి పంపిణీ శతశాతం పూర్తిచేయాలన్నారు. నీటి తీరువా వసూళ్లు జూలై నాటికి పూర్తిచేయాలని, బకాయిలు సకాలంలో వసూలు చేయడం ద్వారా కౌలురైతులకు వ్యవసాయ రుణాలకు యిబ్బం దులు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎ.పి. సేవా సర్వీసులు, మ్యుటేషన్లు, సర్వే తదితర అంశాలకు సంబంధించిన పెండింగు పనులను వెంటనే పూర్తిచేయాలని, నిర్ణీత కాలంలో సర్వీసులను ప్రజలకు అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, ఆర్.డి.ఒ.లు వి.వి. రమణ, షేక్ ఆయిషా, జిల్లా సప్లయి అధికారి కె.ఎల్.ఎన్. మూర్తి, జిల్లా సర్వే అదికారి, తహాశీల్దార్లు, ఉపతహాశీల్దార్లు, సర్వేయర్లు హాజరయ్యారు.

# జర్నలిస్టుల పిల్లలకు పాఠశాలల్లో 50 శాతం రాయితీ ఇవ్వాలి

## ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం



**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 4, మేజర్‌న్యూస్:** జిల్లాలో జర్నలిస్టుల పిల్లలకు అన్ని విద్యాసంస్థలలోనూ 50% ఫీజు రాయితీ ఇవ్వాలని, ఇందుకు సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతూ , అనకాపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ కి ఏపీయూడబ్ల్యూజే నాయకులు వినతి పత్రం అందించారు.

ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎం. రాంబాబు, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ కార్యదర్శి వెంకట అప్పారావు, అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు భాస్కర్ ,కార్యదర్శి గణేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ హామీల పై వైసిపి, సూపర్ నిరసన



**కె.కోటపాడు, జూన్ 4, మేజర్‌న్యూస్:** ప్రజల ఆశలతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామని చెప్పిన సీఎం చంద్రబాబు మాటలన్నీ వాగ్దానాలవే తప్ప, వాస్తవాలు కాదన్న విషయం ఏడాది గడిచే సరికి మరింత స్పష్టమవుతోంది. 'సూపర్ సిక్స్' పేరుతో ఇచ్చిన హామీలలో ఒక్కటి కూడా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారంటూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆగ్రహంతో రోడ్డెక్కారు. కె.కోటపాడు మండలం నుంచి ప్రారంభమైన ఈ నిరసన ర్యాలీ వందలాది ద్విచక్ర వాహనాలతో నియోజకవర్గ కేంద్రం మాడుగులకు ఊరేగింపుగా సాగింది.

ఈ సందర్భంగా ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ మాట్లాడుతూ, "ఇది పాలన కాదు – ప్రజల వెన్నుపోటు. చంద్రబాబు ప్రజలను మోసం చేయడమే కాక, వైఎస్ జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలను రద్దు చేసి ప్రజల జీవితాలను అంధకారంలోకి నెట్టాడు," అని మండిపడ్డారు. మాజీ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ఆధ్వర్యంలో నాలుగు మండలాల నుండి ఎంపీటీసీలు సర్పంచులు వేలాది మంది కార్యకర్తలు తమ నిరసన వ్యక్తం చేశారు .

# సోలార్ టాప్ నిర్మించుకోండి విద్యుత్ బిల్లు తగ్గించండి

## పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**అచ్చుతాపురం, జూన్ 4, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండలంలో ప్రభుత్వం అందించే పథకాలు అర్హులైన ప్రజలందరికీ అందేలా కృషి చేయాలని ఎమ్మెల్యే సుందరపు విజ యకుమార్ పేర్కొన్నారు. రాంబిల్లి మండలం పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీలతో సంబంధం లేకుండా ప్రజల కోసం పని చేయాలని సూచిం చారు. పథకంలో ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను హెచ్చరించారు. ఉపాధిహమీలో దొంగ మస్తరులు వేస్తున్నారని సభ్యులు ఆయన దృష్టికి తీసుకురాగా.. ఇటువంటి అవకతవకతకు పాల్పడకుండా ఉపాధి సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. మరియు రాయితీతో మీ ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోండి విద్యుత్తు బిల్లు తగ్గించుకోండి.. పోస్ట్ నీ ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీపీ ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

# నేడు నాగయ్యపేట గ్రామ దేవత పెద్ద పండగ

**దేవరాపల్లి, జూన్ 4, మేజర్‌న్యూస్:** మండలంలోని నాగయ్యపేట గండిమారమ్మ గ్రామదేవత పెద్ద పండగ గురువారం జరగనుంది. ఈ పండగ నిర్వాహణ కోసం భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. విద్యుత్ అలంకరణతోపాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. గత 25 సంవత్సరాల తరువాత జరగడంతో భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు.



# వెన్నుపోటు దినోత్సవం కార్యక్రమంలో ముత్యాల నాయుడు




**వి మాడుగుల, జూన్ 4, మేజర్‌న్యూస్:** ఈరోజు మాడుగుల నియోజకవర్గ మాడుగుల లో మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు ఆధ్వర్యంలో నాలుగు మండలాలు కార్యకర్తలు నాయకులు ర్యాలీగా వెళ్లి ఎమ్మార్వో ఆఫీస్ లో వినతి పత్రం అందజేశారు మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు మరియు సూపర్ సిక్స్ అమలు చేయకుండా ఎన్నికల ప్రసార సమయంలో ఇచ్చిన హామీలు ప్రజలకు వెన్నుపోటు పొడిచారని ఆయన విమర్శించారు వెన్నుపోటు పొడుస్తూ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలకు మోసం చేశారని కూటమి ప్రభుత్వం మోసాలు చేస్తూ ఉందని ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు ఈర్లి అనురాధ మాడుగుల జడ్పిటిసి కిమిడి రమణమ్మ ఎంపీపీ తాళపు రెడ్డి వెంకట రాజారాం మాజీ ఎంపీపీ పెదబాబు నాలుగు మండలాల నుండి ఎంపీపీలు జడ్పిటిసి లు సర్పంచు లు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించిన ఎమ్మెల్యే



**అచ్చుతాపురం, జూన్ 4, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి నియోజవర్గంలో రాంబిల్లి మండలం ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించడమే కాకుండా సంబందిత అధికారులతో సమస్యల పరిష్కార మార్గాలపై చర్చించి త్వరితగతిన పరిష్కారం చూపించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు తదిరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



**మెరకముడిదాం, జూన్ 4, మేజర్ న్యూస్:** మెరకముడిదాం పి.హెచ్.సి.ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా. ఎస్.జీవన్ రాణి బుదవారం సందర్శించారు .పీ హెచ్ సి సిబ్బంది హాజరు పట్టి , ఓ పి, రికార్డులను పరిశీలించారు. పి హెచ్ సీ లో నమోదు కాబడిన ఫుడ్ హాబిట్ , మరియు ఉపాధి హామీ పనులకు వెళ్లి వచ్చుటచే బడలిక కారణంగా సంభవించిన సాధారణ విరోచనాల పై ఆరా తీశారు. అలాగే మెరకముడిదాం గ్రామంలో సీజనల్ వ్యాధులైన విరోచనాలు, వాంతులు పై ఆరా తీశారు. గ్రామ స్థాయిలో జరుగుతున్న సర్వేను జిల్లా సర్వేలెన్స్ అధికారి డా.సత్యనారాయణ, ఎపిడెమిక్ సెల్ విస్తరణ అధికారి సత్తిరాజు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త కేసులు నమోదు కాలేదన్నారు. ఇకపై గ్రామాల్లో ఏ.ఎన్.ఎమ్ లు, ఎమ్మెల్ హెచ్ పి లు, ఆశ కార్య కర్తలు ప్రతీ రోజూ ఇంటింటి సర్వే నిర్వహించాల్సిందిగా ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేసారు. అనంతరం సచివాలయం లో త్రాగునీటి వనరుల ఓవర్ హెడ్ ట్యాంక్ ల క్లీనింగ్, క్లోరినేషన్ రికార్డులను పరిశీలించారు. ప్రతీ గ్రామం లో ఆశ కార్య కర్తలు సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందులు , ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని , వ్యాధుల తీవ్రతను ఎప్పటికప్పుడు వైద్యాధికారి వారికి తెలియ చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెరకముడిదాం పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్. అజిత్ బాబు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది, స్థానిక ఎమ్మెల్ హెచ్ పి, స్థానిక ఏఎన్ఎం, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## పాతరేగలో ఉపాధి హామీ పథకం పనులు చేపట్టాలి



**రామభద్రపురం, జూన్ 4, మేజర్ న్యూస్:** మండల పరిధిలో పాత రేగ లో గత కొన్ని నెలలుగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు మంజూరు చేయకపోవడంతో వేతనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఈ గ్రామంలో జాబ్ కార్డులు సుమారు 350 ఉన్నప్పటికీ ఒక వారం మాత్రమే పనులు కల్పించారు 11 నెలల నుంచి పనులు కల్పించలేదని ఆ గ్రామానికి చెందిన టెక్కలి పైడితల్లి పెద్దింటి తిరుపతి పెద్దింటి అప్పలనాయుడు పెద్దింటి రామారావు తమ ఆవేదన వ్యక్తం చేశారు ఈ గ్రామానికి ఫీల్డ్ అసిస్టెంట్ మార్చి 2వ తేదీన చనిపోవడంతో ఇప్పటివరకు కొత్తగా ఫీల్డ్ అసిస్టెంట్ నియమించలేదని పనులు కూడా కల్పించలేదని వారు వాపోయారు దీనిపై జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తమ గ్రామానికి పనులు మంజూరు చేయాలని లేనియెల్ల జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహిస్తామని పాతరేగ గ్రామం జాబ్ కార్డు ఉన్న వేతన్దారులందరూ హెచ్చరించారు ఈ విషయం ఉపాధి హామీ ఏపీవో గొల్ల గాని తినాధరావు వివరణ కోరగా గ్రామంలో చెరువు పనులు మంజూరు చేయలేదని పారం పండుపనులు మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు త్వరలోనే ఈ గ్రామానికి పనులు మంజూరు చేయడానికి చర్యలు చేపడతామని ఆయన తెలిపారు

## నేడు పిరిడి జెడ్పీ హైస్కూల్లో మొక్కలు నాటే కార్యక్రమం: ఎంపీడీవో



**బొబ్బిలి, జూన్ 04: మేజర్ న్యూస్:** గురువారం ఉదయం 9 గంటలకు బొబ్బిలి రూరల్ మండలంలో పిరిడి గ్రామంలో స్థానిక హై స్కూల్ లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఎంపిడిఓ పి. రవికుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా, వనమహొత్సవంలి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కావున ఈ కార్యక్రమమునకు ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## విద్యుత్ స్మార్ట్ మీటర్లను వినియోగదారులు తిరస్కరించాలి




**బొబ్బిలి, జూన్ 04: మేజర్ న్యూస్:** విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వినియోగ దారులు అడ్డుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.శం కరరావు ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 41 లక్షల స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు విద్యుత్ బోర్డు నిర్ణయం చేసిందన్నారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటుతో వినియోగ దారులపై భారం పడుతుం దన్నారు. స్మార్ట్ మీటర్లు వలన పగటిపూట ఒక రేటు, రాత్రిపూట మరొక రేటు విద్యుత్ చార్జీలను వసూలు చేస్తారని చెప్పారు. స్మార్ట్ మీటర్లకు అయ్యే ఖర్చు వినియోగదారుల నుంచి ఒకొక్క మీటరుకు రూ.10,550 వసూలు చేస్తారన్నారు. ప్రతిపక్షంలో ఉన్న పుడు స్మార్ట్ మీటర్లను వ్యతిరే కించిన చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్టడం అన్యాయమన్నారు. స్మార్ట్ మీటర్లు ఏర్పాటును అడ్డుకోవాలన్నారు. స్నార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద నిరసన తెలువుతామని చెప్పారు. ఆయనతో సీపీఎం మండల కార్యదర్శి ఎస్.గోపాలం ఉన్నారు.

## వేసవి శిక్షణా తరగతులతో విద్యార్థులకు ఎంతో మేలు



**రామభద్రపురం, జూన్ 4 (మేజర్ న్యూస్):** వేసవి విజ్ఞాన తరగతుల్లో భాగంగా విద్యార్థులుకు పుస్తక పఠనం చేయించినట్టు లైబ్రేరియన్ సత్యవాణి తెలిపారు. బుధవారం విద్యార్థులకు భూత, భవిష్యత్, వర్తమాన కాలాల గురించి వివరించి వాటితో వాక్యాలు తయారు చేయమని విద్యార్థులకు నేర్పించినట్టు తెలిపారు. అలాగే విద్యార్థులకు శారీరక ఉల్లాసానికి వాలిబాల్, వె ఎదడుకు పదునుకు కేరమ్స్, లూడో, పైకుంఠపాలి తదితర ఆటలు ఆడించినట్టు తెలిపారు. విద్యార్థులు ఈ వేసవి వైజ్ఞానిక తరగతులను సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు.




# రాష్ట్రంలో సుపరిపాలనకు ఏడాది

### ఎమ్మెల్యే లోకం నాగ మాధవి



**నెల్లిమర్ల, జూన్ 4, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో సుపరిపాలనకు నాంది పలికి ఎడాదైందని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి చెప్పారు. పీడ విరగడై ఏడాది కార్యక్రమం నెల్లిమర్ల పట్టణంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యల పరిష్కరానికి ప్రజా క్షేత్రంలో ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఆదేశించారని చెప్పారు. తాను నిత్యమూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. నగరపంచాయతీలో మౌలిక సదుపాయాల కల్పనకు మునిసిపల్ మంత్రిని అభ్యర్థించి రూ.2 కోట్లు నిధులు మంజూరు చేయించామని చెప్పారు. అలాగే నియోజకవర్గంలో 101 గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం రూ.41 కోట్లు మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. ఎటువంటి అభివృద్ధికి నోచుకోని జరజాపుపేట, నెల్లిమర్ల గ్రామాలను గత ప్రభుత్వం నగరపంచాయతీగా మార్పు చేసిందని చెప్పారు. ఫలితంగా రెండు గ్రామాలు ప్రజలు ఉపాధి హామీ పనులు కోల్పోయారని వెల్లడించారు. నగరపంచాయతీలో పేదలకు గత ప్రభుత్వం 1400 మందికి నివాసయోగ్యం కాని స్థలంలో ఇళ్ళ పట్టాలు అందజేసిందని, దాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వాన్ని రూ.2 కోట్లు మంజూరు చేయాలని విన్నవించినట్లు చెప్పారు.

గత టిడిపి హయాంలో నిర్మాణం చేపట్టిన టిడ్ కో ఇళ్ళకు వైసిపి ప్రభుత్వ హయాంలో రహదారి సౌకర్యం కల్పించలేక పోయిందని విమర్శించారు. ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైసిపి వెన్ను పోటు దినోత్సవం నిర్వహించడం సిగ్గుచేటని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన జిల్లా నాయకులు లోకం ప్రసాద్, నాయకులు చనమల్లు వెంకటరమణ, డెంకాడ ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, జనసేన మండల అధ్యక్షులు పతివాడ అచ్చింనాయుడు, మండల కోఆర్డినేటర్ కరిమజ్జి గోవిందరావు, నాయకులు రవ్వా నాని, అప్పికొండ రవికుమార్ , యడ్ల గోవిందరావు, చైర్ పర్సన్ బంగారు సరోజిని, జనసేన ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ తుమ్ము లక్ష్మీరాజ్, జనా ప్రసాద్, ఎంఎం నాయుడు, పాండ్రింకి మహాలక్ష్మి, బంగారు శంకరరావు, బంగారు భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి సందర్భంగా బీజేపీ సంబరాలు

**లక్కవరపుకోట, జూన్ 4, మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు జరిగి ఫలితాలు జూన్ 4న రావడం ద్వారా కూటమి ప్రభుత్వ ఏర్పడి నేటికీ ఏడాది పూర్తి అయిన సందర్భంగా బిజెపి నాయకులు సంబరాలు చేసుకున్నారు మండల పార్టీ అధ్యక్షులు మోహన్ జరిగిన సమావేశంలో ముఖ్య నాయకులు అందరూ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరాచక పాలన ముగింపు ప్రజా పరిపాలన ప్రారంభమై సరిగ్గా ఏడాది పూర్తయింది. అని వైఎస్ఆర్ సి పి ప్రభుత్వంలో ప్రజలకు, స్త్రీలకు రక్షణ లేక, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక, విద్యార్థులు వైఎస్ఆర్సిపి మంత్రులు మాట్లాడే బూతులు వినలేక, వై ఎస్ ఆర్ సిపి నాయకులు అధికారులను బెదిరించి వారిపనులు మాత్రమే చేయించుకుని అక్రమ ఆస్తులు కూడా బెట్టారని రాష్ట్ర ప్రభుత్వం చేసే అప్పులు వలన ప్రజలు పన్నుల భారం భరించలేక వైఎస్ఆర్సిపి ప్రభుత్వం కూలిపోవాలని, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న, ప్రజలు సంతోషంగా ఉండాలన్నా, ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందాలన్న, కూటమి ప్రభుత్వం(టీడీపీ, బి. జె. పి జనసేన) రావాలని కోరుకున్నారుని అందుకే కూటమి ప్రభుత్వంపై విశ్వాసంతో 164 స్థానాలలో గెలిపించారని . ప్రజలు కోరుకున్న విధంగా ఏడాది పూర్తి కాకముందే, పల్లె పల్లెకు రహదారులు, నిరుద్యోగులకు మెగా డీఎస్సీ నోటిఫికేషన్, రేషన్ కార్డులు జారీ, ఇంటింటికి కొలాయి, వెనకబడిన వర్గాల వ్యాపార అభివృద్ధి కొరకు, బిసి, ఎస్సీ, మైనార్టీలకు, 50-60 శాతం రాయితీతో కూడిన బ్యాంకు రుణాలను మంజూరు చేశారుఅన్నారు. వృద్ధులకు 4000 పెన్షన్, వికలాంగులకు 6000 అందజేశారని అనేక కార్యక్రమాలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. అంతేకాకుండా ఎస్ కోట నియోజకవర్గం లో రేగపునిగిరి వేపాడ మండలంలో గిరిజన ప్రాంతాలలో రహదారులును స్వయంగా



నియోజవర్గ కూటమి ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి గారు, విశాఖ ఎంపీ మోత్కుపల్లి భరత్ పర్యటించి దశాబ్దాలుగా గిరిజనులు పడుతున్న ఇబ్బందులను చూసి ఆ గిరిజన ప్రాంతాలకు రోడ్లు వేశారు,అని కూనమోహన్ అన్నారు ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఎంపీ భరత్ గపలుమార్లు పర్యటించి ఇంటింటికి కులాయిలు, రోడ్లు, హాస్పిటల్ సచివాలయ భావనలు, మొదలగు అభివృద్ధి పనులు చేస్తూ, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని, గత ప్రభుత్వంలో ఎమ్మెల్యే, ఎంపీలను చాలామందికి తెలియదని కూటమి ప్రభుత్వం లో ఎమ్మెల్యే, ఎంపీ అందుబాటులో ఉంటున్నారని, నియోజకవర్గంలో ఏ పనైనా త్వరగా పూర్తి అవుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రధాన కార్యదర్శులు ఎల్ చందర్రావు, టీవీవీ సత్యనారాయణ, సీనియర్ నాయకులు సిహెచ్ అప్పారావు, బొడ్డు సత్యనారాయణ, గిడుదురు సత్యనారాయణ, ఎస్ కిరణ్ తదితరులు పాల్గొన్నారుడుకు పదునుకు కేరమ్స్, లూడో, పైకుంఠపాలి తదితర ఆటలు ఆడించినట్టు తెలిపారు. విద్యార్థులు ఈ వేసవి వైజ్ఞానిక తరగతులను సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు.




## కూటమి అన్యాయాలపై పోరాటాలు తప్పదు

**- పోలీసు కేసులకు భయపడేది లేదు**

**- మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు**



**పలాస, జూన్ 4, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయాలపై పోరాటాలు తప్పదని,ప్రశ్నించే వారిపై పోలీసు కేసులు పెడుతున్నారని ఈ నాలుగేళ్లలో వైసీపీ నాయకులపై ఎన్ని కేసులు పెట్టినా వెన్నుపోటు కూటమి ప్రభుత్వంపై పోరాటం ఆగదని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు.రాష్ట్ర వైసిపి పిలుపు మేరకు బుధవారం పలాసలో నిర్వహించిన వెన్నుపోటు ర్యాలీకి పెద్ద సంఖ్యలో వైకాపా శ్రేణులు హాజయ్యారు. వెన్నుపోటు ర్యాలీలో బాగంగా కాశీబుగ్గ వైఎస్ఆర్ స్వేర్ వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు వెన్నుపోటు రాజకీయం మెదటిగా తన మామ దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ను పొడిచి ప్రారంభించారని ఆయన పదవిని అక్రమించిన చంద్రబాబు, రెండవది గత ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన 147 హామీలలో ఒక్క హామి కూడా నెరవేర్చకుండా ప్రజలకు నేడు చంద్రబాబు చేస్తున్న వెన్నుపోటు రాజకీయాలు గా చెప్పుకోవచ్చున్నారు.పిల్లలకు,తల్లులకు, నిరుద్యోగులకు, మహిళలకు అందరికి నేడు చంద్రబాబు వెన్నుపోటు పొడిచారని, ఒకే వ్యక్తి పలుమార్లు వెన్నుపోటు పొడిచి గద్దినెక్కిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతారన్నారు. పలాస విషయానికి వస్తే సేవ్ పలాస, సేఫ్ పలాస నినాదంతో అధికారంలోనికి వచ్చి ఇసుక, కంకర, మట్టి లారీలపై 300 రూపాయలు చెప్పున్న వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. మద్యం సీసా పై 30 రూపాయలు అందనంగా అల్లుడు ట్యాక్స్ విధించి మందుబాబుల నుండి దోచుకుంటున్నారని ఆరోపించారు, ఒక రోజుకు మద్యంపై మూడు లక్షల వరకు అధనంగా కలక్షన్ చేస్తున్నారని, ఇలా రాష్ట్ర వ్యాప్తంగా మందుబాబుల నుంచి ఎంత దోచుకుంటున్నారో అర్ధం చేసుకోవాలన్నారు. మన కంటూ వచ్చే రోజున వైకాపా నాయకులకు ఇబ్బందులకు గురిచేసిన ఎవరిని వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. అనంతరం కాశీబుగ్గ నుంచి పలాస వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిష్టు గోపి, ఉంగ సాయి, పైల చిట్టి, బోర బుజ్జి, దువ్వాడ మధుకేశ్వరరావు, అంబటి ఆనంద్, గుజ్జ జోగారావు, దానయ్య, పి. విసతీష్, పి.హరి, దువ్వాడ రవి, బమ్మిడి సంతోష్, బత్తిన హేమేశ్వరావుతో పాటు పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ధర్మాన కృష్ణ చైతన్య



**పోలాకి, జూన్ 2, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం,జనవానిపేట గ్రామంలో బైరి రాజు - ఢిల్లీశ్వరిల కుమార్తె యోగిత రజస్వల ఫంక్షన్ కి హాజరైన యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య. ఈ కార్యక్రమంలో ధర్మాన క్రిష్ణ చైతన్య తో పాటు మాజీ డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపీపీ ముద్దాడ దమయంతి బైరాగి నాయుడు, మండల అధ్యక్షులు కణితి కృష్ణారావు, రాష్ట్ర యూత్ సంయుక్త కార్యదర్శి చింతు రాఘవ , పిరువాడ సర్పంచ్ దంత రమణ , మెండ రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి ధర్మాన ఆదేశాలతో..కదలిన వైఎస్సార్ కాంగ్రెస్

**- వైఎస్సార్ కాంగ్రెస్ తలపెట్టిన వెన్నుపోటు దినం సక్సెస్!!**



**శ్రీకాకుళం, జూన్ 4, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఆదేశాలతో శ్రీకాకుళం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ కార్యవర్గం కదంతొక్కింది. 3 వేల మంది కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ వైఫల్యంపై గళం వినిపిస్తూ రోడ్డెక్కారు. మండుటెండను లెక్క చేయక స్థానిక ఏడు రోడ్ల కూడలి నుంచి తహాశీల్దార్ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించి తమ నిరసన తెలిపారు. నమ్మిన ప్రజలను నట్టేట ముంచారని దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ ఇవాళ తెలుగు దేశం పార్టీ సర్కారు ఏర్పాటై ఏడాదయిన సందర్భంగా భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు జిల్లా కేంద్రంలో చేపట్టి, తమ గొంతుక వినిపించింది. వెన్నుపోటు దినం చేపట్టిన ఈ కార్యక్రమాలతో కార్యకర్తలలో నూతనోత్సాహం తొణికిసలాడింది. మాజీ మంత్రి ధర్మాన ఆదేశాలును అందుకున్న వారంతా.. కదలి వచ్చి ప్రధాన కూడళ్లు అన్నీ జై జగన్ .. జై ధర్మాన,టీడీపీ సర్కార్ పై వ్యతిరేక నినాదాలతో హోరెత్తించాయి. ముఖ్యంగా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఏ హామీ నెరవేర్చని దౌర్భాగ్య రీతిలో ఉందని పేర్కొంటూ.. ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ జిల్లా కేంద్రంలో ఉన్న తహాశీల్దార్ కు మెమొరాండం సమర్పించారు. ఏడాది కాలంలో లక్ష 50 వేల కోట్లు అప్పు చేయడం తప్ప మరొక్కటి లేనే లేదని, టిడిపి కూటం ప్రభుత్వం చేస్తున్న మోసాలు, అమలు కాని సూపర్ సిక్స్ హామీలు, దారుణంగా క్షీణించిన శాంతి భద్రతలు, అధికారులపై వేధింపులు, అక్రమ కేసులు, అరెస్టులు, యదేచ్ఛగా రెడ్ బుక్ రాజ్యాంగం అమలు, ప్రశ్నించే గొంతులను నొక్కుతున్న వైనం, ప్రజలకు టిడిపి కూటమి ప్రభుత్వం వెన్నుపోటు పై వినతి పత్రం అందజేశారు.

## రైతులకు రాయితీపై డ్రోన్ యంత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**పోలాకి, జూన్ 4, మేజర్‌న్యూస్:** రైతులను అన్ని విధాల ఆదుకునే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. పోలాకి మండలం , కత్తిరివానిపేట క్యాంప్ కార్యాలయంలో సబ్సిడీపై రైతులకు అందిస్తున్న డ్రోన్ యంత్రాలను అందజేశారు.9, 80,000/- విలువ చేసే డ్రోన్ యంత్రం రాయితీపై 7,84,000/- లభిస్తుందని పేర్కొన్నారు. రైతులు గ్రూపులుగా ఏర్పడి సంఘాన్ని ఏర్పాటు చేసుకోగలిగితే ఈ అవకాశం వారికి లభిస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భైరి భాస్కరరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కేశవరావు కుటుంబసభ్యులను పరామర్శించిన దువ్వాడ శ్రీనివాస్



**కోటబొమ్మాళి, జూన్ 4, మేజర్‌న్యూస్:** మండలం జీయన్నపేట గ్రామానికి చెందిన మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు ఇటీవల పోలీసులు కాల్పులలో మృతిచెందడంతో వారి కుటుంబసభ్యులకు బుధవారం జీయన్నపేటలో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పరామర్శించారు. ఈ సందర్భంగా కేశవరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అలాగే పలువురు కేశవరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమం లో పేరాడ. రమేష్, కూన. సూర్యం, బలగ.సూర్యారావు, బోనెల.యల్లయ్య , మోడి.భాస్కర్ రెడ్డి, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభిమానమే నన్ను గెలిపించింది..


శాసనసభ్యులు గొండు.శంకర్

**శ్రీకాకుళం, జూన్ 4, మేజర్‌న్యూస్:** ప్రజాభిమానమే నన్ను గెలిపించిందని, రాష్ట్రంలో సరికొత్త చరిత్ర సృష్టించామని, మరలా మరో చరిత్ర సృష్టిస్తామని శాసనసభ్యులు గొండు.శంకర్ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఘన విజయం సాధించి ఏడాది పూర్తయిందని, ఈ ఏడాదిలో అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు, అమలుపరిచారని, నా గెలుపుకు కారకులైన కార్యకర్తలకు, అభిమానులకు, ముఖ్యంగా 52,521 వేల ఓట్లతో భారీ మెజారిటీతో నన్ను గెలిపించిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలన్నారు. రాబోయే రోజుల్లో మరింత మెరుగైన పాలన అందిస్తామని, ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ఘన విజయం సాధించిన రోజు. 2024లో ఇదే రోజు సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో.. టీడీపీ, జనసేన, బీజేపీల కూటమి ఏకంగా 164 సీట్లతో అధికారంలోకి వచ్చిందని గుర్తుచేశారు. రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన ఈరోజు ప్రతి పౌరుడూ స్వేచ్ఛ, ప్రశాంతత పొందారని, రాష్ట్రాన్ని కూటమి చేతిలో పెట్టి సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు నాంది పలికిన రోజు కాబట్టి ఈ రోజు రాష్ట్ర ప్రజలందరికీ పండుగ రోజన్నారు. అమరావతి రాజధానిగా కూటమి ప్రభుత్వం తిరిగి ప్రారంభించిందని, ప్రపంచ స్థాయి రాజధాని నిర్మిస్తామన్న దిశగా చంద్రబాబు అడుగులువేస్తున్నారని, నన్ను గెల్పించటంలో భాగమైన ప్రతీ కార్యకర్తకు, అభిమాన ప్రజలకు, హృదయపూర్వక కృతజ్ఞతలని, అందరికీ అందుబాటులో ఉంటానని హామీనిచ్చారు.

# సహాయం అందించి చిన్నారి ప్రాణాలను కాపాడండి !

**- సహాయం కోసం ఎదురుచూస్తున్న కుటుంబ సభ్యులు**

**- కాలేయ మార్పిడి కోసం ఎదురుచూస్తున్న చిన్నారి**

**- సుమారు 25 లక్షల వరకు...**



**టెక్కలి, జూన్ 4, మేజర్‌న్యూస్:** పెద్ద మనసుతో సహాయం అందించి చిన్నారి ప్రాణాలను కాపాడాలని స్థానిక కుటుంబ సభ్యులు మిక్కిలి బాధతో ఎదురుచూస్తున్నారు.వివరాల్లోకి వెళితే టెక్కలికి చెందిన శ్రీకాంత్, శృతి దంపతులకు జన్మించిన ఆరు నెలల చిన్నారి కాలేయ మార్పిడి కోసం కొన్ని రోజుల నుండి అనేక ఇబ్బందులు పడుతున్నారు.ప్రాణాంతక కాలేయ వ్యాధి పిత్తశయ అట్రాసియాతో చిన్నారి బాధపడుతుంది. ఆమె బ్రతకడానికి తప్పనిసరిగా అత్యవ సరంగా కాలేయ మార్పిడి చేయాలని వైద్యులు తెలిపారు. శాస్త్రి చికిత్స చేయడానికి సుమారుగా 25 లక్షలు ఖర్చువుతుందని తెలిపారు. నిరుపేద కుటుంబం అవ్వడంతో 25 లక్షలు ఎక్కడి నుంచి తేవాలోనని తెలియక తల్లి తండ్రి బిక్కుబిక్కుమంటున్నారు. ఆర్థిక సహాయం కోసం కుటుంబ సభ్యులు వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వం గానీ, ఉన్నత స్థానంలో ఉన్నవారు గానీ సహాయం అందించాలని కుటుంబ సభ్యులు కోరుకుంటున్నారు.ఎవరైనా ఆ చిన్నారి కోసం సహాయం చేసేవారు శృతి (ఎస్బిఐ ఎకౌంటు నెంబర్ 31426281103) లేదా ఫోన్ పే నెంబర్ 7008014792, 9030624875 కి ఆర్థిక సహాయం అందించాలని కోరుకుంటున్నారు.

## కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

### బెల్ట్ షాపుల్ని తొలగించాలి



**గాజువాక, జూన్ 4 ,మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్. ఎఫ్. ఐ.డబ్ల్యూ ) విశాఖ జిల్లా అధ్యక్షురాలు కోన వనజాక్షి విమర్శించారు. బుధవారం గాజువాక, గంగవరం గ్రామంలో జాతీయ మహిళా సమాఖ్య 71వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కూటమీ ప్రభుత్వం వచ్చి సంవత్సరం గడుస్తున్న ఒక్క సంక్షేమ పథకం కూడా అమలు లేదని అన్నారు. వీధికొక బెల్ట్ షాపు అడుగడుగునా మద్యం షాపులు మాత్రం కనిపిస్తున్నాయని ఎన్నికల్లో బెల్ట్ షాపులు తొలగిస్తామని నేడు మద్యం అమ్ముకుంటుందని మండిపడ్డారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం నెలకు 1500 రూపాయలు ఇస్తామని ఎన్నికల్లో ఓట్లు వేసుకున్న కూటమి ప్రభుత్వం మహిళలను పూర్తిగా విస్మరించిందని అన్నారు. కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మహిళా సమైక్య కార్యవర్గ సభ్యురాలు పి.పద్మ, కొండమ్మ, ధనలక్ష్మి, దేవుడమ్మ, వెంకాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య కోరల్లో పాతనగరం

### - పాతనగరాన్ని కమ్మేస్తున్న పోర్టు కాలుష్యం - వ్యాదుల బారిన పడుతున్న పాతనగర వాసులు - చెత్త తరలింపు కేంద్రాల నుంచి వెలువడుతున్న దుర్వాసనలు త - కాలుష్యంతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న పాతనగర వాసులు - నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**విశాఖపట్నం, జూన్ 4 ,మేజర్‌న్యూస్:** విశాఖ పాతనగరం పోర్టు కాలుష్యంలో చిక్కుకుంది. పోర్టు దిగుమతి చేస్తున్న ఐరెన్‌ఓర్, బోగ్గు గాలిలో కలిసి వన్‌టౌన్ ప్రాంతాన్ని కమ్మేస్తుంది. ఈ గాలిని పీల్చిన వన్‌టౌన్ పరిసర ప్రాంతాల ప్రజలు శ్వసకోస వ్యాదులకు గురవుతున్నారు. చర్మ సంభందిత వ్యాదులతో బాదపడుతున్నారు. ఇంత జరుగుతున్నా పోర్టు కాలుష్య నియంత్రణకు అధికారులు తీసుకున్న చర్యలు కంటితుడుపుగానే ఉన్నాయి. ఇదే విషయాన్ని ఇటీవల ఎమ్మెల్యే వద్ద వన్‌టౌన్ ప్రజలు మొరపెట్టుకున్నారు. కాలుష్య నియంత్రణ మండలి కూడా కాలుష్య నియంత్రణలో సమర్ధవంతంగా పనిచేయడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. వాస్తవానికి విశాఖ పాతనగరం పోర్టు కాలుష్యంతో మసిబారిపోయింది. ఈ ప్రాంతంలో చాలా కట్టడాలు బొగ్గు రంగులో దర్శనమిస్తున్నాయి. నీళ్ళ కొద్ది సమయం భయట ఉంచితే నల్లటి రేణువులు తేలియాడుతున్నాయి. పోర్టు కాలుష్యాన్ని నియంత్రిస్తున్నామని గొప్పలు చెపుతున్న అధికారులు వాస్తవం చూస్తే అందుకు బిన్నంగా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. విదేశాల్లో వ్యాక్యూవమ్ టెక్నాలజీ ద్వారా షిప్ నుంచి పోర్టులోకి లోడింగ్ చేసిన బొగ్గు వంటివి గాలిలోకి తేలకుండా నియంత్రిస్తున్నారని, ఆ దిశగా పోర్టు అధికారులు చర్యలు చేపట్టడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. చిన్నపిల్లల నుంచి వృద్దుల వరకు శ్వాసకోస వ్యాదుల బారిన పడుతున్న నేపధ్యంలో పోల్యూషన్ కంట్రోల్ బోర్డు, ప్రభుత్వం కాలుష్య నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోఎరకుంటున్నారు. చెత్త తరలింపు కేంద్రం నుంచి దుర్వాసనలు.. మరోవైపు వన్‌టౌన్ ప్రాంతంలో చెత్త తరలింపు కేంద్రం ఉంది. చెత్తను ఎప్పటికప్పుడు తరలించాల్సి ఉండగా ఆ ధిశగా చర్యలు తీసుకోకపోవడంతో కిలోమీటర్ల దూరం ముక్కుపుటాలు అదిరిపోయేలా దుర్వాసన వస్తుంది. పలితంగా పలు వ్యాదులకు ప్రజలు గురవుతున్నారు. దీనిపై కూడా ప్రజలు పలుమార్లు అధికారులకు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఏడాదికి ఒకసారి పర్యవరణ దినోత్సవాలు నిర్వహించడం కాదని, పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్యం దృష్టి సారించి, కాలుష్య నియంత్రణకు ఏడాది పోడుగునా చర్యలు తీసుకోవల్సి అవసరం ఉందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.

## ప్రజా తీర్పును గౌరవించలేని జగన్మోహన్ రెడ్డి రాజకీయాలకు అనర్హుడు



**గాజువాక, జూన్ 4 ,మేజర్‌న్యూస్:** తన అధికారం కోసం సొంత బాబాయ్ ని హత్య చేయించిన జగన్ మోహన్ రెడ్డి, కరుడుగట్టిన రౌడీలను తెనాలిలో పరామర్శించి తన నేర స్వభావాన్ని మరొకసారి రాష్ట్ర ప్రజల దృష్టికి తీసుకొచ్చాడని ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం గాజువాక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షతన విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రం గోడపత్రిక ఆవిష్కరించారు. జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు కర్ర కాల్చి వాత పెట్టిన తన వికృతమైన చర్యలపై ఆత్మ విమర్శ చేసుకోలేదని అన్నారు. రాష్ట్రంలో కూటమిపాలనతో ప్రజలు ప్రశాంతమైన జీవితాన్ని సాగిస్తున్నారని, ప్రజలు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రధానమంత్రి మోడీ సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో నవ్యాంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్రప్రదేశ్ వైపు తీసుకుపోతామని అన్నారు. భవిష్యత్తులో జగన్మోహన్ రెడ్డి సింగల్ డిజిట్ కే పరిమితమైపోతాడని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి పుచ్చ విజయ్ కుమార్, రాష్ట్ర టిడిపి నాయకులు చెరుకూరి నాగేశ్వరరావు, 66వ టిడిపి అధ్యక్షులు గోమాడ వాసు, 73 వ టీడీపీ అధ్యక్షులు సింగూరు అనంత్, గాజువాక నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షులు తమరి శివప్రసాదు,ప్రధాన కార్యదర్శి పోతున వెంకటరావు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిని విజయకుమార్, జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ స్వర్ణపుడి రాంబాయి, జిల్లా పార్టీ కార్యదర్శిలు కల్లేపల్లి శ్రీనివాస్ వర్మ, గంట అబ్బాయి, రాజన్ రాజు, సింగంపల్లి దేవుడు, కరణం ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు ఇచ్చిన తీర్పును ఆశిస్తూ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.

## కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

### బెల్ట్ షాపుల్ని తొలగించాలి



**గాజువాక, జూన్ 4 ,మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్. ఎఫ్. ఐ.డబ్ల్యూ ) విశాఖ జిల్లా అధ్యక్షురాలు కోన వనజాక్షి విమర్శించారు. బుధవారం గాజువాక, గంగవరం గ్రామంలో జాతీయ మహిళా సమాఖ్య 71వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కూటమీ ప్రభుత్వం వచ్చి సంవత్సరం గడుస్తున్న ఒక్క సంక్షేమ పథకం కూడా అమలు లేదని అన్నారు. వీధికొక బెల్ట్ షాపు అడుగడుగునా మద్యం షాపులు మాత్రం కనిపిస్తున్నాయని ఎన్నికల్లో బెల్ట్ షాపులు తొలగిస్తామని నేడు మద్యం అమ్ముకుంటుందని మండిపడ్డారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం నెలకు 1500 రూపాయలు ఇస్తామని ఎన్నికల్లో ఓట్లు వేసుకున్న కూటమి ప్రభుత్వం మహిళలను పూర్తిగా విస్మరించిందని అన్నారు. కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మహిళా సమైక్య కార్యవర్గ సభ్యురాలు పి.పద్మ, కొండమ్మ, ధనలక్ష్మి, దేవుడమ్మ, వెంకాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ర్యాలీ ను ప్రారంభించిన మాజీ నగర మేయర్



**ఆరిలోవ, జూన్ 4, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు బుధవారం మహా విశాఖ నగర మాజీ మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆరిలోవ ప్రాంతం నుండి 200 ద్విచక్ర వాహనాలు 10 ఆటోలతో వెన్నుపోటు దినోత్సవం నిరసన కార్యక్రమానికి ర్యాలీ గా వెళ్లారు. ఈ కార్యక్రమానికి ముందుగా విశాఖ మాజీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆరిలోవ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లుఅప్పారావు ,మక్బూల్ ,షాకీనా,నాయకులు ,కార్యకర్తలు ,అభిమానులు,మాజీ వాలంటీర్లు పాల్గొన్నారు.

## దక్షిణ నియోజకవర్గంలో కూటమి సంభరాలు



**విశాఖపట్నం, జూన్ 4 ,మేజర్‌న్యూస్:** సార్వతిక ఎన్నికలు 2024లో విజయాన్ని నెమరువేసుకుంటూ బుధవారం జగదాంబ జంక్షన్ వద్ద దక్షిణ నియోజకవర్గం కూటమి శ్రేణులు విజయోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గత ఏడాది ఇదే రోజున ఎన్నికల లెక్కింపులో కూటమి బారీ విజయం సాధించింది. విశాఖ దక్షిణ నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్ధిగా బరిలో దిగిన వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ అందరి అంచనాలను తలక్రిందులు చేస్తూ సుమారు 65 వేల ఓట్ల మెజార్టీతో గెలుపోందారు. రాష్ట్రంలో షేరింగ్ ఓటింగ్ మెజార్టీలో వంశీ అగ్రస్థానంలో నిలిచారు. ఆలనాటి 2024 జూన్ 4వ తేదీన అందరూ నెమరు వేసుకంటూ బారీ కేక్‌ను బుధవారం ఎమ్మెల్యే వంశీ కృష్ణశ్రీనివాస్‌చే బారీ కేక్‌ను కట్‌చేయించిన కూటమి శ్రేణులు సంభరాలు జరుపుకున్నాయి.



బాణాసంచాపేళుళ్ళు, కోలాటం, తప్పిడిగుళ్ళు, ముగ్గుల పోటీలతో సంబరం అంబరాన్ని అంటింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ రాక్షస పాలనకు విసిగి వేశారిన ప్రజలు కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళగా పయనిస్తుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఇచ్చి ప్రతి హామీ నెరవేరుస్తుందని చెప్పారు. తనను గెలిపించిన దక్షిణ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడు రుణపడి ఉంటానని, వారి సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించి, నియోజవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపించడమే తన లక్ష్యమని చెప్పారు. ఆలనాటి గెలుపులో కూటమి శ్రేణుల పాత్రను ఎమ్మెల్యే గుర్తు చేశారు. వివిధ పోటీల్లో గెలుపోందిన వారికి బహుమతులు ఎమ్మెల్యే ప్రధానం చేశారు. అనంతరం కూటమి పార్టీ శ్రేణులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బెట్టింగ్ మాఫియా గుట్టు విప్పిన టాస్క్‌ఫోర్స్..!

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

ఐపీఎల్ సీజన్ షురూ అయిన నేపథ్యంలో బెట్టింగ్ ముఠాల కార్యకలాపాలు పెరిగిపోయాయి. వీరి ఉచ్చులో చిక్కుకొని ఎంతో మంది పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయి, ఆత్మహత్యలకు పాల్పడుతున్న బాధితులెందరో.. బెట్టింగ్‌ల కోసం బ్యాంకుల్లో బంగారాన్ని సైతం కుదువపెట్టేవారు కొందరైతే, లోన్ యాప్‌లు, ప్రైవేట్ ఫైనాన్షియర్ల వద్ద వడ్డీలకు కాసే వారు మరికొందరు. ఈజీ మనీకోసం అత్యాశతో బెట్టింగ్ ముఠా వలలో ప్రధానంగా యువత, ఆటోడ్రైవర్లు, భవన కార్మికులు, ప్రైవేటు ఉద్యోగులు, చిన్నచిన్న వ్యాపారులు చిక్కుకుంటున్నారు. బెట్టింగ్‌లో లక్కు ఎవరికో ఒకరికే అన్న సంగతి తెలిసే బెట్టింగులకు పాల్పడుతున్నారు. ఇందులో ఓడిపోవడంతో అప్పులు తీర్చలేక ఏకంగా ప్రాణాలు తీసుకుంటున్న ఉదంతాలు నిత్యకృత్యం అయ్యాయి.ఏపీలో ఎక్కువగా విశాఖలో ఈ బెట్టింగ్ ముఠాలకు సంబంధించి కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయి.ఈ తరుణంలో ఈ ఏడాది జనవరిలో బెట్టింగ్ గ్యాంగుల స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. పెదవాల్తేరులోని అపార్ట్‌మెంట్‌లో ఒక బుకీ పట్టుబడగా పోలీసులు లోతుగా దర్యాప్తు చేసి దాదాపు 80 బ్యాంకు ఖాతాల్లోని రూ.45 లక్షలను సీజ్ చేశారు. నిందితులు బెట్టింగ్‌లను నిర్వహించి రూ.178 కోట్ల మేర లావాదేవీలు జరిపినట్లు విచారణలో తేలింది. ఈ ఘటనలో ప్రధాన నిందితులతో సహా ప్రస్తుతానికి అరెస్టు అయిన నిందితుల సంఖ్య 13కి చేరింది. ఇదిలా ఉండగా తాజాగా ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా విశాఖలో బెట్టింగులు నిర్వహిస్తున్న నిర్వాహకులపై పోలీసుల పంజా విసిరారు.

### పక్కా సమాచారంతో టాస్క్ ఫోర్స్, పోలీసులు ఆకస్మిక తనిఖీలు..

పక్కా సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు విశాఖలో ఆకస్మిక తనిఖీలు చేపట్టి బెట్టింగ్ బంగార్రాజును పట్టుకున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే నగరంలో ఫైనల్ ఐపిఎల్ మ్యాచ్ కు బెట్టింగ్ లపై టాస్కోర్స్ డేగ కన్ను పెట్టింది.

వరుస కేసులతో దూసుకుపోతున్న టాస్కోర్స్ భారీ బెట్టింగ్ బాగోతాన్ని బట్టబయలు చేసింది.పక్కా సమాచారంతో బెట్టింగ్ లో ఆరితేరిన ప్రధాన ముద్దాయి పై పంజా విసిరింది. చాలా వ్యూహాత్మకంగా నిందితులను పట్టుకొని వారి నుండి పూర్తి సమాచారం కోసం సైబర్ క్రైం పోలీసులకు అప్పగించినట్లు తెలుస్తోంది. లింక్ లు ,లావాదేవీలు ఇతర రాష్ట్రాలలతో ఉన్న సంబంధాల పై సైబర్ క్రైం అరా తీసేందుకు సీపీ ఆదేశాలతో టాస్కోర్స్ సైబర్ క్రైం కు అప్పగించింది. బెట్టింగ్ వేసి యువత జీవితాలను సర్వనాశనం చేస్తున్న గ్యాంగ్ లపై ఇటీవల కాలంలో టాస్కోర్స్ ఘనత చెప్పనవసరం లేదు. అయితే ఐపిఎల్ మ్యాచ్ లు జరిగిన దగ్గర నుండి అత్యధికంగా టాస్కోర్స్ పంజాకే అనేకమంది చిక్కారు.ప్రస్తుత కేసులో లక్షల్లో ఆర్థిక లావాదేవీలు, బ్యాంక్ ఖాతాలు, ఫోన్ పే ట్రాంజాక్షన్ల పై అరా తీసుతున్నట్లు తెలుస్తోంది. కొన్నాళ్ళు గా నిద్ర పోయిన టాస్కోర్స్..మళ్ళీ సీపీ శంఖబ్రత బాగ్చీ అదేశాలతో పూర్వవైభవం నోచు కుంటుంది.శాంతి ఆశ్రయం భూ కబ్జా కేసుల్లో రౌడీ షీటర్ లపై టాస్కోర్స్ సవాల్ విసిరి కీలక రౌడీ లను కూడా అదుపులోకి తీసుకొని టాస్కోర్స్ పవర్ ఏంటో చూపించింది.కరుడుగట్టిన రౌడీ షీటర్లు ఈ కేసులో ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా బెట్టింగ్ కేసులో అసలైన నిందితుడు చిక్కడం తో మరోసారి టాస్కోర్స్ పోలీసులు పనితీరు శభాష్ అన్నట్లు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.అరెస్టు అయిన వారిలో ప్రధాన నిందితులు ఎక్కువగా రాజకీయ నేపథ్యం ఉంటోంది. అంతే కాకుండా మొన్నటి వరకు వైఎస్సార్సీపీలో ఉండి, ఇటీవల కూటమి నేతల చెంత చేరారు. వీరి వద్ద ఉన్న పాత కాంటాక్టులతో పక్కా ప్రణాళిక వేసుకుని ఐపీఎల్ బెట్టింగ్‌లకు దిగుతున్నట్లు సమాచారం. డిజిటల్ లావాదేవీలు కాకుండా నగదు డిపాజిట్లు చేయించుకుని ఒక ఫోన్ నంబరు ఇస్తారు. ఆ నంబర్‌కు ఫోన్ చేస్తే పాతవారైతేనే బెట్టింగ్ కలుపుతారు. బుకీలకు తెలియని లేదా కొత్త నెంబర్ల నుంచి ఫోన్లు వస్తే ఆ నెంబర్లను స్విచాఫ్ చేస్తారు.

### ఈ ప్రాంతాలపై దృష్టి సారించిన బెట్టింగ్ మాఫియా..?

మధురవాడ,ఎంవిపి కాలనీ, కూర్మన్నపాలెం,గాజువాక, బీచ్ రోడ్,రుషికొండ, భీమునిపట్నంతో పాటు అనేక ప్రాంతాలు క్రికెట్ బెట్టింగ్ వ్యవహారానికి దృష్టి సారించినట్టు తెలుస్తుంది. నగరంలో ఇప్పటివరకు నమోదైన క్రికెట్ బెట్టింగ్ కేసుల్లో సాధారణ పద్ధతి ఏమిటంటే,బుకీలు నేరాలను నిర్వహించడానికి ఒక ధనిక ప్రాంతంలో ఒక అపార్ట్‌మెంట్‌ను తమ కేంద్రంగా అద్దెకు తీసుకుంటారు. వారు క్రమంగా కమ్యూనికేషన్ కోసం సాంకేతికతను ఉపయోగిస్తున్నారు. వారి కార్యకలాపాలు ఆన్‌లైన్‌లోకి మారాయి. ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లను ఉపయోగిస్తున్నారు. పంటర్లకు ఐడిలు ఇస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి కొంతమంది బుకీలు కూడా పనిచేస్తున్నారనే సమాచారం. ఇక్కడ స్థావరాన్ని ఏర్పాటు చేసుకున్న వ్యక్తులు ఎక్కువగా మధ్యవర్తులు లేదా ఉపాధి పొందుతున్న వారే, అయితే కింగ్‌పిన్‌లు పెద్ద నగరాల నుండి పనిచేస్తున్నారు. చాలా సందర్భాలలో, బాధితుడు బయటకు వచ్చినప్పుడు, బెట్టింగ్ ముఠాను అరెస్టు చేయవచ్చని పోలీసులు తెలియజేస్తున్నారు.

### టాస్క్ ఫోర్స్ పనితీరు భేష్..

సిపి కనుసన్నలలో కొనసాగుతున్న టాస్క్ ఫోర్స్ మరింత శక్తివంతంగా పనిచేస్తుంది. టాస్క్ ఫోర్స్ ను మరింత బలోపేతం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలన సృష్టించిన ఎన్నో కేసులను పట్టుకున్న చరిత్ర టాస్కోర్స్ కు ఉంది. స్థానిక పోలీసులు ఛేదించిన ఎన్నో కేసులను టాస్క్ ఫోర్స్ చేదించిన ఘనత దక్కించుకుంది. నగరంలో ఏ చిన్న అలికిడి అయినా ముందుగా టాస్క్ ఫోర్స్ కు తెలియాల్సిందే. ఏ చిన్న సంఘటన జరిగినా క్షణాలలో అక్కడికి టాస్క్ ఫోర్స్ చేరుకుంటుంది. రెండో కంటికి తెలియకుండా విచారణ ప్రారంభించి ఆకస్మిక తనిఖీలతో హడలెత్తిస్తుంది. నిందితులను గుట్టుచప్పుడు కాకుండా అదుపులోకి తీసుకొని సంబంధిత పోలీస్ స్టేషన్లకు అప్పగించడం జరుగుతుంది. ఎన్నో పెండింగ్ కేసులను కూడా చేదించిన ఘనత టాస్క్ ఫోర్స్ కే దక్కుతుంది.

### ఫిర్యాదు చేయాల్సిందిగా సీపీ సూచన..

బెట్టింగ్ వ్యవహారాలకు సంబంధించి ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలని సిపి డాక్టర్ శంఖ బ్రత బాగ్చీ తెలియజేస్తున్నారు. నగర శివారులోని పలు కాలనీల్లో అపార్ట్‌మెంట్లు అద్దెకు తీసుకుని నిందితులు బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నారనే సమాచారం ఉందన్నారు. బుకీల కదలికలు, బెట్టింగ్‌లపై పక్కా సమాచారం ఉన్నా కొందరు పోలీసు సిబ్బంది ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం లేదనే తెలుస్తుందని చెప్పారు. ఇటీవల పట్టుబడిన ముఠాతో సంబంధాలు ఉన్నాయని రుజువు కావడంతో స్పెషల్ బ్రాంచి కానిస్టేబుల్‌పై సస్పెండ్ వేటు కూడా వేయడం జరిగిందన్నారు. ఇలా కొందరు దాడులకు వస్తే సమాచారం ఇస్తాం అని బెట్టింగ్ ముఠాలతో జత కట్టినట్లు తెలుస్తోందని పేర్కొన్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ బెట్టింగ్‌ల వల్ల మోసపోయినవారు ఫిర్యాదు చేస్తే నిందితులను అరెస్టు చేస్తామని సీపీ శంఖబ్రత బాగ్చీ తెలిపారు. నేరస్థుల కంటే ఒక అడుగు ముందుండాలని మేము కోరుకున్నామని అన్నారు కాబట్టి, ఈ కేసులో సైబర్ క్రైమ్ పోలీసులను కూడా చేర్చుకున్నామని తెలిపారు. తాజా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, సైబర్ క్రైమ్ పోలీసులు బుకీలపై దృష్టి సారిస్తున్నారని, పెద్ద చేపలను పట్టుకోవడమే తమ లక్ష్యమని ఆయన అన్నారు.

## యువ దర్శకులు విజయవంతం కావాలి: వంశీకృష్ణ



**విశాఖపట్నం, జూన్ 4, మేజర్ న్యూస్ :** సినిమా రంగంలో నూతన టెక్నాలజీని అందిపుచ్చుకుంటున్న యువ దర్శకులు విజయవంతం కావాలని ప్రముఖ సినీ నిర్మాత, విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఫ్యామిలీ ప్యాక్ ఎంటర్టైన్మెంట్ నిర్మాణ సారథ్యంలో, ఆర్కే మీడియా హౌస్ సహ సమర్పణలో వైజాగ్ కి చెందిన యువ దర్శకుడు రత్నం రామ్ గోపాల్ దర్శకత్వంలో రూపొందుతున్న ప్రొడక్షన్ నెంబర్ 3 చిత్రానికి సంబంధించిన పోస్టర్ని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్ బుధవారం నాడు ఆవిష్కరించారు. నూతన ఒరవడి లో చిత్రాన్ని నిర్మించి ఎంతోమంది యువ దర్శకులు విజయవంతం అయ్యారని అదే కోవలో ఈ చిత్రం కూడా భారీ విజయవంతం అవుతుందని ఆశిస్తున్నానని ఆయన అన్నారు. కళాకారులకు వైజాగ్ పుట్టినిల్లు అని ఇక్కడ నుంచే ఎంతోమంది దర్శకులు సాంకేతిక నిపుణులు రచయితలు సినిమా రంగం లో పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నారని అన్నారు.. ఈ సందర్భంగా సినిమా బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమం లో చిత్ర దర్శకుడు రత్నం రామ్ గోపాల్, ఆర్కే మీడియా హౌస్ అధినేత బి.రవి కాంత్, సీనియర్ జర్నలిస్ట్ లఖినేని బాలకృష్ణ, కవి,రచయిత సత్తివాడ శ్రీకాంత్, సహాయ దర్శకుడు నాని,రిషి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపనలు



**విశాఖపట్నం, జూన్ 4, మేజర్ న్యూస్ :** పారిశ్రామిక ప్రాంతమైన గాజువాకను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన గాజువాక నియోజవర్గం పరిధిలోని జూన్ 6 లో 88వ వార్డులో గల యాదవ జగ్గరాజుపేట, దువ్వాడ సెక్టర్-1, ఇంద్రనగర్, మంగళ పాలెంలో పరదేశమ్మ కాలనీ, జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్ కాలనీ ప్రాంతాలలో సుమారు రూ.144.51 లక్షల వ్యయంతో 88వ వార్డు కార్పొరేటర్ మొల్లి ముత్యాలు తో కలిసిపలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విశాఖ నగరాన్ని అభివృద్ధి పరిచేందుకు చర్యలు చేపట్టిందని, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు మరియు శాసనసభ్యులు సారథ్యంలో మన పారిశ్రామిక ప్రాంతమైన గాజువాకను ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ముందుగా నగర మేయర్ గాజువాక పరిధిలోని యాదవ జగ్గరాజుపేట లో రూ.19.95 లక్షల వ్యయంతో సిసి డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణానికి, దువ్వాడ సెక్టర్ 1 లో రూ.40.62 లక్షల వ్యయం తో ఖాళీ స్థలానికి ప్రహరీ గోడ నిర్మాణానికి, ఇంద్రా నగర్ రూ.43.98 లక్షల వ్యయంతో ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపనలను చేశారు. అనంతరం మంగళ పాలెం లో గల పరదేశమ్మ కాలనీలో రూ.19.98 లక్షల నిర్మించిన కమ్యూనిటీ హాల్ కు, జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్ కాలనీలో రూ.19.98 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాల్ లను స్థానిక కార్పొరేటర్ తో కలిసి ప్రారంభోత్సవాలను చేశారు. అనంతరం జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్ కాలనీలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కాలనీ నివాసితులు, స్థానిక కార్పొరేటర్ మొల్లి ముత్యాలు మాట్లాడుతూ ఈ కాలనీలో ప్రధానంగా తాగునీటి సమస్య ఉందని, రోజు విడిచి రోజు తాగునీరు సరఫరా జరుగుచున్నదని, వీధిలైట్లు సరిగా లేనందున పాములు సంచరిస్తూ చాలా ఇబ్బందులకు గురవుతున్నామని, బస్సు సౌకర్యం కూడా సరిగాలేదని, సుమారు తొమ్మిది వేల గృహాలు ఉన్న ఈ ప్రాంత ప్రజలకు అన్ని మౌలిక వసతులతో కూడిన స్మశాన వాటికను ఏర్పాటు చేయాలని మేయర్ కు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులతో పాటు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందే ఉంటుందని, జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్ కాలనీ ప్రజలకు అవసరమగు మౌలిక సదుపాయాలను తాగునీటిని, వీధి దీపాలను, స్మశాన వాటిక ఏర్పాటుకు అధికారులతో కలిసి చర్చించి వెంటనే కార్యాచరణ చేపడతామని మేయర్ నివాసితులకు తెలిపారు. ఈ కార్యక్రమంలోజోనల్ కమిషనర్ బి ఆర్ ఎస్ శేషాద్రి, కార్యనిర్వాహక ఇంజనీర్ ఎం. ఆర్.ఎస్. అప్పారావు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు, సహాయక ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 99 లక్షలతో పంట కాల్వల పూడికతీత



**విశాఖపట్నం, జూన్ 4, మేజర్ న్యూస్ :**ఆయకట్టు స్థిరీకరించి నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం లేకుండా చేయడం ద్వారా రైతులకు దన్నుగా ఉంటామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. రూ.7.99 లక్షల వ్యయంతో మండలంలోని గుడిలోవ కాలువ పూడికతీత పనులను బుధవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. గత ప్రభుత్వం అయిదేళ్లలో కాలువల పూడికతీతకు ఎలాంటి కేటాయింపులు చేయకపోవడం వల్ల నీటి ప్రవాహానికి ఆటంకాలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. భీమిలి నియోజకవర్గంలో పంట కాల్వల నిర్వహణ కింద 15 పూడికతీత పనులకు రూ.99.95 లక్షలు మంజూరు చేసినట్టు తెలిపారు. గిడిజాల గ్రామం నీళ్ల కుండీల నుంచి మొదలై పెద్దిపాలెం దత్తప్ప చెరువు వరకు 11.50 కిలో మీటర్ల పొడవున విస్తరించి ఉన్న గుడిలోవ కాలువ 600 ఎకరాల ఆయకట్టుకు నీరందిస్తుందని చెప్పారు. ఏడేళ్ల తర్వాత కాల్వ పూడికతీతలు జరుగుతున్నాయన్నారు. 57 కిలో మీటర్ల పొడవున కాల్వల పూడిక తీయడం ద్వారా 4,130 ఎకరాల ఆయకట్టుకు లబ్ధి చేకూరుతుందని వివరించారు. ఈ సందర్భంగా పూడికతీత పనులను గంటా పరిశీలించారు. కార్యక్రమంలో కూటమి నేతలు తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి.నాయుడు, ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, మీసాల సత్యనారాయణ, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## తాడికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీలు చేసిన పద్మావతి



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 4, మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మి పురం మండలం, తాడికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా ఉపవైద్యాధికాణి డాక్టర్ కె.వి.ఎస్ పద్మావతి ఆకస్మికంగా తనిఖీచేసారు. రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఎనీమియా యాక్షన్ కమిటీ మీటింగ్ ప్రతినెల మొదటి బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల ప్రతి సచివాలయంలో తప్పనిసరిగా జరిగేలా చూడాలన్నారు.గర్భిణీల రిజిస్ట్రేషన్ సక్రమంగా చేయాలని,అబా ఐడి క్రియేట్ చేయాలని అన్నారు. అన్ని ఇండికేటర్స్ శాతం తక్కువగా ఉన్న మేరకు ఇంప్లిమెంటేషన్ ఉండాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఫీవర్ సర్వే పక్కగా చేపట్టి జ్వరాలు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈమె వెంట వైద్యాధికారులు డాక్టర్ బుద్దేశ్వర రావు, మరియు వైద్య సిబ్బంది, ఐసిడిఎస్,అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## వికలాంగులకు, వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్



**పార్వతీపురం, జూన్ 4, మేజర్ న్యూస్ :** వికలాంగులకు, 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ సరుకులను సరఫరా చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. పార్వతీపురం మండలం యం.ఆర్ నగర్ గ్రామంలో బుధవారం రేషన్ డిపోను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. చౌక ధరల దుకాణం వద్దకు రేషన్ కోసం వచ్చిన లబ్ధిదారులకు స్వయంగా తూకం వేసి రేషన్ సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ సరుకులను ఇకపైన చౌక ధరల దుకాణాలు వద్ద పంపిణీ జరుగుతుందన్నారు. ప్రతి నెల ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకు రేషన్ సరుకులు లభిస్తాయని చెప్పారు. ప్రజలు తమకు అనుకూలమైన సమయంలో రేషన్ సరుకులను చౌక ధరల దుకాణాలు వద్ద తీసుకోవచ్చని చెప్పారు. వికలాంగులకు, 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ సరుకులను సరఫరా చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ?ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వై. జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## టీబీని నయం చేయగలం




**కురుపాం జూన్ 4, మేజర్ న్యూస్:** కురుపాం మండలం మొండెఖల్ ప్రాథమిక ఆరోగ్య పరిధిలో టీ బి ముక్త్ భారత్ అభియాన్ ( ఇంటెన్స్ ఫైట్ టి.బి ప్రోగ్రాం) వైద్యాధికారిని డాక్టర్ ప్రజ్ఞ బుధవారం ప్రారంభించారు. డాక్టర్ ప్రజ్ఞ మాట్లాడుతూ ఇటీవల్ల క్షయ వ్యాధి (టి. బి ) పై దేశం చేస్తున్న పోరాటాన్ని వేగవంతం చేయడానికి మరియు 2025 నాటికి ఈ వ్యాధిని నిర్మూలించాలని నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించడానికి ఈరోజు ఈ యొక్క ప్రోగ్రాం మొండెంఖల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రారంభించడం జరిగిందిఅని అన్నారు. టి.బి అనేది మైకో బ్యాక్టీరియా ట్యూబర్ క్యూలోసిస్ వల్ల కలిగే అంటు వ్యాధి, ఇది సాధారణంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది శరీరంలో ఇతర భాగాలను కూడా ప్రభావితం చేస్తుంది. గాలి ద్వారా వ్యక్తి నుండి వ్యక్తి కి వ్యాపిస్తుంది. టి.బి ఉన్నప్పుడు సాధారణంగా కనిపించే లక్షణాలు దగ్గు కొన్నిసార్లు కఫం మరియు రక్తము దగ్గినప్పుడు పడడం, చాతినొప్పి, బలహీనత, బరువు తగ్గటం, జ్వరం, రాత్రిపూట చెమటలు పట్టడం ఈ లక్షణాలు ఉన్నట్టు అయితే దగ్గరలో ఉన్న వైద్య సిబ్బందిని సంప్రదిండం వల్ల చికిత్స చేయడం జరుగుతుంది అన్నారు. టి. బి చికిత్స చేయగలం, మరియు నయం చేయగల వ్యాధి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు




# ఏ ఒక్కరూ రక్తహీనతతో భాదపడకూడదు

## జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్




**పార్వతీపురం, జూన్ 4, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఏ ఒక్కరూ రక్తహీనతతో భాదపడకూడదని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ అన్నారు. బుధవారం పార్వతీపురం మండలం యం.ఆర్ నగర్ గ్రామ సచివాలయంలో నిర్వహించిన రక్తహీనత నివారణ కమిటీ (అనిమియా యాక్షన్ కమిటీ)లో ఆయన పాల్గొ న్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి సచివాలయ పరిధిలో అనిమియా యాక్షన్ కమిటీ సమావేశాన్ని ప్రతి నెలా మొదటి బుధవారం రోజున నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గర్భిణీ స్త్రీలు, డెలివరీ కేసు లను తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయాలని, అలాగే గర్భిణీలకు చేయాల్సిన నెలవారీ పరీక్షలు, ప్రసవం అనంతరం పసిపిల్లలకు సమయాను కూలంగా ఇవ్వాల్సిన ఇంజక్షన్లు తదితర వాటిని ఏఎన్ఎంలు బాధ్యతయుతంగా చేయాలని అన్నారు. ఏఎన్ఎం, ఆశా వర్కర్, సీ.హెచ్.డబ్ల్యూ, ఎం.హెచ్.ఓలు స్వయంగా ప్రతీ ఇంటికి వెళ్లి అనిమియా లోపంతో బాధ పడుతున్నవారిని గుర్తించి, అని మియా నివారించే దిశగా పని చేయాలన్నారు. అని మియా లోపంతో బాధ పడుతున్న వారిపట్ల సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహారిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనిమియా నివారణకు వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పనిచేయాలని స్పష్టం చేశారు. పిల్లలు, కౌమారదశ వయస్సు, ముఖ్యంగా గర్భిణీల్లో ఉన్న అనిమియా సమస్యకు అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాలని సిబ్బందికి ఆదేశించారు. జిల్లాలో అనిమియాను నివారించేందుకు పౌష్టిక ఆహారం అందించడంతో పాటు టాబ్లెట్ లు, ఇంజక్షన్లు ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. అనిమియా పేషంట్లను దత్తత తీసుకొన్న వైద్యాధికారులు, వైద్య సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తూ వారిలో అనిమియాను నివారిం చేందు కృషి చేయాలని సూచించారు. ఖాళీ స్థలంలో, పెరటిలో ఆకుకూరలు పండించేందుకు విత్తనాలు అందించడం జరుగుతోందని ఆయన చెప్పారు. అంగన్వాడీ సరుకులు, టాబ్లెట్ లు, ఇంజక్షన్లు సకాలంలో అందిస్తు న్నారా లేదా అని గర్భిణీలను ఆయన ఆరా తీశారు.

గర్భిణీలను ఆపరేషన్ కాకుండా నార్మల్ డెలివరీ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. గర్భిణీలతో యోగ, చిన్న వ్యాయమాలు చేయించాలన్నారు. సమావేశం అనంతరం ప్రజలతో కలిసి టిబి వ్యాధి పట్ల శ్రద్ధ వహించండి, టిబి రహిత భారత్ కు సహకరించండి అనే గోడ పత్రికను విడుదల చేశారు.ఈ సమావేశంలో జిల్లా టీబీ నియంత్రణ అధికారి డా. ఎం.వినోద్ కుమార్, తహసీల్దార్ వై. జయలక్ష్మి, సి డి పి ఓ బి. శ్రీనివాసరావు, డాక్టర్ పి.గోపాల్ కృష్ణ, సర్పంచ్ త్రినాథ రావు, వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలను నట్టేట ముంచిన జగన్: ఎమ్మెల్యే విజయచంద్ర



**సీతానగరం/ పార్వతీపురం జూన్ 4, మేజర్ న్యూస్:** అధికారంలో ఉన్నప్పుడు బీసీ, ఎస్సీ, ఎస్టీ సహా అన్ని వర్గాలను నట్టేట ముంచిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు సమర్ధవంతమైన పాలన అందిస్తున్న ఎన్డీఏ ప్రభుత్వాన్ని వెన్నుపోటు అనడం సిగ్గుచేటు అని పార్వతీపురం ఎమ్మెల్యే బోనేల విజయచంద్ర ఆక్షేపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా పార్వతీపురంలో టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. పార్వతీపురం టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ఆధ్వర్యంలో కేకు కత్తిరించి ఒకరికొకరు ఆప్యాయంగా తినిపించుకున్నారు. చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్, మోడీ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ చంద్ర మీడియా సమావేశంలో మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు సమాజంలో అన్ని వర్గాలకు తీవ్ర అన్యాయం చేసిన జగన్ ఇప్పుడు నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. డబ్బు కోసం సొంత అమ్మ,చెల్లిని బయటికి గెంటేసి కుట్రలు చేస్తున్న జగన్ కు, ఇప్పటికీ జ్ఞానోదయం కలగలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి పాలనలో రాష్ట్ర ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉన్నారని స్పష్టం చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న అటు సంక్షేమం ఇటు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రేషన్ లబ్ధిదారుల ఇంటి వద్దకే పంపిణీ చేయాలి



**పార్వతీపురం, జూన్ 04, మేజర్ న్యూస్ :** రేషన్ లాభ్యుదరులకు ఇంటి వద్దనే పంపిణీ చేయాలనీ సి పి యం నాయకులు పి రాము డిమాండ్ చేసారు. బుధవారం గిరిజన గ్రామాలలో రేషన్ పంపిణీ ని వారి యొక్క ఇబ్బందులునుపరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పార్వతిపురం మండలం, పార్వతిపురం మన్యం జిల్లా, గంగాపురం పంచాయతీ, మండలానికి ఆనుకున్న అనేక పంచాయతీలో ప్రజలను ఉద్దేశించి నేను అధికారంలోకి వచ్చిన వెంటనే అనగా వై ఎస్ ఆర్ పార్టీ నాయకులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలుపరిచి ఉన్నారన్నారు.రేషన్ బియ్యం నేరుగా మీ ఇంటి వద్దకే పంపిస్తాను అని చెప్పినట్లే వాహనాలు ను ఏర్పాటు చేసి ఇంటి వద్దకే రేషను పంపించు ఉన్నారన్నారు.రాష్ట్ర ప్రజలందరూ ఈ రేషన్ పై ఎంతో సంతోషించి ఉన్నారు. ఇప్పుడు టి డి పి ప్రభుత్వం ఆ రేషన్ బియ్యమను మళ్లీ డిపోలకే పరిమితం చేసి ఉన్నారు. మరలా మా రాష్ట్ర ప్రజలందరులకు మళ్లీ ఇబ్బందులు చేసి ఉన్నారు. గిరిజన ప్రాంతంలో కొండలు దాటుకొని 10 కిలోమీటర్లు 5 కిలోమీటర్లు కొండల దాటుకొని అవస్థలు పడుతూ బియ్యం మోయలేక ముసలి వయసు ఉన్నవాళ్లు ఎంతో అవస్థలు పడుతూ మరలా వచ్చింది. అని బుధవారం 4, తేదీ , ఉదయం 7:00 గంటలకు రండి అని చెప్పగా గిరిజనులు అందరూ నాలుగింటికి లేచి గంగాపురం డిపో యద్ధకు లైన్ లో చేరుకొని రేషన్ విడిపించి ఈ బియ్యం ఎలా మోసుకొని వెళ్ళాలో అని ముసలి వయసు కలిగిన వాళ్ళందరూ మొర్రో కిర్రో అని ఆందోళన చెందుతున్నారు. ఆందోళన చెందుతున్న పరిస్థితుల్లో వాళ్లని గమనించిన సి పి యం పార్టీ నాయకులు పి . రాము అయితే ప్రజలందరూ తరపున ఈ ప్రభుత్వానికి సూటిగా ఒకటే అడగదలుచుకున్నాం. మరలా డిపోలో యొద్దకు రప్పించవలసిన కారణం ఏంటి అని వాపోతున్నారు.ఇంటి వద్దకు చేర్పించిన బియ్యమును మరలా డిపోలకు ప్రజలందరను డిపోల వద్దకు మరలా వెళ్లి అప్పుడు పాత పద్ధతి అనగా మీ ప్రభుత్వంలో ఉన్న పాత పద్ధతిని తీసుకువచ్చి ఉన్నారు. ప్రజలందరూ తరపున ఇది సరైన నిర్ణయం కాదని ఇది వెనక్కి తీసుకోవాలని ఇంటి వద్దకే రేషన్ పంపించాలని ప్రజలందరి తరపున సి పి యం పార్టీ నాయకులు పి .రాము తదితరులు అనగా కద్రక చిరంజీవి, మెల్లిక రాము, తాడింగి రాము, తాడింగి కృష్ణ తదితరులు డిమాండ్ చేస్తున్నామన్నారుమన్నారు.

## మెనూను పక్కాగా పాటించాలి: ఎంపీడీవో ప్రసాద్



**సీతానగరం, జూన్ 4, మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంలో ప్రభుత్వ అమలు చేయనున్న మెనూను వంట నిర్వాహకులు పక్కాగా పాటించాలని ఎంపీడీవో ఎం ఎల్ ఎన్ ప్రసాద్ అన్నారు ఈ మేరకు ఎంఈఓ 2 వెంకటరమణ ఆధ్వర్యంలో సీతానగరం జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పథకం నిర్వాహకులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పిల్లలకు వంట చేసే సమయంలో ప్రతి ఒక్కరు వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలని మధ్యాహ్న భోజనం పథకంలో ఎటువంటి అవకతవకులకు చోటు ఇవ్వకుండా జాగ్రత్త వహించాలని అలాగే నాణ్యత ప్రమాణాలు కూడా పాటించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో విజయ్ వాహినీ చారిటబుల్ ఫౌండేషన్ . టాటా ట్రస్ట్ ప్రతినిధి పి. జగన్ మోహన్ రావు . మధ్యాహ్నం భోజనం పథకం నిర్వాహకులు తో పాటు పాల్గొన్నారు

## జిల్లాలో ఎవరూ రక్తహీనతతో భాదపడకూడదు

### డీఎంహెచ్ఓ భాస్కరరావు



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 4, మేజర్ న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లాలో ఏ ఒక్కరూ రక్తహీనతతో భాదపడకూడదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.భాస్కరరావు అభిప్రాయం వ్యక్తం చేశారు.బుధవారం ఆయన గుమ్మలక్ష్మీపురం మండలం తాడికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న రెళ్ళ గ్రామంలో నిర్వహించిన రక్తహీనత నివారణ కమిటీ (అనిమియా యాక్షన్ కమిటీ)లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి సచివాలయ పరిధిలో అనిమియా యాక్షన్ కమిటీ సమావేశాన్ని ప్రతి నెలా మొదటి బుధవారం రోజున నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గర్భిణీ స్త్రీలు, డెలివరీ కేసులను తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయాలని, అలాగే గర్భిణీలకు చేయాల్సిన నెలవారీ పరీక్షలు, ప్రసవానంతరం పసిపిల్లలకు సమయానుకూలంగా ఇవ్వాల్సిన ఇంజక్షన్లు తదితర వాటిని ఏఎన్ఎంలు బాధ్యతయుతంగా చేయాలని అన్నారు. ఏఎన్ఎం, ఆశా వర్కర్, సీ.హెచ్.డబ్ల్యూ, ఎం.హెచ్.ఓలు స్వయంగా ప్రతీ ఇంటికి వెళ్లి అనిమియా లోపంతో బాధపడుతున్నవారిని గుర్తించి, అనిమియా నివారించే దిశగా పని చేయాలన్నారు. అనిమియా లోపంతో బాధపడుతున్న వారిపట్ల సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహారిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనిమియా నివారణకు వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పనిచేయాలని స్పష్టం చేశారు. పిల్లలు, కౌమారదశ వయస్సు, ముఖ్యంగా గర్భిణీల్లో ఉన్న అనిమియా సమస్యకు అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాలని సిబ్బందికి ఆదేశించారు. జిల్లాలో ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో అనిమియాను నివారించేందుకు పౌష్టిక ఆహారం అందించడంతో పాటు టాబ్లెట్ లు, ఇంజక్షన్లు ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. అనిమియా పేషంట్లను దత్తత తీసుకొన్న వైద్యాధికారులు, వైద్య సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తూ వారిలో అనిమియాను నివారించేందు కృషి చేయాలని సూచించారు. అలాగే ఇంటి ఖాళీ స్థలంలో, పెరటిలో ఆకుకూరలు పండించేందుకు విత్తనాలు అందించడం జరుగుతోందని ఆయన చెప్పారు. అంగన్వాడీ సరుకులు, టాబ్లెట్ లు, ఇంజక్షన్లు సకాలంలో అందిస్తున్నారా లేదా అని గర్భిణీలను ఆయన ఆరా తీశారు. గర్భిణీలను ఆపరేషన్ కాకుండా నార్మల్ డెలివరీ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. గర్భిణీలతో యోగ, చిన్న వ్యాయమాలు చేయించాలన్నారు. సమావేశం అనంతరం ప్రజలతో కలిసి టిబి వ్యాధి పట్ల శ్రద్ధ వహించండి, టిబి రహిత భారత్ కు సహకరించండన్నారు. ఈయన వెంట వైద్యులు అభిలాష్, వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలు పరిష్కరించాలి



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 4, మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మీపురం మండలానికి చెందిన వత్తాడ గ్రామస్తులు గ్రామంలోని పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరికి క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు. తమ గ్రామంలో పలు సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే జగదీశ్వర్ కి గ్రామస్తులు విన్నవించుకున్నారు.ఈ మేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి మీ గ్రామ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడానికి కృషి చేస్తానని అన్నారు.

## సమిష్టి కృషితో ఘనంగా అమ్మవార్ల పండగలు



**పార్వతీపురం, జూన్ 04, మేజర్ న్యూస్ :** పార్వతీపురం పరిసర ప్రాంతాల ప్రజల ఇలవేల్పులు ఇప్పల పోలమ్మ, ఎర్ర కంచమ్మ, బంగారమ్మ అమ్మవార్ల పండగలను సమిష్టి కృషితో కనీ వినీ ఎరుగని విధంగా ఘనంగా జరుపుకున్నామని ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ప్రకటించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మూడేళ్ల తర్వాత జరుపుకున్న ఈ పండుగలలో భక్తులకు గాని ప్రజలకు గాని ఎలాంటి ఇబ్బంది కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. మున్సిపల్ శాఖ అధికారులు నిరంతరం తాగునీరు సరఫరా చేసి, పారిశుధ్యం పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేశారని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు కరెంట్ సరఫరాలో లోటుపాట్లు లేకుండా ప్రత్యేక శ్రద్ధ కనబరిచారని వెల్లడించారు. వైద్య శాఖ అధికారులు పండగ మూడు రోజులు భక్తులకు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారని అంబులెన్సను అందుబాటులో ఉంచారని చెప్పారు. ఇక పోలీసులు ప్రత్యేక శ్రద్ధ చూపి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా భక్తులను చక్కగా సమన్వయపరిచారని తెలిపారు. ఇక పండుగ కమిటీ సభ్యులు నిరంతరం కష్టపడి వేడుకలు ఘనంగా జరిగేలా చర్యలు చేపట్టారని తెలియజేశారు. అటు అధికారులు ఇటు కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేసి పండుగలను గొప్పగా జరిపించారని భక్తులంతా సంతోషాలు వెలుబుచ్చుతున్నారని ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలిపారు మూడేళ్ల తర్వాత ఇదే స్ఫూర్తితో ఇప్పల పోలమ్మ, ఎర్రకంచమ్మ, బంగారమ్మ పండగలను జరుపుకునేందుకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు

## నిర్మాణంలో ఉన్న 50 పడకల ఆసుపత్రి సందర్శన



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 4, మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న భద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రం 50 పడకల ఆసుపత్రిని డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్ కోఆర్డినేటర్ సర్వీసెస్ డాక్టర్ గొర్లి నాగభూషన్ రావు బుధవారం సందర్శించారు. కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరితో కలిసి ఆసుపత్రి నిర్మాణ పనులను స్వయంగా వెళ్లి పరిశీలించారు. వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే సామాజిక ఆరోగ్య కేంద్రం పనులను పూర్తి చేసి గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీ ప్రాంతానికి అందజేస్తామని తెలిపారు.

## అన్నా క్యాంటీన్ సందర్శించిన ఎమ్మెల్యే విజయచంద్ర దంపతులు



**పార్వతీపురం, జూన్ 04, మేజర్ న్యూస్ :** ఎన్డీఏ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పార్వతీపురంలోని అన్నా క్యాంటీన్‌ను స్థానిక శాసనసభ్యులు బోనెల విజయచంద్ర, అనూష దంపతులు బుధవారం మధ్యాహ్నం సందర్శించారు. అన్న క్యాంటీన్ వాతావరణ స్థితిగతులు వంటకాలు పరిశీలించారు. అన్న క్యాంటీన్లో ఆహారం తీసుకుంటున్న ప్రజలతో మాట్లాడి భోజనం రుచి శుభ్రత తదితర విషయాలపై ఆరా తీశారు. ప్రజలకు గౌరవభావంతో ఆహారం సరఫరా చేయాలని వివాదాలు లేకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

## కాల్వలు నిర్మిస్తారా..? ఇళ్లకు పరిహారం చెల్లిస్తారా..?

### జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలని బాధితులు అభ్యర్థన



**మక్కువ, జూన్ 4, (మేజర్ న్యూస్) :** రోడ్లు భవనాల శాఖ తమ గ్రామాల నడి బొడ్డు మీదుగా నిర్మించిన సిసి రోడ్లకు ఇరువైపులా కాల్వలు నిర్మించాలి.? లేనిపక్షంలో నష్టం వాటిల్లు తున్న తమ గృహాలకు పరిహారం అందించాలని పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలానికి చెందిన కొయ్యనపేట , పాపయ్య వలస , ములక్కాయ వలస గ్రామాలకు చెందిన బాధిత గృహస్తులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఆందోళన చేపడుతామని ఈ సందర్భంగా వారు హెచ్చరిస్తున్నారు. రోడ్లు భవనాల శాఖ చేపడుతున్న మక్కువ - చినబోగిలి రోడ్డు నిర్మాణంలో భాగంగా మా గ్రామాలకు తీరని నష్టం జరుగుతుందని మక్కువ మండలంలో ములక్కాయ వలస , పాపయ్య వలస , కొయ్యనపేట గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మించారన్న ఆనందం కంటే.? తమ గ్రామాల్లో నిర్మించిన సిసి రోడ్లకు ఇరువైపులా కాల్వలు నిర్మించకపోవడంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న గృహాల్లోకి రోడ్డుపై నుంచి వరద నీరు చేరుతుందని సంబంధిత గ్రామాల బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే జిల్లా కలెక్టర్ వారి ప్రజా ఫిర్యాదుల విభాగానికి తమకు జరిగిన నష్టం పై ఫిర్యాదు చేయడం జరిగిందని బాధితులు తెలిపారు. అయినప్పటికీ , సంబంధిత గ్రామాల్లో రోడ్డుకు ఇరువైపులా కాల్వలు నిర్మాణం పనులు ఇంకా ప్రారంభం కాకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. తమ గ్రామాల్లో నిర్మించిన సిసి రోడ్డుకు ఇరువైపులా కాల్వలు నిర్మించిని యెడల తమ గృహాలకు పరిహారం అందించాలని , అవసరమైతే కోర్టును ఆశ్రయిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరిస్తున్నారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని తమ గ్రామాల్లో రోడ్లు భవనాల శాఖ నిర్మించిన సీసీ రోడ్డుకు ఇరువైపులా కాల్వలు నిర్మించే విధంగా ఆదేశాలు జారీ చేయాలని బాధితులు అభ్యర్థిస్తున్నారు.

## సబ్సిడీ పశువుల దాణాను సద్వినియోగం చేసుకోండి: ఎమ్మెల్యే జగదీశ్వరి




**గుమ్మలక్ష్మీపురం, జూన్ 4, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సబ్సిడీ పైన పశువుల దాణాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి కోరారు. బుధవారం జియ్యమ్మవలస మండలం, ఇటిక గ్రామంలో కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి చేతుల మీదుగా పాడి రైతులకు దాణాను పంపిణి చేశారు. రూ. 1110/- విలువ చేసే 50 కిలోల ఈ దాణా బస్తా పాడి రైతులకు కూటమి ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ పై రూ. 555/- అందించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ బొంగు సురేష్, తెదేపా నాయకులు డొంకాడ రామకృష్ణ, నందివాడ కృష్ణ బాబు,మూడడ్ల సత్యంనాయుడు,పల్లా రాంబాబు, గురానా శ్రీరామూర్తి నాయుడు,జోగి భుజంగారావు, మరియు కూటమి నాయుకులు, మండల పశువైద్యాధికారి డా. నందివాడ మునికుమార్ బాబు,పశువైద్య సిబ్బంది, లబ్ధిదారులు, పాడిరైతులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# టీడీపీ కూటమి ప్రభుత్వం వెన్నుపోటు పాలనకు ఏడాది పూర్తి: జోగారావు





పార్వతీపురం, జూన్ 04, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం ఏడాది కాలంగా మోసాలు, అమలు చేయని సూపర్ సిక్స్ హామీలు, మ్యానిఫెస్టోలోనీ 143 హామీలు అమలు చేయకపోవడంతో పాటు దారుణంగా క్షీణించిన శాంతి భద్రతలు మాజీ ఎమ్మెల్యే జోగారావుఅధికారులపై వేధింపులు - అక్రమ కేసులు, అరెస్టులు - యథేచ్ఛగా రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు - ప్రశ్నించే గొంతులను నొక్కుతున్న వైనం - అలా ప్రజలకు టీడీపీ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో దారుణంగా 'వెన్నుపోటు' పొడిచింది - మాజీ ఎమ్మెల్యే జోగారావు పార్వతిపురం వైఎస్ఆర్ కూడలి వద్ద నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ నిరసన కార్యక్రమంతో పాటు సూపర్ సిక్స్ హామీలు అమలు చేయమని కోరుతూ సబ్ కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన మాజీ ఎమ్మెల్యే జోగారావు, వైసిపి ప్రజా ప్రతినిదులువైసిపి అధినేత వైఎస్ జగన్ రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపుమేరకు పార్వతీపురం నియోజకవర్గ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు అధ్యక్షతన నేడు వేలాది మంది వైసిపి శ్రేణులు, ప్రజల సమక్షంలో కూటమి ప్రభుత్వం వెన్నుపోటు పాలనకు నిరసనగా వెన్నుపోటు దినం భారీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నిరసన కార్యక్రమంలో భాగంగా వైయస్ఆర్ విగ్రహం వద్ద నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు భారీ సంఖ్యలో ప్రజలతో కలిసి సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలని కోరుతూ కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ పాలనకుదోహదమైందాన్నారు. ఈ కార్యక్రమంలో ఇంకా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చిన టీడీపీ కూటమి, అధికారంలోకి వచ్చిన తర్వాత, అన్నింటినీ మర్చిపోయింది, ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్నా, ఎన్నికల్లో ఆర్భాటంగా ప్రకటించిన సూపర్ సిక్స్' హామీలతో పాటు 143 వాగ్దానాల్లో ఏ ఒక్కటీ అమలు చేయలేదు అన్నారు. అలా కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు వెన్నుపోటు పొడిచింది. టీడీపీ కూటమి ప్రభుత్వ తీరుతో రాష్ట్రంలో అన్ని రంగాలు నిర్వీర్యమయ్యాయి అన్నారు. దీంతో పిల్లలు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, రైతులు.. ప్రతి ఒక్కరూ ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. స్కూళ్లు, ఆస్పత్రులు అన్నీ నాశనం అయ్యాయి, మరోవైపు తొలి ఏడాదిలోనే ఏకంగా రూ.15 వేల కోట్ల కరెంటు బిల్లుల షాక్. ఒక్కటంటే ఒక్క పథకం అమలు చేయకపోయినా ఏడాది కాలంలో దాదాపు రూ.1.50 లక్షల కోట్ల అప్పు మరోవైపు యథేచ్ఛగా రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేయడంతో, శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి అని మహిళలు, బాలికలు, దళితులకు రక్షణ కరువైంది. ఇదీ టీడీపీ కూటమి ప్రభుత్వ నిర్వాకం అన్నారు. వీటన్నింటిపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేలా, కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా 'వెన్నుపోటు దినం' నిర్వహిస్తున్నాం అని అందులో భాగంగా రాష్ట్రమంతా ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా ర్యాలీలు నిర్వహించి, ఎక్కడికక్కడ ఉన్నతాధికారులకు ఇలా వినతి పత్రాలు అందజేయడం జరిగింది అని మన పార్వతీపురం లో ఈరోజు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినది అని తెలిపారు. ఇంకా ఏ ఏ హామీలు ఇచ్చి కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.6 వేలు కాకుండా, తాము రూ.20 వేలు ఇస్తూ, మొత్తం రూ.26 వేల పెట్టుబడి సాయం చేస్తామని తొలుత ప్రకటించారు. ఆ తర్వాత మాట మార్చి, కేంద్రం ఇచ్చే దాంతో కలిపి ప్రతి రైతుకు రూ.20 వేల పెట్టుబడి సాయం చేస్తామని వెల్లడించారు. అయితే వరసగా రెండో ఏడాది ఖరీఫ్ సీజన్ దాదాపు ప్రారంభం అవుతున్నా, ఇస్తానన్న రైతు భరోసా రూ.20 వేల ఊసే లేదు. గత ఏడాది కూడా ఇవ్వలేదు. ఈ ఏడాది ఇప్పటికీ అందలేదు. అలా ప్రతి రైతుకు రూ.40 వేల బాకీ. ఈ రెండో ఏడాది ప్రతి రైతుకు మరో రూ.20 వేలు కలుపుకుంటే.. మొత్తంగా ఈ రెండో ఏడాది కూడా గడిస్తే..రూ.40 వేలు ప్రతి రైతుకు ఈ ప్రభుత్వం ఎగనామం పెట్టింది. బాకీ పడింది. బకాయిల సహా ఈమొత్తం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి అమ్మ ఒడి కింద రూ.15 వేల చొప్పున ఇస్తామని ఎగనామం పెట్టారు. రెండేళ్లకు ప్రతి పిల్లాడికి రూ.30 వేలు బాకీ పడ్డారు. వెంటనే అమ్మకు వందనం పథకాన్ని అమలు చేయాలని, గతేడాది బకాయిలతో కలిపి ప్రతి పిల్లాడికీ ఈ ఏడాది రూ.30వేలు చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు. 18 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల మధ్య ఉన్న ప్రతి మహిళకు నెలకు రూ.1500 అంటే సంవత్సరానికి రూ.18 వేలు ఇస్తామన్నారు. దాన్ని ప్రతి ఇంటికీ ప్రచారం చేస్తూ ఆడ బిడ్డ నిధి అని దీనికి ఒక బ్రహ్మాండమైన పేరు పెట్టారు. అంటే ప్రతి మహిళకూ టీడీపీ కూటమి ప్రభుత్వం పడిన బకాయి ఏకంగా రూ.36 వేలు. వీటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామన్నారుమహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. తొలి ఏడాది ఎగ్గొట్టారు. వెంటనే ఈ హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. నిరుద్యోగులకు నెలకు రూ.3 వేల భృతి ఇస్తామన్నారు. కానీ, ఇవ్వకుండా తొలి ఏడాది రూ.36 వేలు ఎగ్గొట్టారు. రెండో ఏడాది కూడా కేటాయింపు లేదు. అంటే అది మరో రూ.36 వేలు. అలా రెండేళ్లకు కలిపి ప్రతి నిరుద్యోగికి కూటమి ప్రభుత్వం రూ.72 వేలు బాకీ. వీటిని కూడా చెల్లించాలి అన్నారు. దీపం పథకంలో ప్రతి కుటుంబానికి ఏటా 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించారు. ఈ పథకాన్ని వెంటనే సంతృప్త స్థాయిలో అమలు చేయాలని, మూడు గ్యాస్ సిలెండర్ల డబ్బులను నేరుగా లబ్ధిదారులైన మహిళల ఖాతాలో వేస్తారని డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు. 50 ఏళ్లు దాటిన బీసీ, ఎస్సీ, మైనార్టీలకు నెలకు రూ.4 వేల పెన్షన్ ఇస్తామన్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో నెట్‌వర్క్ ఆస్పత్రులకు బిల్లులు చెల్లించడం లేదు. నెలకు రూ.300 కోట్ల చొప్పున గత ఏడాది రూ.3,600 కోట్లు బకాయి పడ్డారు. బిల్లులు ఇవ్వకపోవడంతో ఆస్పత్రులు వైద్యానికి నిరాకరిస్తున్నాయి. ఇక శస్త్ర చికిత్స తర్వాత రోగికి విశ్రాంతి సమయంలో, వైద్యులు సూచించినంత కాలం చేసే ఆర్థిక సాయం 'ఆరోగ్య ఆసరా' ఊసే ఈ కూటమి ప్రభుత్వం ఎత్తడం లేదు. వీటిని కూడా వెంటనే చెల్లించాలి అని ప్రజల పక్షాన డిమాండ్ చేశారు. ఇక పెన్షన్ల విషయానికి వస్తే.. గత ఏడాది ఎలక్షన్ కోడ్ వచ్చే నాటికి ఏకంగా 66,34,372 పెన్షన్లు ఇస్తూ ఉంటే.. కూటమి ప్రభుత్వంలో అవి 62,95,565 లక్షలకు పడిపోయాయి. ఈ నెల పంపిణీ చేసింది కేవలం 61.48 లక్షలు మాత్రమే. దాదాపుగా 4 లక్షల పెన్షన్లు తగ్గాయి. వెంటనే పెన్షన్ల కోతను విరమించుకోవాలని డిమాండ్ చేస్తు వెనువెంటనే కొత్త పెన్షన్లు కూడా మంజూరు చేయాలని కోరుతున్నాం అన్నారు. అభివృద్ధి అంత కంటే లేదు. పథకాల అమలు లేదు. ఇచ్చిన హామీలు కూడా అమలు చేయడం లేదు. కాబట్టి, కూటమి ప్రభుత్వం హామీలు అమలు చేసేలా అధికారులు చొరవ చూపాలని ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే విజ్ఞప్తి చేస్తు కూటమి ప్రభుత్వం నీ ప్రజల పక్షాన నిలదీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలాలు, పట్టణ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ప్రజా ప్రతినిదులు మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, జిల్లా పార్టీ ప్రతినిదులు, సర్పంచ్లు, ఎంపిటీసీ సభ్యులు, కౌన్సిలర్ సభ్యులు, నియోజకవర్గ మరియు రాష్ట్ర వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, కార్యదర్శులు, సీనియర్ నాయకులు, మండలాలు, పట్టణ పార్టీ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 143 హామీలతో ప్రజలను మోసం చేసిన సీఎం చంద్రబాబు : బడ్డుకొండ





**పూసపాటిరేగ, జూన్ 4, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అబద్దపు బూటకపు హామీలు తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని నెల్లిమర్ల వైకాపా ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే బొడ్డు కొండ అప్పలనాయుడు ఘాటుగా విమర్శించారు. చంద్రబాబు ఏడాది పాలన ప్రజా వంచన దినంగా వర్ణిస్తూ నెల్లిమర్ల నియోజకవర్గం వర్గానికి చెందిన నాలుగు మండలాల వైకాపా శ్రేణులు మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఆధ్వర్యంలో పూసపాటిరేగలో నిరసన ర్యాలీ కార్యక్రమం బుధవారం జరిగింది. స్థానిక జాతీయ రహదారి నుంచి పంచాయతీ కార్యాలయం, మెయిన్ రోడ్డు మీదగా తాసిల్దార్ కార్యాలయం వరకు కిలోమీటర్ మేర నిరసన ర్యాలీని నిర్వహించగా ఎండ వేడిమిని సైతం లెక్కచేయకుండా వైకాపా శ్రేణులు, అభిమానులు కదం తొక్కారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు నిరసన ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు బూటకపు హామీలతో ప్రజలను పూర్తిగా వంచించారు అంటూ విమర్శించారు. రాష్ట్రంలో అమరావతి రాజధానికి అనుకూలం కాకపోయినప్పటికీ రాజధాని పేరు చెప్పి నిధులను కొల్లగొ డుతున్నారంటూ చంద్రబాబు తీరును తప్పుపట్టారు. సూపర్ సిక్స్ పేరుతో కూటమి ప్రభుత్వం అబద్ధపు మోసాలతో ప్రజలను వంచించారే తప్ప ఏడాది పాలనలో 143 హామీలలో ఏ ఒక్కటి అమలు కాలేదు అంటూ చంద్రబాబు ప్రజా వంచన నిదర్శనం అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ఏడాది పాలనలో తల్లికి వందనం గాని, రైతు భరోసా కార్యక్రమాలు గాని, మహిళలకు ఉచిత బస్సు గాని ఈ పథకాలు కూడా అమలకు నోచుకోలేదంటూ కూటమి ప్రభుత్వ తీరును బడ్డుకొండ ఎండగట్టారు. జగన్ ప్రభుత్వ హయాంలో ఎగ్జిక్యూటివ్ పరిపాలన రాజధానిగా విశాఖపట్నం చేసేందుకు ప్రయత్నం చేసినప్పటికీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం వల్ల ఉత్తరాంధ్ర ప్రజల ఆశలు నిర్వీర్యమయ్యాయి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేక రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని, రాష్ట్రంలో ఎక్కడ చూసినా అరాచకాలు, దోపిడీల తప్ప రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి అంటూ మండిపడ్డారు. జగన్ ప్రభుత్వ హయాములో జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలే కాకుండా అధికారంలోకి వచ్చేక పూర్తిస్థాయిలో సంక్షేమ పాలనను అందించి కరోనాలో సైతం ప్రజలకు జనన నష్టం లేకుండా సాహసోపేతమైన చర్యలు తీసుకున్నారు అంటూ కితాబ్ ఇచ్చారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ గోవింద కు మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు నెల్లిమర్ల నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకుల సమక్షంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పూసపాటిరేగ, భోగాపురం, డెంకాడ, నెల్లిమర్ల మండలాల వైకాపా అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడు, ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, తమ్మి నాయుడు, గదల సన్యాసినాయుడు, పూసపాటిరేగ, నెల్లిమర్ల మండల అధ్యక్షులు మహంతి కళ్యాణి, సత్యవతి, మిల్లిమర్ల నగర పంచాయతీ అధ్యక్షులు చిక్కాల సాంబ, పూసపాటిరేగ ఎంపీపీ ప్రతినిధి మహంతి శ్రీనివాసరావు, జడ్పిటిసి ప్రతినిధి మహంతి జనార్ధన రావు, వైస్ ఎంపీపీలు చంటిరాజు, రమేష్, నియోజకవర్గానికి చెందిన సర్పంచులు, ఎంపిటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### బొబ్బిలి రూరల్ సీఐ నారాయణరావు



**రామభద్రపురం, జూన్ 4 (మేజర్ న్యూస్):** సైబర్ నేరాలపై ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని బొబ్బిలి రూరల్ సీఐ కే.నారాయణరావు తెలిపారు. మండల పరిధిలోని శిష్టు సీతారాం పురం గ్రామంలో బుదవారం సాయంత్రం సంకల్పం కార్యక్రమంపై ప్రజలకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఇటీవల కాలంలో సైబర్ నేరాలు ఎక్కువగా అవుతున్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తులకు ఓటీపీలు చెప్పరాదని, బ్యాంకు అధికారుల పేర్లు చెప్పి ఫోను చేసి బ్యాంకు ఖాతానెంబర్లు అడుగుతున్నారని అటువంటి వారిపై జాగ్రత్తగా ఉండాలన్నారు. మహిళలపై దాడుల విషయంలో కూడా నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. అమ్మాయిలను వేధించిన వారిపై పోక్సో కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మద్యం తాగి వాహనాలు నడుపరాదని, దీనివలన ప్రమాదాలు జరిగితే కుటుంబానికి తీవ్ర నష్టం వాటిల్లు తుందని, రోడ్డు ప్రమాదాల నివారణపై కూడా జాగ్రతలు తీసుకోవాలని, ప్రతీ ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలని సూచించారు. అలాగే మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపిన వారిపై భారీ జరిమానాలు విధిస్తున్నామని, గంజాయి, ఇతర మత్తు పదార్థాలపై యువత దూరంగా ఉండాలని, గంజాయి అక్రమ రవాణా చేసినా, వినియోగించినా తీవ్రమైన సక్షన్లు నమోదు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ఇప్పటికే యువత గంజాయిబారినపడుకుండా ఉండాలని సూచించారు. అనంతరం మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని య వతతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## సమావేశంకు పిలిచిన రాని ఇరిగేషన్ అధికారులపై చర్యలు తీసుకోవాలి



**పాలకొండ, జూన్ 4 (మేజర్ న్యూస్):** సబ్ కలెక్టర్ కార్యాలయం లో సమావేశంకు పిలిచిన రాని ఇరిగేషన్ అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేశారు.తోటపల్లి ఎడమ కాలువ ద్వారా నీరు విడుదల కోసం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు చేపట్టిన ఆందోళనకు స్పందించిన అధికారి యంత్రాంగం బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో 12 గంటలకు సబ్ కలెక్టర్ సమావేశం సమావేశం ఏర్పాటు చేశారు. అయితే మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఇరిగేషన్ అధికారులు ఎవరు రాకపోగా సబ్ కలెక్టర్ యశ్వంత్ రెడ్డి తాను సీతంపేట ఐటీడీఏ కి వెళ్లాలని, ఇరిగేషన్ అధికారులు రాలేదని వెళ్లడంతో రైతు సంఘం నాయకులు కొంత అసహనం చెందారు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం కృష్ణమూర్తి మాట్లాడుతూ ఇది సరైన పద్ధతి కాదు అని అన్నారు. తమకు సమావేశం ఉందని పిలిచి సంబంధిత అధికారులు రాకపోవడం మేమిటని ప్రశ్నించారు. సమావేశానికి హాజరుకాని అధికారులు ఖరీఫ్ కి నీరు ఇస్తారంటే అనుమానంగా ఉందని అన్నారు వెంటనే సబ్ కలెక్టర్ స్పందించి ఇరిగేషన్ అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అదేవిధంగా మాజీ ఎంపీపీ ప్రతినిధి వారాడ సుమంత్ నాయుడు కూడా ఇరిగేషన్ అధికారులు వ్యవహరించిన తీరుపైఅసహనం చెందారు సబ్ కలెక్టర్ పిలిస్తేనే ఇరిగేషన్ అధికారులు రాకపోతే రైతుల పిలిస్తే వస్తారా అంటూ మండిపడ్డారు . దీనిపై ఇరిగేషన్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సబ్ కలెక్టర్ యశ్వంత్ రెడ్డి మాట్లాడుతూ 12 గంటలకు సమావేశం హాజరమ్మని ఇరిగేషన్ గారు పిలిచామని అయితే వారు రాలేదని అన్నారు . దీనిపై వారిపై చర్యలు తీసుకుంటానన్నారు. కోటపల్లి ఎడమ కాలువ ద్వారా నీరు కూడా అందేలా తీసుకుంటానన్నారు వీరితోపాటు మాజీ ఎంపిటిసి సభ్యులు కారపు చిట్టిబాబు, అభ్యుదయ రైతు ఖండపు ప్రసాద్, సిఐటియు జిల్లా అధ్యక్షులు దావల రమణారావు ఎద్దు బోయిన సింహాద్రి,వావి లపల్లి రామ్మూర్తి ఉన్నారు

## ప్రజలకు వెన్నుపోటు పొడిచిన ఘనుడు సీఎం చంద్రబాబు : శంభంగి






**బొబ్బిలి, జూన్ 04, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఆరు గ్యారంటీ లు అమలు చేయలేక ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు ఆరోపించారు. ఈ మేరకు బుధవారం చంద్రబాబు ఏడాది పాలన ప్రజా వంచన దినంగా పాటిస్తూ బొబ్బిలి నియోజకవర్గం వర్గానికి చెందిన నాలుగు మండలాల వైఎస్సార్ సీపీ శ్రేణులు మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు ఆధ్వర్యంలో బొబ్బిలి పట్టణం లో నిరసన ర్యాలీ కార్యక్రమం జరిగింది. వైఎస్సార్ సీపీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ ఎస్బిఐ రోడ్డు మీదుగా కృష్ణా థియేటర్ నుంచి తాండ్ర పాపారాయుడు విగ్రహం నుంచి స్టైల్ బజార్ నుంచి బలిజిపేట మెయిన్ రోడ్ మీద గా తహసీల్దార్ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ ఎం శ్రీను కు వైఎస్ఆర్ సీపీ నాయకులు కూటమి ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీ లు అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే శంభంగి ర్యాలీ ని ఉద్దేశించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు ప్రజల కు 143 హామీలు ఇచ్చి ఏ ఒక్కటి అమలు చేయలేదని తెలిపారు. ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు బూటకపు హామీలతో ప్రజలను పూర్తిగా వంచించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అమలు చేసిన నవరత్నాలలో కూడిన సంక్షేమ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం అమలు చేయలేదని తెలిపారు. కూటమి ప్రభుత్వం ను ప్రశ్నిస్తే రెడ్ బుక్ రాజ్యాంగం తో వైఎస్సార్ సీపీ నాయకులు పై కేసులు పెడుతున్నారని ఎద్దేవాచేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏడాది పాలనలో తల్లికి వందనం గాని, రైతు భరోసా కార్యక్రమాలు గాని, మహిళలకు ఉచిత బస్సు, రైతులు కు పెట్టుబడి సాయం ఈ పథకాలు కూడా అమలకు నోచుకోలేదంటూ కూటమి ప్రభుత్వ తీరును శంభంగి ఎండగట్టారు. జగన్ ప్రభుత్వ హయాంలో ఎగ్జిక్యూటివ్ పరిపాలన రాజధానిగా విశాఖపట్నం చేసేందుకు ప్రయత్నం చేసినప్పటికీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం వల్ల ఉత్తరాంధ్ర ప్రజల ఆశలు నిర్వీర్యమయ్యాయి అన్నారు. జగన్ ప్రభుత్వ హయాములో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలే కాకుండా అధికారంలోకి వచ్చేక పూర్తిస్థాయిలో సంక్షేమ పాలనను అందించారు. ఈ నిరసన కార్యక్రమం లో బొబ్బిలి పట్టణం, మండలం మరియు రామభద్రపురం, తెర్లాం, బాడంగి మండలం నుంచి అధిక సంఖ్యలో వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేటి యోగాంధ్రకు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ హాజరు

**సీతంపేట జూన్ 4 మేజర్ న్యూస్:** యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్క్ లో ప్రాజెక్ట్ ఆఫీసర్ యస్వంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం ఆరు గంటలకు యోగ కార్యక్రమం నిర్వహించబడును. ఈ కార్యక్రమానికి మన్యం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ హాజరుకానున్నారని ఐటిడిఏపీఓ ప్రకటనలో తెలిపారు. కావున పాత్రికేయులు అందరూ హాజరు కాగలరని మనవి .

## సూపర్ సిక్స్ హామీలు తక్షణమే అమలు చేయాలి



**పాలకొండ, జూన్ 4 (మేజర్ న్యూస్):** కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్నా ఇప్పటి వరకు ఎన్నికల మ్యానిఫెస్టోలో కూటమి నాయకులు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలుతో పాటు మిగతా హామీలు కూడా పూర్తి స్థాయిలో అమలు చేయకుండా నెరవేర్చకుండా ప్రజలను కూటమి ప్రభుత్వం వెన్నుపోటు పొడిస్తూ నిలువునా మోసం చేస్తున్న నేపథ్యంలో ప్రజల తరుపున కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షులు వై.యస్.జగన్మోహన్ రెడ్డి 'వెన్నుపోటు దినం' అనే పేరుతో బుధవారం నిరసన కార్యక్రమం, శాంతయుత ర్యాలీని చేపట్టాలని పిలుపునిచ్చిన మేరకు తేదీన, బుధవారం పట్టణంలోని కార్గిల్ సెంటర్ నుంచి పాలకొండలోని సబ్ కలెక్టర్ (ఆర్.డీ.ఓ ఆఫీస్) కార్యాలయం వరకు ఈ కార్యక్రమం ద్వారా శాంతియుతంగా ర్యాలీగా వెళ్లి పాలకొండ సబ్ కలెక్టర్ కి మెమోరాండం సమర్పించడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ శాసన మండలి సభ్యులు బిలి పాలవలస.విక్రాంత్ బాబు మరియు పాలకొండ నియోజకవర్గ గౌరవ మాజీ శాసన సభ్యురాలు, పాలకొండ నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ విశ్వాసరాయి.కళావతి బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ విక్రాంత్ పాలకొండ మాజీ ఎమ్మెల్యే కళావతి మాట్లాడుతూ కూటమి నాయకులు అబద్దపు మాటలు చెప్పి మోసపురితంగా పాలన చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీల విషయంలో వెన్నుపోటు పొడుస్తూ సూపర్ సిక్స్ హామీల అమలను గాలికొదిలేసి కాలయాపన చేస్తున్నారని వారు కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. గత వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను 99% శాతం పూర్తి చేసి ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు ద్వారా లబ్ది చేకూర్చాటం జరిగిందని ఎమ్మెల్సీ విక్రాంత్ , పాలకొండ మాజీ ఎమ్మెల్యే కళావతి గారు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు అమలు చేయని పక్షంలో ప్రజలు నుంచి కూటమి ప్రభుత్వంపై తిరుగుబాటు మొదలవుతుందని ఎమ్మెల్సీ విక్రాంత్ , పాలకొండ మాజీ ఎమ్మెల్యే కళావతి హెచ్చరించారు. కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలని ఎమ్మెల్సీ విక్రాంత్ , పాలకొండ మాజీ ఎమ్మెల్యే కళావతి డిమాండ్ చేశారు. గత వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో జగన్ గారు ప్రజల మేలు కొరకు తీసుకొచ్చిన రేషన్ డోర్ డెలివరీ వాహనాలను, వాలంటీర్ వ్యవస్థను కూటమి ప్రభుత్వం రద్దు చేయటం అత్యంత దారుణమన్నారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలే గట్టిగా బుద్ది చెబుతారని ఎమ్మెల్సీ విక్రాంత్ గారు, పాలకొండ మాజీ ఎమ్మెల్యే కళావతి గారు అన్నారు.ఈ కార్యక్రమం లో పట్టణ వైకాపా అధ్యక్షులు వెలమల మన్మధ రావు, కోడెం విజయకుమార్, కడగల రమణ, భాసురు కాంతారావు, చిన్ని, నీలాపు శ్రీనివాసరావు,నాలుగు మండలాల వైకాపా కార్యకర్తలు బారీ సంఖ్య లో పాల్గొన్నారు.

### జోగన్నను మర్యాదపూర్వకంగా కలుసుకున్న వైసిపి అరుకు పార్లమెంట్ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్



**సీతానగరం/ పార్వతీపురం జూన్ 4 మేజర్ న్యూస్:** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆరుకు పార్లమెంట్ సమన్వయకర్తగా బొడ్డేడ ప్రసాద్ నియామకం అయిన తరువాత మొదటిసారిగా పార్వతీపురం విచ్చేసి మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు నీ మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో సత్కరించడం జరిగినది. అనంతరం నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన వెన్నుపోటు దినం కార్యక్రమం విజయవంతం కావడంతో ఆయన మాజీ ఎమ్మెల్యే నీ మెచ్చుకుంటూ పార్లమెంట్ స్థాయిలోనే ఇక్కడ కార్యక్రమం చాలా చక్కగా జరిగింది అని మెచ్చుకుంటూ పార్టీ అధినేత వైఎస్ జగన్ నీ మళ్ళీ ముఖ్యమంత్రిగా గెలిపించుకునేందుకు అందరం కృషి చేయాలని పిలుపు ఇవ్వడం జరిగింది. మొదటిసారి నియోజకవర్గం విచ్చేసిన ఆరుకు పార్లమెంట్ ఇన్చార్జి కి మాజీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్పర్సన్ కొండపల్లి రుక్మిణి, పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి వై తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు

## మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు వేతనాలు పెంచాలి: సిఐటియు




**సీతానగరం జూన్ 4 మేజర్ న్యూస్ :** సీతానగరం జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో మండల విద్యాశాఖ నిర్వహించిన మధ్యాహ్న భోజన నిర్వాహకుల సన్నాహక సమావేశంలో పాల్గొన్న నిర్వాహకులు తమ సమస్యలపై నిరసన వ్యక్తం చేసి,అనంతరం మండల విద్యాశాఖ అధికారి మువ్వల వెంకటరమణకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి గవర వెంకట రమణ,మిడ్డే మీల్ వర్కర్స్ జిల్లా కార్యదర్శి వై. శాంతి కుమారి లు మాట్లాడుతూ ప్రభుత్వం మధ్యాహ్న భోజనం పథకంలో అనేక మార్పులు ప్రవేశపెట్టిందని ఆ మార్పులకు అనుగుణంగా, నిర్వాహకులకు పెరిగిన పని భారానికి తగిన విధంగా పారితోషకం పెంచడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నదని విమర్శించారు. కేవలం 3 వేల రూపాయల పారితోషకంతో నిర్వాహకులు పనిచేస్తున్నారని రోజురోజుకు ధరలు పెరుగుతున్న నేటి పరిస్థితులలో ఆ వేతనం ఏమాత్రం చాలడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులకు వేతనం 10 వేల రూపాయలకు పెంచాలని, విద్యార్థులకు ఇస్తున్న రేషన్ సరుకులు సరిపడినన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు.... ఈ సమస్యలపై ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి న్యాయం చేయాలని,లేనియెడల మధ్యాహ్న భోజన నిర్వాహకుల సమస్యలపై రాష్ట్రవ్యాప్త ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు! ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన నిర్వాహకుల సంఘం నాయకులు యస్. లక్ష్మి, సిహెచ్, ఆదిలక్ష్మి,సావిత్రి,పెంకి కుమారమ్మ,తదితరకార్మికులు పాల్గొన్నారు.

## వార్షికోత్సవం సందర్భంగా
# భిక్షా యాత్ర కార్యక్రమం



**గరుగుబిల్లి, జూన్ 4, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయి బాబా ఆలయంలో నిర్వహిస్తున్న 23వ వార్షికోత్సవము,19 వ అఖండ సాయి నామ సప్తాహం కార్యక్రమం లో భాగంగా బుధవారం సాయి బిక్షా యాత్ర కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు.ఈమేరకు ఉదయం సుప్రభాత సేవ, కాకర హారతి, పాలా భిషేకం తదితర పూజా కార్యక్రమాల ను నిర్వహించారు. బిక్షా యాత్ర కార్యక్రమంలో భాగంగా డాక్టర్ కంచర్ల అచ్యుతరావు సహకారంతో నిర్వహించిన ఏర్పాటు చేసిన శక్తివేషాలు, తీన్ మార్, తదితర తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.వార్షికోత్సవం సందర్భముగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు 19వ అఖండ సాయి నామ సప్తాహం సందర్భంగా వారంరోజులు పాటు ఓంసాయి శ్రీసాయి జయ జయ సాయి నామ సంకీర్తనను విజయవాడ నుంచి వచ్చిన ప్రత్యేక భజన బృందంతో పాటు భక్తులు ఆలపిస్తు న్నారు. అదేవిధంగా మూడు, నాలుగు , ఐదవ, తేదీలలో వార్షికోత్సవ పూజలుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలతో సాయి భిక్షా యాత్ర కార్యక్రమం నిర్వహిస్తు న్నారు. 5వ తేదీన ఉదయం 7 గంటలనుండి శ్రీస్వామివారి మూల విరాట్ కు క్షీరాభిషేకం, తదితర పూజా కార్యక్రమాలు తోపాటు మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందన్నారు.వార్షికోత్సవ%శీ% సంద ర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదము లు స్వీకరించాలని కోరారు.

## పంటకు ముందు నవధాన్యాల సాగు చేపట్టాలి



**పాచిపెంట, మే 4, మేజర్ న్యూస్:** రైతులందరూ వరి పంవరిటకు ముందుగా నవధాన్యాలు సాగు చేసి కలియదున్ని వరి నాట్లు వేసుకుంటే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు. మండలంలో విశ్వనాథపురం గ్రామంలో ప్రకృతి సేద్య ఎల్2 కొండేటి విజయ్ ఆధ్వర్యంలో రైతు కిర్ల ధనుంజయ్ పత్తి సాగుకు ముందుగా వేసిన నవధాన్యాల పంటను పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ నవధాన్యాలు అన్ని పంటలకు ముందుగా సాగు చేసుకుని 30 నుండి 40 రోజుల తర్వాత రోటవేటర్ సహాయంతో కలియ దున్నితే భూమిలో సేంద్రీయ కర్బనం పెరుగుతుందని అన్నారు. సేంద్రీయ కర్బనాన్ని ఒక్క శాతానికి పెంచగలిగితే రసాయన ఎరువులు పై ఖర్చు గణనీయంగా తగ్గుతుందని తెలిపారు. ప్రస్తుతం వరి పంట నాటుటకు ఇంకా చాలా సమయం ఉన్నందున రైతులందరూ పచ్చిరొట్ట ఎరువుల కు బదులుగా నవధాన్యాలను చల్లుకోవాలని అన్ని రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నవధాన్యాలు కలియదు ఉండడం వలన 1. భూసారం పెరుగుతుంది 2. భూమిలో జీవ వైవిధ్యం పెరుగుతుంది 3. వేసిన రసాయన ఎరువులకు పంట ప్రతిస్పందన పెరుగుతుంది 4. తాలు గింజలు సంఖ్య తగ్గుతుంది 5. గింజ బరువు నాణ్యత పెరిగి దిగుబడి పెరుగుతుంది 6. మిత్ర పురుగుల సంఖ్య వృద్ధి చెందుతాయి 7. వాన పాములు మరియు ఇతర ఉపయోగపడే సూక్ష్మజీవుల సంఖ్య పెరుగుతుంది 8. కలుపు ఉధృతి తగ్గుతుంది 9. నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది అని ఎన్నో ప్రయోజనాలు ఉన్న ఈ నవధాన్యాల సాగును రైతులు తప్పకుండా చేపట్టాలని కోరారు ఈ సందర్భంగా రైతు ధనంజయరావ్ మాట్లాడుతూ నవధాన్యాలు వేసిన తర్వాత పత్తిలో పత్తి దిగుబడి మరియు నాణ్యతను పరీక్షిస్తానని రైతులందరికీ తెలియజేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో ఐ సి ఆర్ పి కుమార్ పాల్గొన్నారు. **పాంచాలి లో ప్రకృతి సేద్య గ్రామస్థాయి ప్రణాళిక సమావేశం :** సిఆర్పి తిరుపతి నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రామస్థాయి ఖరీఫ్ ప్రకృతి వ్యవసాయ ప్రణాళిక సమావేశంలో పాల్గొన్న సర్పంచ్ గూడపు యుగంధర్ మాట్లాడుతూ ప్రతి రైతు నవధాన్యాలు సాగు చేయాలని కొద్ది మొత్తంలో నైనా ప్రకృతి సాగు చేపట్టాలని, ప్రభుత్వం ప్రకృతి సేద్యానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీను మరియు రైతులు పాల్గొన్నారు.

## మలేరియాతో రక్తహీనత



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 4, మేజర్ న్యూస్:** గిరిజనుల్లో రక్త హీనతకు మలేరియా కూడా కారణం అవుతుందని జిల్లా మలేరియా అధికారి వై.మణి అన్నారు. బుధవారం గుమ్మ లక్ష్మి పురం మండలంలోని కేదారిపురం ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించి అక్కడ జరిగిన అనిమియా యాక్షన్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. కౌమార బాలికలలో అనిమియా నివారణకు ప్రభుత్వం ఇస్తున్న ఐ ఎఫ్ ఏ మాత్రలు తప్పక వాడాలన్నారు. అలాగే గిరిజనుల్లో బాల్యవివాహాలు తగదన్నారు. వాటివల్ల ఆడపిల్లల ఆరోగ్యంతో పాటు ప్రాణహాని కూడా తొందరగా వాటిల్లుతుందన్నారు. గర్భిణీ స్త్రీలలో మలేరియా వస్తే వైద్య పర్యవేక్షణలో చికిత్స చేయించుకోవాలన్నారు. నిరంతరం వారికి తగిన పరీక్షలు సమయానికి తగ్గట్టు చెయ్యాలని ఏ ఎన్ ఎమ్ లకు, ఎమ్ ఎల్ హెచ్ పి లకు సూచించారు. అదే సమయంలో అక్కడ నివసిస్తున్న సంచార బృందాలకు సత్వరమే మలేరియా పరీక్షలు చేసి తగిన మందులు ఇవ్వాలని ఆరోగ్య సహాయకులకు ఆదేశించారు. ఎంపికైన ప్రతీ గ్రామంలో జరుగుతున్న మలేరియా స్ప్రేయింగ్ ను ప్రజలందరూ వినియోగించుకొని మలేరియా నుండి రక్షణ పొందాలన్నారు. అనంతరం ఆమె గుమ్మలక్ష్మి పురంలోని సామజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మలేరియా కేసుల స్థితి గతులను రికార్డులద్వారా తనిఖీ చేసారు. చిన్న పిల్లలు గానీ, గర్భిణీలు గానీ మలేరియా బారిన పడరాదని, ఒకవేళ పడినా చికిత్స తప్పక పొందాలని సూచించారు. ఇటీవల ఆ గ్రామంలో జరిగిన స్ప్రేయింగ్ కార్యక్రమ%శీ% తీరును ఇంటింటికి వెళ్లి పరిశీలించారు.ఈ కార్యక్రమం లో జిల్లా సహాయ మలేరియా అధికారి సూర్యనారాయణ, స్థానిక ఏ ఎన్ ఎమ్, ఎమ్ ఎల్ హెచ్ పి ఆరోగ్య సహాయకులు పి.రాధా కృష్ణ, ఆశాలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినంకు తరలివెళ్లిన వైకాపా నాయకులు



గరుగుబిల్లి, జూన్ 4 ,మేజర్ న్యూస్: ఎన్నికల హామీలను విస్మరించిన కూటమి ప్రభుత్వం తీరును నిరసిస్తూ కురుపాం మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన వెన్ను పోటు దినం కార్యక్రమానికి మండలం నుంచి అధిక సంఖ్యలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్త లు తరలి వెళ్లారు. ఈమేరకు ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు, మండ ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు కేతిరెడ్డి అచ్యుతరావు ఆధ్వ ర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కురుపాం నిర్వహించే వెన్నుపోటు దినం కార్యక్రమంకు ఖడ్గవలస జంక్షన్ నుంచి అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈసందర్భంగా గుమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాపూజీ నాయుడు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మ రించిందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలకు వెన్ను పోటు పొడిచిందని దీని నిరసిస్తూ వెన్ను పోటు దినముగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించిన నేపథ్యం లో బుధవారం కురుపాం మండల కేంద్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమంను నిర్వ హించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి సంవ త్సరం అయినప్పటికీ రాష్ట్ర ప్రజలకు ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీ లు సూపర్ సిక్స్ పథకాలు అనేవి ఏవి కూడా ప్రజలకు నెర వేర్చ లేదన్నారు. ఈమేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్య మంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు నిరసన కార్య క్రమం చేపట్టామన్నారు. ఈకార్య క్రమంలో గరుగుబిల్లి సర్పంచ్ కలిశెట్టి ఇందుమతి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబటి గౌరునా యుడు,అక్కేన వెంకటనాయుడు, బోను సుధ పాల్గొన్నారు.

## నిషేధిత బిటి-3 ప్రత్తి విత్తనాల సాగు చేస్తే కఠిన చర్యలు



బాడంగి, జూన్ 4, మేజర్ న్యూస్: మండలంలోని గొల్లాది గ్రామంలో బుధవారం నిషేధిత బిటి-3 ప్రత్తి విత్తనాల గురించి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. మండల వ్యవసాయ అధికారి కె. శిరీష ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రైతులకు ఈ విత్తనాల వాడకానికి సంబంధించిన చట్టపరమైన వివరాలు తెలియజేయబడ్డాయి. ఈ సందర్భంగా కె. శిరీష మాట్లాడుతూ, విత్తన చట్టం మరియు పర్యావరణ హిత చట్టం ప్రకారం బిటి-3 ప్రత్తి విత్తనాల సాగు నేరంగా పరిగణించబడుతుందని, దీన్ని ఉల్లంఘించిన వారికి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు నిషేధిత విత్తనాల వాడకాన్ని పూర్తిగా నివారించాలన్నారు. రైతులు లైసెన్సుతో కూడిన డీలర్ల నుండి మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన విత్తనాలకు రశీదు తప్పనిసరిగా తీసుకోవాలని ఆమె సూచించారు. అలాగే, చట్ట విరుద్ధమైన విత్తనాల విక్రయాన్ని గుర్తించిన సందర్భాల్లో సంబంధిత అధికారులకు తక్షణమే సమాచారం అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో వీఏ ఎ, పి. సతీష్, గ్రామ పెద్దలు, మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో రైతులు పంటలు పండించాలి



గరుగుబిల్లి, జూన్ 4, మేజర్ న్యూస్: ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో రైతు లు పంటలు పండించేలా చర్యలు చేపట్టాలని ప్రకృతి వ్యవసాయ ప్రబంధకులు పి షణ్ముఖరాజు అన్నా రు. మండల పరిధిలోని తోటపల్లి జట్టు ట్రస్ట్ కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి 3రోజులు పాటు నిర్వహించిన శిక్షణ కార్యక్ర మం ముగింపు సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడారు. శిక్షణా కార్యక్రమం లో నేర్చుకున్న అంశాలు డివిజన్ స్థాయిలో వి ఏ ఏ లు, వి హెచ్ ఓ లకు ట్రెనింగ్ ఇవ్వాలన్నా రు. ప్రకృతి వ్యవసాయం చేయటం వలన లాభాలు 365రోజులు భూమి ని కప్పి వుంచే విధానం గూర్చి వివ రించారు. సార్వత్రిక సూత్రాలుగూర్చి నవధాన్య సాగు విస్తీర్ణం మిలెట్స్ గూర్చి వివరించటం జరిగింది జట్టు వ్యవపకులు డాక్టర్ డొల్లు పారినా యుడు వివరించారు. ఈకార్యక్రమం లో ప్రకృతి వ్యవసాయం ఎన్ ఎఫ్ ఏ గొల్లు అన్నపూర్ణ తదితరులు పాల్గొ న్నారు.

## మట్టి బొమ్మల తయారీపై శిక్షణ



పాలకొండ, జూన్ 4, మేజర్ న్యూస్: శాఖా గ్రంథాలయం లో వేసవి శిబిరంలో భాగంగా 38వ రోజున వేసవి శిబిరంలో భాగంగా చివరి 3 రోజుల ముందుగా వివిధ పోటీలు పెట్టడం జరుగుతుందని గ్రందాలయధికారి బబ్బురు గణేష్ బాబు తెలిపారు. బుధవారం వ్యాస రచన పోటీలో 'స్వర్ణ ఆంధ్ర - 2047 ' అనే అంశంపై వ్యాస రచన పోటీలో సుమారు 12మంది పిల్లలు పాల్గొనటం జరిగింది. మరియు మట్టి బొమ్మలు తయారు చేయడం పోటీ పెట్టడం జరిగిందన్నారు. ఈ నెల 05 తేది న ఖో, ఖో పోటీ పెట్టడం జరుగుతుంది. విజేతలకు చివరి రోజు ఈ నెల 06 వ తేది న బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సహాయకుడు ఈశ్వర్ పాల్గొన్నారు.






## జోగన్నను మర్యాదపూర్వకంగా కలుసుకున్న వైసిపి అరుకు పార్లమెంట్ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్



సీతానగరం/ పార్వతీపురం జూన్ 4 మేజర్ న్యూస్: వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అరుకు పార్లమెంట్ సమన్వయకర్తగా బొడ్డేడ ప్రసాద్ నియామకం అయిన తరువాత మొదటిసారిగా పార్వతీపురం విచ్చేసి మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు నీ మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో సత్కరించడం జరిగినది. అనంతరం నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన వెన్నుపోటు దినం కార్యక్రమం విజయవంతం కావడంతో ఆయన మాజీ ఎమ్మెల్యే నీ మెచ్చుకుంటూ పార్లమెంట్ స్థాయిలోనే ఇక్కడ కార్యక్రమం చాలా చక్కగా జరిగింది అని మెచ్చుకుంటూ పార్టీ అధినేత వైఎస్ జగన్ నీ మళ్ళీ ముఖ్యమంత్రిగా గెలిపించుకునేందుకు అందరం కృషి చేయాలని పిలుపు ఇవ్వడం జరిగింది. మొదటిసారి నియోజకవర్గం విచ్చేసిన అరుకు పార్లమెంట్ ఇన్చార్జి కి మాజీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్పర్సన్ కొండపల్లి రుక్మిణి, పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి వై తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## సీతంపేటలో సెంట్రల్ లైటింగ్ వెలుగులు



సీతంపేట, జూన్ 4, మేజర్ న్యూస్: సీతంపేట గ్రామపంచాయతీలో మెయిన్ రోడ్డు పై గల సెంట్రల్ లైటింగ్ అనేది పలుమార్లు మరమ్మత్తులు గురి కాబడినది. అది గుర్తించి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సెంట్రల్ లైటింగ్ రిపేరు పనులును ఎలక్ట్రికల్ ఏ ఈ జి.నీలిమ ఆధ్వర్యంలోమరమత్తులు చేయడం జరిగింది. మరియు సదరు లైటింగ్ సమస్యకు పరిష్కారం జరిగింది అని పంచాయతీ కార్యదర్శి బి రామకృష్ణ తెలిపారు. సదరు మరమ్మత్ పనులులలో ఎలక్ట్రికల్ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదంలో మరణించిన సిఆర్పిఎఫ్ఎస్ఐకు ఘనంగా నివాళులు



బాడంగి, జూన్ 4, మేజర్ న్యూస్: బొబ్బిలి మండలం పారాది వద్ద మంగళవారం ఉదయం చోటుచేసుకున్న రోడ్డుప్రమాదంలో మృతి చెందిన మండలంలోని ముగడ గ్రామానికి చెందిన సి ఆర్ పి ఎఫ్ ఎస్ ఐ గా పదోన్నతి పొందిన ఉద్యోగి తూముల సత్యం కు బుధవారం అధికారలాంఛనాలు తో ఘనంగా నివాళులర్పించారు స్వగ్రామం ముగడలో అంత్యక్రియలు నిర్వహించారు భార్య నాగ రత్నం, కొడుకు అరవింద్, కుమార్తె బిందు మరియు కుటుంబసభ్యులు అంతాకన్నీరు మున్నీరైరోదించారు వాళ్ళని ఆపడం ఎవరి తరం కూడా అవ్వలేదు అధికసంఖ్యలో స్నేహితులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసితులకు అండగా కూటమి: ఎమ్మెల్యే ఎంజీఆర్



**మెలియాపుట్టి, జూన్ 4, మేజర్‌న్యూస్:** అఫ్షోర్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించి వారికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. బుధవారం మెలియాపుట్టి మండలంలోని చీపురుపల్లి గ్రామంలో టెక్కలి ఆర్డిఓ కృష్ణమూర్తి అధ్యక్షతన నిర్వాసితులతో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ... నిర్వాసిత కుటుంబాలకు ప్రత్యేక ప్యాకేజీ అందించేందుకు కృషి చేస్తామన్నారు.నిర్వాసితుల త్యాగఫలముతో ప్రజలకు త్రాగునీరు, సాగునీరు ప్రభుత్వం అందించేందుకు చర్యలు చేపట్టిందన్నారు . నిర్వాసితులందరికీ కూటమి ప్రభుత్వం న్యాయం చేస్తుందన్నారు.నిర్వాసిత గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. ప్రభుత్వం తరపున నిర్వాసితులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్, ఎంపీడీవో, ఇరిగేషన్ అధికారులు, నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నరసన్నపేటలో సిపిఐ మండల మహాసభ



**నరసన్నపేట, జూన్ 4 ,మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండల కేంద్రంలో బుధవారం సిపిఐ మండల మహాసభ ఘనంగా నిర్వహించారు. అనంతరం మహాసభలో సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టి గత మహాసభ నుండి ఈ మహాసభ వరకు మరణించిన పార్టీ నాయకులు, ప్రజాతంత్ర వాదులు, దేశ నాయకులకు సంతాప సూచికగా మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ మహాసభలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సనపల నరసింహులు, కొన్న శ్రీనివాస్ లు మాట్లాడుతూ దేశం అనేక సమస్యలు ఎదుర్కొంటుందని ప్రధానంగా ఈ మధ్యకాలంలో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు ఈ దేశంలో మత విభజన తేవాలని పహల్గాం లో అమాయక టూరిస్టులపై విచ్చలవిడిగా కాల్పులు జరిపి అనేకమంది భారతీయులను విచక్షణారహితంగా కాల్పులు జరిపి అనేకమంది మరణాలకు కారకులయ్యారని అన్నారు. అదేవిధంగా ఈ దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం కారు చౌకగా ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడిదారులకు అమ్మి వేస్తుందని దుయ్యబట్టారు. ఆంధ్రుల హక్కుగా ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణకు పూనుకోవడం ఆంధ్రుల మనోభావాలను దెబ్బతీయడమేనని అన్నారు. నరసన్నపేట నియోజకవర్గంలో ఉన్న గిరిజన ప్రాంతాలలో మౌలిక వసతులు కల్పించడం లేదని, గిరిజనులకు సాగునీరు, త్రాగునీరు, పక్కా రోడ్లు ఏర్పాటు చేసి గిరిజనుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఆలోచన చేయాలని అన్నారు. జిల్లాలో అనేకమంది నిరుద్యోగ యువత ఉపాధి లేక వలసలు వెళ్ళిపోతున్నారని మా ప్రభుత్వం వస్తే వలసల నివారణ ఆపి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్న కూటమి ప్రభుత్వం ఇంతవరకు ఆ దిశగా ఆలోచన చేయకపోవడం సిగ్గు చేటుని అన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా ఇల్లు లేని పేదవారికి పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, ఇల్లు నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నారాయణ రావు, భాస్కర్, మధు, వసంతరావు, కిషోర్, అప్పన్న, చిన్నప్పుడు తదితరులు పాల్గొన్నారు. సిపిఐ మండల నూతన కమిటీ ఎన్నిక.సిపిఐ నరసన్నపేట మండల కార్యదర్శిగా రుద్రాక్ష అరవింద్, సహాయ కార్యదర్శిగా భాస్కరరావు, కార్యవర్గ సభ్యులుగా తొమ్మిది మందిని కమిటీ ఏకీగ్రీవంగా ఎన్నుకుంది.

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**ఆమదాలవలస రూరల్, జూన్ 4, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం తొగరం సబ్ స్టేషన్ దూసి ఫీడర్ పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగించట, విద్యుత్ లైన్ల నిర్వహణ కొరకు శుక్రవారం ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని తెలిపారు. దీనివలన కలివరం, దూసి పేట, తమ్మయ్య పేట, కొర్ల కోట, చీమలవలస, నెల్లిపర్తి, వెదుళ్ల వలస, బొబ్బిలి పేట, చింతలపేట తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని సూచించారు.

## దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట

### టీడీపీ భీమిలి ఇంచార్జ్ గంటా రవితేజ



**భీమిలి, జూన్ 4, మేజర్‌న్యూస్:** అయిదేళ్ల పాటు అరాచక పాలనతో ప్రజలను భయభ్రాంతుల్ని చేసిన వైసీపీ వెన్నుపోటు దినం నిర్వహించడం దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట అని టీడీపీ భీమిలి నియోజకవర్గ ఇంచార్జ్ గంటా రవితేజ అన్నారు. వెన్నుపోటు దినం పేరుతో వైసీపీ నాయకులు ర్యాలీ చేసిన ప్రాంతాన్ని తెలుగు మహిళలు, నాయకులతో కలిసి బుధవారం సాయంత్రం పసుపు నీళ్లతో శుద్ధి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్య నిషేధం, జాబ్ క్యాలెండర్, డీఎస్సీ వంటి అనేక హామీలను అమలు చేయకుండా వెన్నుపోటు పొడిచిన ఘనత వైసీపీకి దక్కుతుందన్నారు. ప్రజల ఆశీస్సులతో ఏడాది క్రితం ఏకపక్ష ఫలితాలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చుకుని ముందుకు వెళ్తుందని చెప్పారు. ఎన్నికల్లో వైసీపీకి అండగా నిలిచిన తల్లిని.. చెల్లిని.. వెన్నుపోటు పొడిచిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. మెగా డీఎస్సీ, మత్స్యకార భరోసా, పెన్షన్ల పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, ల్యాండ్ టైటలింగ్ యాక్టు రద్దు, ఏడాదికి 3 ఉచిత గ్యాస్



సిలిండర్లు వంటి అనేక హామీలను అమలు చేశామని వివరించారు. ఈనెలలో తల్లికి వందనం, రైతులకు ఆర్థిక సాయం అందిస్తామని, అలాగే ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పిస్తామని తెలిపారు. వైసీపీ వెన్నుపోటు దినం ర్యాలీ నిర్వహించిన భీమిలి ఫుట్ బాల్ గ్రౌండ్ నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకూ ర్యాలీగా వెళ్లి పసుపు నీళ్లతో ఆయా ప్రాంతాలను శుద్ధి చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి, కూటమి నాయకులు గంటా నూకరాజు, గాడు అప్పలనాయుడు, గొలగాని నరేంద్ర, తమ్మిన సూరిబాబు, బి.ఆర్.బి. నాయుడు, పాసి త్రినాథ్, లొడగల జానకిరామ్, గాడు సన్యాసినాయుడు, కనకల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వార్షికోత్సవ సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం

### - వార్డు సభ్యుల వినూత్న ఆలోచన



**నరసన్నపేట, జూన్ 4, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని వీరన్న నాయుడు కాలనీలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. వార్డు సభ్యులు నేతింటి మాధవి, సింహాచలం వివాహ వార్షికోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, జీవుల మనుగడకు మొక్కల ఆవశ్యకతను గుర్తించి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని నేతింటి సింహాచలం అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా బాధ్యతతో వాటిని సంరక్షించాలని, కాలనీ పరిసర ప్రాంతాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఈవో ద్రాక్షాయని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బురల్లి శంకర్, ఉపసర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు, ఈవో పల్లి ద్రాక్షాయిని, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు యోగా శిక్షణ కార్యక్రమం



**నరసన్నపేట, జూన్ 4, మేజర్‌న్యూస్:** 15వ రోజు యోగా ఆంధ్రా క్యాంపెనింగ్ కార్యక్రమంలో భాగంగా మండలస్థాయిలో ఉపాధ్యాయులకు యోగ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మాకి వలస ఆయుష్ వైద్యులు వి సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు, పేడాడ దాలినాయుడు పర్యవేక్షణలో నరసన్నపేట మండల తాహసిల్దార్ కార్యాలయంలో ప్రభుత్వ ప్రైవేటు, ఉపాధ్యాయులకు యోగ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. యోగ ఆవశ్యకతను వివరించి, మానసిక సమస్థితికి, సంపూర్ణ ఆత్మవిశ్వాసానికి, శాంతి, సామరస్యాలతో జీవనానికి యోగ ఉపయోగపడుతుందని, యోగాను ప్రతి ఒక్కరు దినచర్యలో భాగంగా అలవర్చుకోవాలని, తాహసిల్దార్ సత్యనారాయణ, ఆయుష్ వైద్యులు సీతామహాలక్ష్మి సూచించారు. ఈ యోగా శిక్షణ కార్యక్రమంలో నరసన్నపేట మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్లో ప్రతి ఎకరాకు సాగునీరు అందాల్సిందే

### - ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట, జూన్ 4, మేజర్‌న్యూస్:** ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో ప్రతి ఒక్క ఎకరాకు సాగునీరు అందించే దిశగా వంశధార అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఆదేశించారు. బుధవారం నరసన్నపేట మండలం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో వంశధార అధికారులు నీటి సంఘాల అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వంశధార కాలువలకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు ఉన్న వాటి మరమత్తుల సమస్యలపై వివరాలు తనకు తెలియజేసినట్లయితే సాధ్యమైనంత వరకు నిధులు సమకూర్చి వాటిని పూర్తిచేసే దిశగా చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోనియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన , నరసన్నపేట, పోలాకి,మేఘావరం వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ చైర్మన్లు శిమ్మ చంద్రశేఖర్ , మిరియాపల్లి వెంకటప్పలనాయుడు ,కొ రాడ నాగరాజు, వంశధార అధికారులు పోలాకి నరసన్నపేట నీటి సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## యోగా పోటీలకు విశేష స్పందన





**నక్కపల్లి, జూన్ 4, మేజర్‌న్యూస్:** యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పలు విభాలకు సంబంధించి నిర్వహించిన యోగా పోటీలు ఆద్యంతం అలరించాయి. ఎంపీడీవో డీ సీతారామరాజు, తహసీల్దార్ నర్సింహమూర్తి, వేంపాడు ఆయుష్ డాక్టర్ కె.రఘు పర్యవేక్షణ లో 19 నుంచి 35 సంవత్సరాలు, 35 సంవత్సరాలు పైబడిన వారికి యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం, సూర్య నమస్కారాలపై పోటీలు నిర్వహించారు. పిల్లలకు పెయింటింగ్, స్కిట్, యోగా సాంగ్ వంటి విభాగాల్లో పోటీలు నిర్వహించారు. మండల స్థాయి పోటీల్లో గెలుపొందిన వారు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనాల్సివుంటమందని ఎంపీడీవో చెప్పారు. నక్కపల్లి మండలం డీఎల్ పురం ఎంపీటీసీ సభ్యుడు కె.కనకరావు సైతం 57 ఏళ్ల వ యస్సులో యోగాంధ్ర పోటీల్లో పాల్గొని చక్కని ఆసనాలతో అధికారులను సంభ్రమాశ్చర్యానికి గురి చేశారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు దేవరసింగి రాంబాబు, ఈవోఆర్డీ శ్రీను, సెక్రటరీ నర్సింగరావు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన రాజేంద్రపాలెం రేషన్ డిపో



**కొయ్యూరు, జూన్ 4, మేజర్‌న్యూస్:** బుధవారం కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రేషన్ డెలివరీ విషయంలో పాత పద్ధతినే అవలంబిస్తూ అక్రమ రేషన్ బియ్యం అరికట్టాలని ఉద్దేశ్యంతో రేషన్ డిపోల ద్వారానే రేషన్ పంపిణీ చేయాలని నిర్ణయించిన సంగతి విధితమే. తద్వారా కొయ్యూరు మండలం రాజేంద్ర పాలెం గ్రామంలో (డిపో నెంబర్ 66 డీలర్ పప్పుల. భవాని ) డిప్యూటీ తాసిల్దార్ కుమారస్వామి చేతుల మీదుగా ప్రజలకు రేషన్ డిపో ద్వారా అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రాజేంద్రపాలెం సర్పంచ్ పీతా సింహాచలం, వైస్ ఎంపీపీ నూకాలమ్మ, జనసేన పార్టీ నుంచి గౌరవ అధ్యక్షుడు సాగిన.బుజ్జిబాబు, మహిళా మండల అధ్యక్షురాలు సెగ్గే. భావన సాయి జయంతి, మండల ప్రధాన కార్యదర్శి గూడెపు. శేషుబాబు తెలుగుదేశం పార్టీ పంచాయతీ అధ్యక్షుడు జి భాస్కరరావు, దిబ్బా సత్తిబాబు మొదలగు వారు పాల్గొన్నారు.

## మండల టీడీపి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏడాది సంబరాలు



**మునగపాక, జూన్ 4, మేజర్‌న్యూస్:** ఏడాది కూటమి పరిపాలన లో సంక్షేమంలోను అభివృద్ధి లోను దూసుకుపోతుంది,రాష్ట్ర దశ దిశను మార్చేందుకు ఇచ్చిన ఏకపక్ష తీర్పుకు ఏడాది పూర్తయిన సందర్భంగా నాటి విజయాన్ని గుర్తుచేసుకుంటూ ప్రజలకు శిరసు వంచి నమస్కారాలు, వచ్చే 4 ఏళ్లలో మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని మాట ఇస్తున్నాము. విధ్వంస పాలకులపై రాజీలేని పోరాటంతో కూటమి విజయానికి నాంది పలికిన తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల కార్యకర్తలకు, నాయకులకు అభినందనలు, ధన్యవాదాలు.ఈ సందర్భంగా మునగపాక మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏడాది కూటమి పరిపాలన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కర్రీ సాయికృష్ణ, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, మునగపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పెంటకోట విజయ్, కడియం అనురాధ , ఆడారి జానకి యూనిట్ ఇన్చార్జులు ఆడారి జగన్నాధ రావు, విల్లూరి నర్సింగరావు,మహేష్,, పరదేశి రావు మునగపాక గ్రామ పార్టీ అధ్యక్షుడు దాడి శివ, కాండ్రేగుల శంకర్, దాడి శ్రీను, మండలంలో గల అన్ని గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమానికి 87 వార్డ్ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు



**కూర్మన్నపాలెం, జూన్ 4 ,మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 87 వార్డు పరిధిలో గల కణితి గాంధీ బొమ్మ సెంటర్ నుంచి 87 వార్డు వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రమంతటా బుధవారం నిర్వహిస్తున్న వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గాజువాక వైఎస్ఆర్ సీపీ ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక తొలి శాసనసభ్యుడు వెంకటరామయ్య, వైఎస్ఆర్సిపి యూత్ వింగ్ అధ్యక్షులు




ఉరుకూటి చందు సీనియర్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 87వ వార్డు నుంచి భారీగా తరలి వెళ్లారు. ముఖ్య నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అధికారంలో రావడానికి143 అబద్ధపు హామీలు చెప్పి గద్దెక్కిన మోసగాడని, ప్రజలకు వెన్నుపోటు పొడిచి నిరం కుశ పాలన అందిస్తున్నాడని ధ్వజమెత్తారు. వేణుబాబు, ఇల్లపు రాము, దుగ్గపు దానప్పలు, మార్పు శేషు, బోండా గోవిందరాజులు, గుంట్ల శ్రీను, జొన్నకోటి విజయకుమార్, రాంబిల్లి రాజు,సిహెచ్ అంజయ్య, కృష్ణ మేస్త్రి, రమణయ్య, శివ, రెడ్డి బడ్డ తాత అధిక సంఖ్యలో మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గార్మెంట్స్ ఇండస్ట్రీస్ హబ్‌గా అనకాపల్లి



**అనకాపల్లి, జూన్ 4, మేజర్‌న్యూస్:** గార్మెంట్స్ ఇండస్ట్రీస్ హబ్‌గా అనకాపల్లి జిల్లా త్వరలో మారనుందని, అందుకు ఎన్డీఏ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని రాష్ట్ర సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల కార్పొరేషన్ ఛైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్ పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ గౌరీ గ్రంథాలయంలో టైలరింగ్, బ్యూటీషియన్, కంప్యూటర్, సాఫ్ట్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్క్, ఇంగ్లీష్, పని ప్రదేశ ప్రవర్తనలపై శిక్షణ పొందిన లబ్ధిదారులకు బుధవారం రాష్ట్ర సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల కార్పొరేషన్ ఛైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణలు సర్టిఫికేట్లును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తమ్మిరెడ్డి శివశంకర్ మాట్లాడుతూ విద్యతో పాటు ఏదో ఒక వృత్తి నైపుణ్యతపై దృష్టి సారించాలన్నారు. రాష్ట్రంలో నూతన పారిశ్రామిక విధానం వల్ల 2025 – 2026లో మహిళా పారిశ్రామికవేత్తల సంఖ్య పెరగనుందన్నారు. కొత్త పరిశ్రమల ఏర్పాటు, వ్యాపార ప్రణాళికలు, డిజిటల్ మార్కెటింగ్‌లపై సహకార సంఘాలు, రిటైర్డ్ సైనికులు, మహిళా సంఘాలతో కలిసి ఎంఎస్ఎంఇ ప్రత్యేక శిక్షణ ఇస్తుందన్నారు. ఆన్‌లైన్ మార్కెటింగ్ ప్లాట్‌ఫారాల సదుపాయాలు కల్పించనుందన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఇ పార్కును అభివృద్ధి చేయాలని ఈ ఏడాది 20 లక్షల ఉద్యోగాల సృష్టిని ఎన్డీఏ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.ఎంఎస్ఎంఇ పార్కుల్లో పర్యావరణ అనుకూల సాంకేతికతను ప్రోత్సహిస్తోందన్నారు. ఎంఎస్ఎంఇ ఉత్పత్తుల నాణ్యత ప్రమాణాలను కూడా పెంచుతోందన్నారు. ప్రతి ఒక్కరూ సాంకేతిక అభివృద్ధి సాధించాలన్నారు. శ్రీ గౌరీ గ్రంధాలయం 83 ఏళ్ల చరిత్రలో అనేక మందిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దడం అభినందనీయమని రాష్ట్ర సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల కార్పొరేషన్ ఛైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్ అన్నారు.

## కూటమి ప్రభుత్వం ఏడాది సంబరాలు



**మునగపాక, జూన్ 4, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం అయిన సందర్భంగా మునగపాక గ్రామంలో కూటమి ప్రభుత్వ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన్ ఇయర్ సెలబ్రేషన్స్ లో భాగంగా ఎన్టీఆర్ విగ్రహానికి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ సుందరపు విజయకుమార్ పూలమాల వేసి అనంతరం భారీ జనసంద్రం మధ్య ఎంతో ఉల్లాసవంతంగా అంగరంగ వైభవంగా ఏర్పాటు చేసిన సేవ గరిడి తప్పెడగుళ్ళు తీన్మార్ డ్రమ్స్ కోలాటం వివిధ సంస్కృత కార్యక్రమాలతో జనసేన టిడిపి బిజెపి కూటమి నాయకులు,. దొడ్డి శ్రీనివాసరావు. టెక్కలి పరశురాం. ఏవి. సత్యనారాయణ. మొల్లేటి సత్యనారాయణ. కాళ్ళ చంద్రమోహన్, మొల్లేటి ఆనంద్, ఎల్లపు సంతోష్, కోయిలాడ గంగాధర్,ఆడారి గణేష్. ఆడారి శ్రీకాంత్. వేగి కృష్ణ. సూరిశెట్టి అప్పలనాయుడు, కురు సరోజిని, రంగాల సరస్వతి. మల్ల కాలేశ్వరరావు,బద్దం సూర్యనారాయణ కార్యకర్తలు అభిమానులు ప్రజలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని అందరూ కలిసికట్టుగా ఊరేగింపుగా వెల్లి నందిగుడి వద్ద ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీలను తిలకించి పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు.

# మాల యువత అభ్యున్నతే లక్ష్యం

## చైర్మన్ పెదపూడి విజయ్ కుమార్



శ్రీకాకుళం, జూన్ 4 ,మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని మాల యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించి, వారి ఆర్థికాభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని రాష్ట్ర మాల వెల్ఫేర్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్ కుమార్ స్పష్టం చేశారు. బుధవారం శ్రీకాకుళం కలెక్టరేట్‌లో కమ్యూనిటీ స్టేక్‌హోల్డర్స్‌తో నిర్వహించిన పరస్పర కలయిక కార్యక్రమంలో ఆయన ఈ హామీ ఇచ్చారు. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం, చైర్మన్ మాట్లాడుతూ ఉపాధి అవకాశాలు, స్వయం ఉపాధి కోసం అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని యువతను కోరారు. జిల్లాల వారీగా సహజ, మానవ వనరులు, నైపుణ్యాలను గుర్తించి సమగ్ర యాక్షన్ ప్లాన్‌ను రూపొందిస్తున్నామని తెలిపారు. గత ఐదేళ్లుగా రుణాల రికవరీపై దృష్టి సారించలేదని, సరైన సమాచారం, అవగాహన లోపం వల్ల లబ్ధిదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించడానికి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అన్ని సామాజిక వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందని, మాల యువత భవిష్యత్తును తీర్చిదిద్దేలా కార్పొరేషన్ ప్రణాళికలు రూపొందించిందని విజయ్ కుమార్ వివరించారు. మార్కెట్ విశ్లేషణ (మార్కెట్ ఎనాలిసిస్) చేసి, తగిన రంగాల్లో యూనిట్లు ఏర్పాటు చేయడానికి సూచనలు స్వీకరిస్తున్నామని, కూటమి ప్రభుత్వం కార్పొరేషన్‌లను మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎస్సీ కార్పొరేషన్ నిధులు దారి మళ్లాయని, రుణాల కోసం ఎదురుచూస్తున్న యువతకు గత వైభవాన్ని తిరిగి తీసుకురావడానికి కృషి చేస్తానని చైర్మన్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న పలువురు మాల కార్పొరేషన్ డైరెక్టర్లు, సభ్యులు శ్రీకాకుళం జిల్లా వెనుకబాటుతనాన్ని ప్రస్తావించారు. జిల్లాలో మాలలు, మాల అనుబంధ కులాల జనాభా సుమారు 70 శాతం ఉందని గుర్తు చేస్తూ, యువతకు ఉపాధి కల్పించాలంటే యూనిట్ వర్గీకరణ తప్పనిసరి అని సూచించారు. గతంలో ఇచ్చిన రుణాల రద్దు, హాస్టళ్ల మూసివేత వల్ల యువత ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. పథకాలపై విస్తృత ప్రచారం అవసరమని, అర్హులైన లబ్ధిదారులకు సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా, భూములు కోల్పోయిన మాలలకు భూములు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గడ్డెమ్మ, పలువురు అధికారులు, కార్పొరేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు కోరాడ వీధిలో ఎమ్మెల్యే బేబినాయన చేతులు మీదుగా మొక్కలు నాటడం

బొబ్బిలి, జూన్ 04, మేజర్ న్యూస్: ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మన ఎమ్మెల్యే బేబినాయన ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని గ్రీన్ బెల్ట్ అధ్యక్షులు ఎస్ వి రమణమూర్తి తెలిపారు.కావున మన గ్రీన్ బెల్ట్ సభ్యులు, అభిమానులు అందరూ కార్యక్రమా నికి హాజరు కావలసింది గా కోరారు. ఈ కార్యక్రమం గు ఉదయం గం 8.30కు కోరాడవీధి జంక్షన్ దగ్గర లో ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆర్.శరత్, మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి పాల్గొంటారని మూర్తి చెప్పారు.

# కూటమి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్పాలి

## - చింతాడ రవికుమార్




ఆమదాలవలస, జూన్ 4, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, కూటమి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని వైకాపా నియోజకవర్గ ఇన్చార్జ్ చింతాడ రవికుమార్ అన్నారు. కూటమి ప్రభుత్వ పాలనపై వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. ఆమదాలవలస పార్టీ కార్యాలయం నుంచి నేరుగా ర్యాలీగా తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా చింతాడ రవికుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 147 హామీలతో పాటు సూపర్ సిక్స్ అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. మోసపూరిత హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. సూపర్ సిక్స్ అంటూ ప్రజలతో ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన ఒక్క హామీ అమలు చేయబడలేదని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయకుండా పేదల జీవితాలతో ఆటలాడుకుంటున్న ఈ కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపా విజయం తథ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బోడేపల్లి రమేష్ కుమార్, దుంపల శ్యామలరావు, గురుగుబెల్లి శ్రీనివాసరావు, అప్పలనాయుడు, బొడ్డేపల్లి పద్మజ, నియోజవర్గం ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, వైయస్సార్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేసిన సేవలే సంతృప్తి నిస్తాయి



పలాస, జూన్ 4, మేజర్‌న్యూస్: ఉద్యోగులు తమ పదవీ కాలంలో ప్రజలకు అందించిన సేవలే చిరకాలం సంతృప్తి నిస్తాయని పలువురు వక్తలు అన్నారు. సాసుమాన రామినాయుడు ఇటీవల పదవివిరమణ చేయడంతో పలాస మండలం గరుడఖండి గ్రామంలో గ్రామపెద్దలు ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించి సాసుమాన రామినాయుడు దంపతులకు గ్రామపెద్దలు సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సాసుమాన రామినాయుడు తన పదవి కాలంలో ఉద్యోగ పరంగా, వ్యక్తిగతంగా ఎంతో మందికి ఎన్నో సేవలు అందించారని నాడు ఆయన చేసిన సేవలే నేడు ఆయనకు ఇంతటి గుర్తింపును తెచ్చిపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సాసుమాన రామారావు, సాసుమాన విద్యాసాగర్, సాసుమాన చంద్రమౌళి, సాసుమాన వేణుగోపాలరావు, సాసుమాన జోగారావు, ఉప్పాడ రమేష్, వెంకటాచలం, దుంపల సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ప్రజలకు సుపరిపాలన



ఆమదాలవలస, జూన్ 4, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ఏర్పడి ప్రజలకు సుపరిపాలన అందించి ఏడాది అయ్యిందని ఇది కూటమి ప్రభుత్వానికి విజయం అని జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్‌రావు అన్నారు. బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మహిళలతో భారీ స్థాయిలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రావు మాట్లాడుతూ సంవత్సరం కాలములో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథములో నడిపించడానికి కృషి చేస్తున్నారని అన్నారు. సంక్రాంతిబిదీపావళి కలబోసిన వేడుకని అన్నారు. ఏపీలో అరాచక పాలన సాగించిన వైసీపీ పార్టీని రాష్ట్ర ప్రజల తరిమివేసి ఏడాది పూర్తయిందని అన్నారు. అనంతరం ముగ్గుల పోటీలు పాల్గొన్నా చిన్నారులకు, మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఇంచార్జ్ పేడాడ సూరపనాయుడు, జిల్లా కార్యదర్శి కోరుకొండ మల్లేశ్వరరావు, సరుబుజ్జిలి మండల పార్టీ అధ్యక్షులు పైడి మురళీమోహన్‌రావు, జనసైనికులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టెక్కలిలో వైసీపీ భారీ నిరసన ర్యాలీ




టెక్కలి, జూన్ 4, మేజర్‌న్యూస్: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు వైఎస్ఆర్సీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన నిరసన ర్యాలీతో టెక్కలి దద్దరిల్లింది. బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ హామీలకు తిలోదకాలిచ్చి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నందుకు నిరసనగా చేపట్టిన ఈ వెన్నుపోటు నిరసన ర్యాలీ వైయస్సార్ జంక్షన్ నుంచి అంబేద్కర్ జంక్షన్ మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు కొనసాగింది. టెక్కలి నియోజకవర్గం లోని నాలుగు మండలాలకు చెందిన వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు ప్రజలు భారీ ఎత్తున కార్యక్రమానికి హాజరవడంతో ప్రజా వ్యతిరేక విధానాల నినాదాలతో హోరెత్తింది. సందర్భంగా కూటమి ప్రభుత్వ అరాచక విధానాలు అరికట్టాలని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ ఆర్డిఓ కు ,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి వినతిపత్రం అందజేశారు. ముందుగా రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వైఎస్ఆర్ పి టెక్కలి నియోజకవర్గం ఇంచార్జ్ పేరాడ తిలక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ సమన్వయకర్త తమ్మినేని సీతారాం. టెక్కలి,నందిగాం,సంతబొమ్మాళి,కోటబొమ్మాళి మండలాలకు చెందిన ఎంపీపీలు, జడ్పీటీసీలు, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు, సీనియర్ నాయకులు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వెన్ను పోటు రాజకీయాలు జగన్ రెడ్డి కే చెల్లు

**పిపిసిఎస్ మాజీ అధ్యక్షుడు దువ్వాడ హేంబాబు చౌదరి**



పలాస, జూన్ 4, మేజర్‌న్యూస్: మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు కు మించిన వెన్నుపోటు దారులు ఈ రాష్ట్రంలో ఎవరూ లేరని పలాస నియోజకవర్గం వజ్రపుకొత్తూరు మండలం పిపిసిఎస్ మాజీ అధ్యక్షుడు, క్లస్టర్ కన్వీనర్ దువ్వాడ హేంబాబు చౌదరి అన్నారు. ఈ సందర్భంగా ఆయన చిన్నవంకలో విలేఖరులతో మాట్లాడుతూ జగన్ అనే వ్యక్తి ఒక్క ఛాన్స్ ఇవ్వండి అని ప్రజలను మభ్యపెట్టి రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేసాడని,లక్షల కోట్లు దోచుకొని రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడిచాడని,తన దండుపాళ్యం బ్యాచ్ తో రాష్ట్రములో ఇసుక, లిక్కర్, గంజాయ్ వ్యాపారం చేయించి రాష్ట్ర ప్రజల ఆర్థిక భవిష్యత్తు అఘాదంలో పడేసి అందరినీ వెన్నుపోటు పొడిచారని అన్నారు. అలాగే యదా రాజా తదా మంత్రి అన్న చందంగా ఇక్కడ పలాస ప్రజలను మాజీ మంత్రి అప్పలరాజు పొడిచిన వెన్నుపోటు ఇక్కడ ప్రజలు ఇంకా మరువలేదని అయినా సరే అప్పలరాజు కు సిగ్గు లేకుండా ఇలా రోడ్లపైకి వచ్చి ర్యాలీలు చెయ్యడం పలాస ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు, స్థానికంగా ఉన్న కొండలను కొల్లగొట్టి పలాస పర్యావరణానికి వెన్నుపోటు పొడిచారని అలాగే ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తులు కబ్జాలు చేయించి స్థానిక ప్రజలను వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు.స్థానిక రైతులకు సాగునీరు ను అందిస్తానని ఓట్లు వేయించుకొని మంత్రి అయ్యాక ఆ విషయాన్ని గాలికి వదిలేసి ఇక్కడి రైతులను వెన్నుపోటు పొడిచాడు ఈ అప్పలరాజు. ఇంకా చెప్పాలి అంటే నమ్ముకున్న నాయకులనే వెన్నుపోటు పొడిచిన చరిత్ర అతనిది అని హేంబాబు చౌదరి ఘాటుగా విమర్శించారు.అక్కడ జగన్ తల్లికి చెల్లికి వెన్నుపోటు పొడిస్తే ఇక్కడ అప్పలరాజు సొంత నాయకులకి కార్యకర్తలకు వెన్నుపోటు పొడిచాడు అని అప్పలరాజు తన సొంత గ్రామానికి అభివృద్ధి చేస్తానని ఓట్లు వేయించుకొని గ్రామానికి ఒక్క రోడ్డు కూడా వెయ్యకుండా సొంత గ్రామానికే వెన్నుపోటు పొడిచిన ఈ వ్యక్తి ఇలా ర్యాలీలు చేసి ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుమాలిన పని అని తెలిపారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఒక్క సంవత్సరంలోనే పలాస నియోజకవర్గం శాసన సభ్యురాలు గౌతు శిరీష 518 కోట్ల నిధులతో పలాస నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశలో నడిపించారని తెలిపారు.ఒకవైపు అనలుగురితో దోచుకుంటూ మరోవైపు భార్య,అన్న దమ్ములతో అవినీతిని నడిపించిన అప్పలరాజు ఎటువంటి మచ్చ లేని గౌతు కుటుంబాన్ని, ఎమ్మెల్యే భర్తను అల్లుడు టాక్స్ అని విమర్శించడం విడ్డూరంగా ఉంది అని హాస్యాస్పదించారు.

## వెన్నుపోటు దినం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

**- వైకాపా మండల పార్టీ అధ్యక్షుడు హేమసుందరరాజు**

కోటబొమ్మాళి, జూన్ 4, మేజర్‌న్యూస్: వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి పిలుపు మేరకు టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్‌తో కలిసి బుధవారం నిర్వహించిన వెన్నుపోటు దినంలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతీ ఒక్క వైఎస్సార్‌సీపీ శ్రేణులకు, అభిమానులకు మండల పార్టీ అధ్యక్షుడు సంపతిరావు హేమసుందరరాజు ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు. బుధవారం సాయంత్రం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రజలకు అబద్ధపు హామీలు ఇచ్చి ముఖ్యమంత్రి అయిన చంద్రబాబునాయుడు ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచాడని, జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు చంద్రబాబు ఇచ్చిన హామీలకు మోసపోయిన ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేశారని వారికి ప్రత్యేక ధన్యవాదాలని ఆయన తెలిపారు. వైకాపా పార్టీ ఎప్పుడు ప్రజాసమస్యలు పై పోరాడుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.



# వెన్నుపోటు దినోత్సవం కార్యక్రమం

**ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే**



అచ్యుతాపురం, జూన్ 4, మేజర్‌న్యూస్: అధికార కూటమి ప్రభుత్వం జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు మరియు సూపర్ సిక్స్ అమలు చేయకుండా ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీలకు వెన్నుపోటు పొడుస్తూ రెడ్బుక్ రాజ్యాంగంతో ప్రభుత్వ అధికారులపై, ప్రశ్నించిన వారిపై, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పైన అక్రమ కేసులు పెడుతూ అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ పరిపాలన చేస్తున్న ఈ ప్రభుత్వం నేటికీ సంవత్సర కాలం పూర్తయినందున ప్రజల పక్షాన పోరాటం చేయుటకై వెన్నుపోటు దినోత్సవంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎలమంచి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మరియు ప్రస్తుత నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ యు.వి రమణమూర్తి రాజు (కన్నబాబు) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఎలమంచిలి పట్టణమందు భారీ ఎత్తున కార్యకర్తలు నాయకులు ప్రజలులతో కలసి ర్యాలీగా వెళ్లి ఎలమంచిలి ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేయడమైనది ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# మా భూమి మాకు ఇప్పించండి



అచ్యుతాపురం, జూన్ 4, మేజర్‌న్యూస్:ం కొండకర్ల పంచాయతీలో అప్పట్లోఎమ్.ఆర్.ఓ బాగోతానికి లబో దిబో మన్న బాధితులు. వివరాల్లోకి వెళితే కొండకర్ల పంచాయతీలో సర్వే నెంబర్ 172లో గల తన స్థలాన్ని హరిపాలెం కి చెందిన కాంగ్రేగుల నాగేశ్వరరావు కబ్జా చేసి అక్రమ నిర్మాణం చేపడుతున్నారని మీడియా ముందు వాపోయిన స్థలం యాజమానులు దాడి వెంకట్రావు, దాడి జగదీష్, దాడి సూరిబాబు. ఈ సందర్భంగా స్థలం యాజమానులు మాట్లాడుతూ సర్వేనెంబర్ 172లో గల మా స్థలాన్ని 1981లో కొండకర్ల వాస్తవ్యులు సూర్యనారాయణమూర్తి భరద్వాజ్ గారు అనే వారి దగ్గర నుంచి కొనుగోలు చేసుకున్నామని అప్పటినుంచి ఇప్పటివరకు మేము సాగులో ఉన్నామని అయితే ఈమధ్య ఈ స్థలం మాది అని కాంగ్రేగుల నాగేశ్వరరావు కబ్జా చేసి అక్రమ నిర్మాణం చేపడుతున్నారని అతని దగ్గర కూడా డాక్యుమెంట్స్ ఉన్నాయని తను చెబుతున్నాడని అయితే చూపించమంటే చూపించడం లేదని తెలిపారు. అలాగే మేము చాలా సందర్భాల్లో ఈ విషయాన్ని ఎమ్మార్వో కి పోలీస్ స్టేషన్ కి ఎమ్మెల్యే ఆఫీస్ కి చెప్పడం జరిగిందని అయితే వారంతా కూడా ఈ సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు కానీ ఇప్పటివరకు పరిష్కరించలేదని తెలిపారు. మేము స్పందనలో కూడా కంప్లైంట్ చేయడం జరిగిందని, వారి పిలిపించి మా డాక్యుమెంట్స్ అన్నీ వెరిఫై చేశారని మరల మమ్మల్ని పిలుస్తారని చెప్పారని కానీ అప్పటినుంచి ఇప్పటివరకు మమ్మల్ని పిలవలేదని తెలిపారు. అలాగే ఎమ్మార్వో సదరు వ్యక్తితో ఎలాంటి లాలూచి పడ్డాడో తెలీదు గానీ మేము ఎన్ని సార్లు చెప్పిన సర్వే చేయలేదని తెలిపారు. ఎమ్మార్వో ధైర్యంతోనే మా స్థలానికి కబ్జా చేశారని మా ఆస్తిని వేరొక వ్యక్తి వచ్చి దోచుకోవడం జరుగుతుందని అయితే ఈ భూమి గురించి కొండకర్ల, హరిపాలెం లో ఎవరినైనా అడిగితే ఈ భూమి అక్కదారులు ఎవరని వారే చెబుతారని తెలిపారు.ఈ విషయం పై మాకు ఎటువంటి న్యాయం జరగలేదని వాపోయారు. అయితే వారం పది రోజుల్లో మాకు న్యాయం జరగకపోతే మా కుటుంబంతో మేము ఎంతవరకు వెళ్లడానికి అయినా సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# చిత్రలేఖనం పోటీల్లో నవ్య శ్రీ ప్రథమ స్థానం



కోటబొమ్మాళి, జూన్ 4, మేజర్‌న్యూస్: ప్రపంచ పర్యావరణ దినోత్సవం - 2025 పురస్కరించుకొని ఏపీ కాలుష్య నియంత్రణ మండలి (పర్యావరణ శాఖ) ఆధ్వర్యంలో మే31న శ్రీకాకుళంలో నిర్వహించిన పాఠశాల స్థాయి విద్యార్థుల చిత్రలేఖనం పోటీల్లో స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలకు చెందిన విద్యార్థిని నందిగాం నవ్య శ్రీ ప్రథమ స్థానం సాధించింది. ఈమెకు జిల్లా కేంద్రం శ్రీకాకుళం లో గురువారం జరగబోయే ప్రత్యేక సభలో బహుమతి ప్రదానం చేయనున్నారు. బహుమతి సాధించిన విద్యర్థిని, చిత్రలేఖనం ఉపాధ్యాయులు జి.పాపారావుని ప్రధానోపాధ్యాయులు డి. గోవిందరావు, ఇతర ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**- విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కూన రవికుమార్**




ఆమదాలవలస రూరల్, జూన్ 4, మేజర్‌న్యూస్: రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మండలం దూసిపేట రైతు సేవ కేంద్రం పరిధిలో బుధవారం వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించి రైతులకు సబ్సిడీపై విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతన్నలు సాగులో కొత్త విధానాల అవలంబించి, అధిక దిగిబడులు సాధించాలని సూచించారు. వ్యవసాయ శాఖ సూచనల మేరకు ఎరువులు, పురుగుల మందులను పంటలకు వినియోగించాలని అన్నారు. ఆధునిక వ్యవసాయ సాగు వైపు రైతుల దృష్టి సారించాలన్నారు. యాంత్రికరణకు ప్రభుత్వం సబ్సిడీ అందజేస్తుందని వాటిని పొందాలని సూచించారు. వ్యవసాయంలో డ్రోన్ల వాడకాన్ని, డ్రోన్ వినియోగం ద్వారా రైతులకు కలిగే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, నారాయణపురం ఆనకట్ట చైర్మన్ ససపల ధిల్లీశ్వరరావు, సర్పంచ్ ప్రతినిధి చిగురుపల్లి దశరథ, మాజీ ఎంపీటీసీ తమ్మినేని అప్పలనాయుడు, నీటి సంఘం అధ్యక్షులు హనుమంతు బాలకృష్ణ, వ్యవసాయ శాఖ ఏడిఏ బగ్గు రజిని, ఏవో మెట్ట మోహనరావు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# కొబ్బరి చెట్టుపై నుంచి జారిపడి యువకుడు మృతి



అచ్యుతాపురం, జూన్ 4, మేజర్‌న్యూస్: మండలంలో జొంగులూరు గ్రామానికి చెందిన కొల్లి రాజు 35 మంగళవారం సాయంత్రం కొబ్బరి చెట్టు ఎక్కి జారిపడి చెందాడు అచ్యుతాపురం ఇందిరమ్మ కాలనీలో తన అత్తవారింటికి వచ్చి మంగళవారం సాయంత్రం కొబ్బరికాయలు తీయడానికి చెట్టు ఎక్కి ఒకేసారిగా జారిపడి తీవ్రంగా గాయాలు అయ్యాడు. దీనితో తన అత్తమామలో అనకాపల్లి హాస్పిటల్ కి తీసుకెళ్తుండగా మార్గం మధ్యలోనే మృతి చెందాడు అని తమ కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య కుమార్తె ఉన్నట్టుగా తెలిపారు ఈ సంఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సుపరిపాలనకు ఏడాది పండుగ

### 8వ వార్డులో ముగ్గుల పోటీలు నిర్వహించిన జనసేన

**నర్సీపట్నం, జూన్ 4, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు కూటమి సుపరిపాలనకు ఏడాది పూర్తయిన సందర్భంగా నర్సీపట్నంలో బుధవారం ఏడాది పండుగ చేసుకుందాం కార్యక్రమం



నిర్వహించారు. ఇందులో భాగంగా నర్సీపట్నం మున్సిపాలిటీ 8వ వార్డు రామారావుపేటలో వార్డు జనసేన పార్టీ ఇన్చార్జ్ పంచాడ హరినాథ్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర మాట్లాడుతూ, ఈ రోజుతో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్న శుభసందర్భంలో ఒక పండుగ వాతావరణాన్ని తలపించేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక చెప్పిన విధంగానే పెంచిన పింఛన్లు ఇవ్వడం జరుగుతుందని, అన్నా క్యాంటీన్లు ప్రారంభించడం జరిగిందని, గ్రామీణ ప్రాంతాలలో సిమెంట్ రోడ్లు పూర్తయ్యాయని చెప్పారు. ఈ నెలలోనే తల్లికి వందనం కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, తరువాత అన్నదాత సుఖీభవ కార్యక్రమం కూడా చేపట్టబోతున్నామని మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ప్రతి కార్యక్రమం చేసి చూపెడతామన్నారు. అనంతరం ముగ్గుల పోటీలో పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ విశాఖ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు ఊడి చక్రవర్తి, మీసాల సత్యనారాయణ, బగ్గు మోహన్, గోగు దుర్గాప్రసాద్, ముత్యాల నర్సింగ్, దేశెట్టి సూరిభూమి, ప్రగడ ప్రవీణ్, జనసేన గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, నాయకులు ముత్యాల మోహన్ పరవాడ మోహన్, పందు, గాలి రమణ, కొత్తకోట రామశేఖర్, సింగంపల్లి సూరిబాబు, అజ్జు కొండలరావు, దుర్గాప్రసాద్, అల్లాడ సురేష్, మామిడి నాగమణి, పోలుపర్తి శ్రీనివాసరావు, యర్రంశెట్టి పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## పండగలా డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం



**భీమునిపట్నం, జూన్ 4, మేజర్‌న్యూస్:** భీమునిపట్నం మండలంలోని జరిగిన వంటల పోటీలలో ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల శ్రీ డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం నిర్వాహకులు పాల్గొన్నారు. మండల విద్యాశాఖాధికారులు 1%ట% 2 ఎం.శివరాణి, ఏ.జయప్రదల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగినది. పాఠశాలలో అమలుపరుస్తున్న శ్రీ డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పై చక్కని వంట కార్యక్రమం నిర్వహించి బహుమతులు అందజేశారు. జీరుపేట (అమనామ్), యాత కుమ్మరిపాలెం, కృష్ణంరాజుపేట, వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్నారు. కన్సోలేషన్ బహుమతులు మున్సిపల్ ఎలిమెంటరీ ప్రాథమిక పాఠశాల (భీమిలి), శ్రీ పొట్టి శ్రీరాములు ఉన్నత పాఠశాల (భీమిలి) అందుకున్నారు. న్యాయ నిర్ణీతలుగా ఎం.రమాదేవి, రెడ్డిపల్లి అప్పలరాజు, ఇందుమతి, ప్రసన్నకుమారి, జీరు లక్ష్మి, సంఘమిత్ర లు ఉన్నారు. న్యాయనిర్ణీతలకు కూడా మండల విద్యాశాఖాధికారులు బహుమతులు అందజేశారు. ఇంత చక్కని కార్యక్రమం నిర్వహించడంలో సహకరించిన అక్షయపాత్ర కు, ప్రతి పాఠశాలకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

## కూటమి ప్రభుత్వం రాష్ట్రం అభివృద్ధి చేస్తున్నందుకా వెన్నుపోటు దినం?




**నర్సీపట్నం, జూన్ 4, మేజర్‌న్యూస్:** వైసిపి పార్టీ వెన్నుపోటు దినముగా ర్యాలీలు చేయడం ఎందుకని. రాష్ట్రంలో రాక్షస పాలనకు విముక్తి కలిగించిన రోజని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు . స్పీకర్ అయ్యన్నపాత్రుడు నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కరక సత్యనారాయణ. గవిరెడ్డి రమణ. దనిమిరెడ్డి మధు. కొరుప్రోలు శ్రీను మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ప్రజలకు పొడిచిన వెన్నుపోటును గుర్తు చేశారు. మద్యనిషేధమంటూ ప్రజలను మోసం చేశారని. నిరుద్యోగులను నిండా ముంచారని ఒక్క రోడ్డు కూడా గుంతలు పూర్చలేకపోయారని. తాండవ ప్రాజెక్టును అభివృద్ధి చేయలేకపోయారని. విమర్శించారు . నర్సీపట్నం నియోజకవర్గాన్ని ఒక్క సంవత్సరంలోనే సుమారు 100 కోట్ల రూపాయలతో అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్న అయ్యన్న పాత్రుడు సత్తా ఏంటో చూపించారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి ఊపందుకుందని చెప్పారు. వైసీపీ హయంలో ఏపీ గుంతలకు కేరాఫ్ అడ్రస్ గా ఉండేదని, కూటమి హయంలో 50 వేల గుంతలు పూడ్చామని, వేల కిలోమీటర్ల పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, మున్సిపల్ రోడ్లు వేశామని డ్రైనేజీలు. కల్వర్టులు. విద్యుత్తు వెలుగులు నింపారని తెలిపారు. "వైసీపీ స్మశానంగా మార్చిన అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చి దిద్దుతున్నందుకా? ఆంధ్రుల జీవనాడి పోలవరాన్ని పట్టాలెక్కించినందుకా? దేనికి వెన్నుపోటు దినం గా పిలుపిచ్చారని" టిడిపి నాయకులు వైసీపీ నాయకులను నిలదీశారు. అధికారం చేపట్టిన రోజునే 16,347 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్.. అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ.. ల్యాండ్ టైటలింగ్ యాక్టు రద్దు.. రూ.3 వేల పెన్షన్ రూ.4 వేలకు పెంపు.. దస్త్రాలపై ముఖ్యమంత్రి సంతకాలు చేశారని గుర్తు చేశారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ మొదలైందని, మహిళలకు ఉచిత బస్సును ఆగస్టు 15. నుంచి ప్రారంభిస్తామన్నారు. ఈనెల 12 నుంచి తల్లికివందనం.. రైతులకు ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం దసలవారీగా అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉందని. సంపద సృష్టించి దశలవారీగా అభివృద్ధికి శ్రీకారం చుడుతుందని టిడిపి నాయకులు తెలిపారు. రాక్షస పాలనకు చమర గీతం పాడి ప్రజలకు విముక్తి దినం వచ్చిన రోజును కూటమి ప్రభుత్వం పండగలగా నిర్వహిస్తుందని టిడిపి నాయకులు తెలిపారు .ఈ కార్యక్రమంలో రావాడ నాయుడు. నాగేంద్ర రాజు. చింటూ. అప్పలరాజు కౌన్సిలర్లు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## గోడ పత్రికల ఆవిష్కరణ



**ఉక్కు నగరం, జూన్ 4 ,మేజర్‌న్యూస్:** తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య చిత్ర నిర్మాణానికి సంబంధించిన గోడ పత్రికలను ఉక్కు నగరం లోని " సీ " భవన్ లో చిత్ర దర్శకుడు ఎం .సేనాపతి ,చిత్ర యూనిట్ సభ్యులు ఆవిష్కరించారు . అనంతరం చిత్రం దర్శకుడు సేనాపతి మాట్లాడుతూ వెట్టి చాకిరీ కి వ్యతిరేకంగా ,భూస్వామ్య ,పెట్టుబడి దారుల అకృత్యాలకు ఎదురొడ్డి ప్రాణాలర్పించిన పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య చరిత్ర ఆధారంగా ఈ చిత్ర నిర్మాణాన్ని చేపట్టామని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో చిత్ర సహ నిర్మాతలు ఉండవల్లి శ్రీనివాస రావు, మాధవ రావు ,చిన బాబు, షేక్ అబ్దుల్ రెహమాన్, తక్కళ్ళ పల్లి విజయ్ కుమార్, ఎం.. అచ్చయ్య మద్ది అప్పల రెడ్డి బాణోత్ శ్రీను ,నాగరాజు, ఉక్కు తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఎన్. కుమార స్వామి, జి.ఆనంద్ , వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు జి.మల్లేశం,కోశాధి కారి ఎన్.నర్సింగరావు పాల్గొన్నారు

## కల్లబొల్లి మాటలతో అధికారంలోకి కూటమి ప్రభుత్వం: బొత్స





**చీపురుపల్లి జూన్ 4 మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ఇచ్చిన హామీలను అమలు చెయ్యకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని శాసన మండలి ప్రతిపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ విమర్శించారు. వైసీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వెన్నుపోటుదినం కార్యక్రమం బుధవారం పట్టణంలోని మూడురోడ్ల కూడలి వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమం చీపురుపల్లి పట్టణంలో కొత్త పెట్రోల్ బంక్ నుండి మూడు రోడ్ల జంక్షన్ వరకు భారీ ర్యాలీతో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బొత్స సత్యనారాయణ, రాష్ట్ర వైసీపీ పీఏసీ సభ్యులు, మాజీ పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ బహిరంగ సభలో ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చెయ్యకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తుందని ఆయన దుయ్యబట్టారు. కల్లబొల్లి మాటలు చెప్పి కూటమి అధికారంలోకి వచ్చిందన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి నియోజకవర్గం నాలుగు మండలాల వైసీపీ నాయకులు సూర్యనారాయణ రాజు, ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మీసాల వరహాల నాయుడు, బెల్లానవంశీ, రమణరాజు, తాడ్డి వేణు, కోట్ల వెంకటరావు, బూర్లే నరేష్, మీసాల విశ్వేశ్వరావు, వాకాడ శ్రీను, కొనిసి కృష్ణంనాయుడు, సీర అప్పలనాయుడు, పొట్నూరు సన్యాసి నాయుడు, బెల్లాన బంగారి నాయుడు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం తహశీల్దార్ ఎన్ రాజారావు కి వినతి పత్రం అందజేశారు.

## వేదికపైన మాట్లాడుతూ కుప్పకూలిన మాజీ మంత్రి బొత్స



**చీపురుపల్లి జూన్ 4 మేజర్ న్యూస్:** చీపురుపల్లి పట్టణ ప్రధాన రహదారిపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైయస్సార్ పార్టీ చేపట్టిన వెన్నుపోటు కార్యక్రమంలో మాట్లాడుతుండగా రాష్ట్ర శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ స్పృహ తప్పి కుప్పకూలారు. దీంతో అక్కడున్న మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, వలి రెడ్డి శ్రీనివాస నాయుడు, ఇప్పిలి అనంతం మీసాలు వరహాల నాయుడుల తో పాటు అక్కడ ఉన్న వారు బొత్స సత్యనారాయణను హుటాహుటిన కారులోకి ఎక్కించి ఆసుపత్రికి తరలించారు. కాగా అంతకుముందు స్థానిక కొత్త పెట్రోల్ బంక్ నుండి సుమారు కిలోమీటరు మేర మండుటెండలో జరిగిన ర్యాలీలో ఆయన కాలినడకన మూడు రోడ్లు జంక్షన్ వరకు నిర్వహించిన పాదయాత్రలో పాల్గొన్నారు. అక్కడ ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మాట్లాడుతుండగా ఒక్కసారిగా బొత్స సత్యనారాయణ కుప్పకూలిపోయారు. బొత్స సత్యనారాయణ కోలుకున్న అనంతరం గరివిడి పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు, అభిమానులతో మాట్లాడారు.

## ప్రభుత్వ ఆక్రమణ స్థలాలను ఖాళీ చేయాలి

**చింతపల్లి తహసీల్దార్ రామకృష్ణ**



**చింతపల్లి, జూన్ 4, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన చింతపల్లిలో మెయిన్ రోడ్డుకు ఇరువైపుల ఆనుకొని ఉన్న రహదారులు భవనముల శాఖకు చెందిన ప్రభుత్వ స్థలమును ఖాళీ చేయాలని చింతపల్లి తహసీల్దార్ రామకృష్ణ అన్నారు. ఇటీవల స్థానిక హనుమాన్ జంక్షన్ సమీపంలో ని రహదారులు భవనముల శాఖకు (ఆర్ అండ్ బి) చెందిన స్థలం లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను తొలగించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ప్రజాప్రతినిధులు, దుకాణ సముదాయ యజమానులు అభ్యర్థన మేరకు స్వచ్ఛందంగా తొలగించుకునేందుకు కొంత సమయం ఇవ్వాలని గడువు కోరడంతో ,ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు కొంత సమయం ఇచ్చేందుకు అంగీకరించారు. ఈ సందర్భం గా మంగళవారం సాయంత్రం చింతపల్లి గ్రామంలోని మెయిన్ రోడ్ లోని రహదారు లు భవనముల (ఆర్ అండ్ బి) శాఖ కు చెందిన ప్రభుత్వ స్థలాలను ఆయన పరిశీలించా రు. స్థానిక హనుమన్ జంక్షన్ నుంచి డిగ్రీ కళాశాల వరకు మెయిన్ రోడ్డు ఇరువైపులా ఉన్న ప్రభుత్వ స్థలాలను పరిశీలించి, వెంటనే ఖాళీ చేయాలని ఆయన దుకాణ సముదాయ యజ మానులను ఆదేశించారు.లేనిచో ప్రభుత్వ మే ఆక్రమణలను తొలగించే చర్యలు తీసుకుంటుందన్నా రు.ఈ క్రమంలో స్థానిక సంత బయలు లో మెయిన్ రోడ్డుకు ఆనుకొని, ఇరువైపు లా ఉన్న ఆర్ అండ్ బి స్థలములలో ఉన్న అక్రమ నిర్మాణాల ప్రాంతాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మ్యాప్ ను పరిశీలించారు అక్రమ నిర్మాణాల స్థలాలలో మార్కింగ్ పనులను వేగవం తం చేయాలని సిబ్బంది ని ఆదేశించారు.కాగా ప్రభుత్వ స్థలాల్లో రెవెన్యూ సిబ్బంది మార్కింగ్ వేసిన అక్రమ నిర్మాణాలను/ప్రభుత్వ స్థలమును ఖాళీ చేయాలని ఆయన సూచించారు.. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, స్థానిక వర్తక సంఘం ప్రధాన కార్యదర్శి పెదిరెడ్ల బేతాళుడు, జిసిసి ఉద్యోగుల సంఘం నాయకుడు దురియా హేమంత్ కుమార్, హెచ్. డబ్ల్యూ .ఓ ,.పసుపులేటి వినాయకరావు, గ్రామస్తులు వర్తక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## నిరుపేదలకు ఉచితంగా కుట్టుమిషన్లు

**అచ్చుతాపురం, జూన్ 4, మేజర్‌న్యూస్:** రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ నిరుపేద మహిళలకు జీవీఎంసీ సహకారంతో ఉచితంగా కుట్టు మిషన్లు అందజేస్తామన్నారు. ఉపాధి కోసం కాకుండా ఉపాధి కల్పించే స్థాయికి మహిళలు ఎదగాలని అందుకు కొత్తగా పరిశ్రమల ఏర్పాటుకు ఎన్డీఏ ప్రభుత్వం సబ్సిడీ రుణాలు, ప్రోత్సాహకాలు అందజేయనుందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం మహిళలను పారిశ్రామికవేత్తలుగా, వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడానికి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, మెప్మా, యుసిడిల ద్వారా నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ గౌరీ గ్రంథాలయ కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ మాట్లాడుతూ ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్) ద్వారా వ్యక్తిగత ఆర్థిక పురోగతి సాధించడం కోసం త్వరలో శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నామని తెలిపారు. శ్రీగౌరీ గ్రంథాలయంలో నిరంతరం వృత్తి నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జన శిక్షణా సంస్థాన్ డైరక్టర్. సి.హెచ్.అప్పలనాయుడు, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్రం డిప్యూటీ డైరక్టర్ జి.మహేశ్వరరావు, అనుదీప్ ఫౌండేషన్ రీజనల్ మేనేజర్ ప్రదీప్ కుమార్ బిశ్వాస్, క్లస్టర్ మేనేజర్ ఎ.నాగేంద్ర, గ్రంథాలయ మాజీ కార్యదర్శి మళ్ల బాపునాయుడు, టైలరింగ్, బ్యూటీషియన్ బోధకులు రాపేటి ప్రేమలత, కె.మౌనిక, గ్రంథాలయ సభ్యులు కాండ్రేగుల సత్యనారాయణ (ఎస్.ఎఫ్.ఐ.), బొడ్డేడ జగ్గఅప్పారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ్మిరెడ్డి శివశంకర్, పీలా గోవింద సత్యనారాయణలను శ్రీ గౌరీ గ్రంథాలయం ఘనంగా సత్కరించింది.

## ప్రకృతిని ప్రేమిద్దాం..పర్యావరణాన్ని కాపాడుకుందాం

**– పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత– ఈ ఏడాది 2025 థీమ్ "ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం" అనే నినాదం – జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ప్రత్యేక కథనం**




**చింతపల్లి, జూన్ 4, మేజర్‌న్యూస్:** ఎన్విరాన్మెంట్ అంటే తెలుగులో పర్యావరణం... పర్యావరణం అంటే మన చుట్టూ ఉన్న ప్రదేశం. మన చుట్టూ ఉన్న ప్రదేశంలో వృక్షాలు, నీరు, గాలి, భూమి ఉన్నాయి. మానవుని దైనందిన జీవితంలో ఈ పర్యావరణ అంశాలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. నిజానికి పర్యావరణం అంటే మనం. ఈ ప్రకృతి సిద్ధమైన పర్యావరణ అంశాలు మానవ తప్పిదాల వల్ల, మనిషి అశ్రద్ధ వల్ల కలుషి తం అవుతున్నాయి. కలుషి తం లేక కాలుష్యం అనగా చెడిపోవడం. ముందు తరాల వాళ్లకు పనికి రాకుండా పోవడం. కాబట్టి ఈ ప్రకృతి సిద్ధ అంశాలైన వృక్షాలు, గాలి, నీరు మరియు నేలలను కాపాడడం వాటిని ముందు తరాల వాళ్ళకి సురక్షితంగా అందించడం మన బాధ్యత. పర్యావరణాన్ని కాపాడు కోవడం, లేక పరిరక్షించడం అంటే మనల్ని మనం కాపాడు కోవడం అని గుర్తుంచు కోవాలి." చెట్లు ప్రగతికి మెట్లు." వృక్షాల వల్ల అనేక ప్రయోజ నాలు ఉన్నాయి. వృక్షాలు వాతావరణం లోని ఉష్ణోగ్రత లను తగ్గించి వర్షాలు కురిసేట ట్లు చేస్తాయి. వృక్షాలు కార్బన్ డై యాక్సైడ్ ను గ్రహించి మనకు ప్రాణ వాయువైన ఆక్సిజన్ ను అందిస్తాయి. నేలల లోని సారం క్రమక్షయం కాకుండా కాపాడేది ఈ వృక్షాలే ఈ మేరకు వృక్షాలను కాపా డుకునే బాధ్యత మన అందరి పైన ఉంది. ఈ నేపద్యంలో ఉన్న చెట్లను నరికి వేయకుం డా రక్షిస్తూ, కొత్త మొక్కలను నాటడం మనందరి విధి. భూ మండలాన్ని ఆవరించియున్న ఒక పొర. గాలి. ఈ గాలి అనేక వాయువుల సమాహారం. వాయువుల్లో అతి ప్రధాన మైనది. జీవులకు ప్రాణం పోసేది ఆక్సిజన్. గాలిలో 21 శాతం ప్రాణవాయువు ఉంది. గాలి అనేక విధాలుగా కాలు ష్యం అవుతోంది.ప్రధానంగా వాహనాల వల్ల, పరిశ్రమల వల్ల గాలి కలుషితం అవు తోంది. కలుషితమైన గాలిని పీల్చడం వల్ల అనేక వ్యాధులు సంక్రమిస్తున్నాయి. అందువల్ల ఈ గాలి కాలుష్య కారకాలను అరికట్టే స్వచ్ఛమైన గాలిని ఆస్వాదించడం మన లక్ష్యం కావాలి. గాలి వలె నీరు కూడా మనకు జీవనాధారం. సమస్త జీవరాసులకు త్రాగ డానికి, పంటలు పండడానికి, వృక్ష సంపద ఎదుగుదలకు అనేక మానవ అవస రాలకు నీరు కావాలి. ఇంతటి ప్రాధాన్యత గల నీరు కూడా కలుషితం అవుతోంది. పరిశ్రమల నుంచి వస్తున్న అనేక వ్యర్థ రసాయన పదార్థాలను అరికట్టి, నీరు కలుషితం కాకుండా కాపాడు కోవలసిన అవసరం ఉంది. ప్రకృతి వరప్రసాదితమైన ఇంకొక అంశం నేలలు.

నేల పై భాగం సన్నటి మట్టి పొరలతో పాటు అనేక పోషక పదార్థాల ను కలిగి ఉంటుంది. ఈ సన్నటి మట్టి పొరలు, వృక్ష సంపద వృద్ధికి ఎంతో దోహదపడతాయి. పోషక పదార్థాలున్న ఈ హ్యూమస్ పొరలు పరిశ్రమలు వదిలే అనేక వ్యర్థ రసాయన పదార్థాల వల్ల పంటల్లో చీడ పీడల నివారణకు అతిగా ఉపయోగించే, ఎరువుల వల్ల కలుషితం అవుతున్నాయి. కాబట్టి కాలుష్య కారకాలను అరికట్టే కలుషితం అవుతున్న ఈ ప్రకృతి ప్రసాదితాలను కాపాడుకోవడం మన అందరి బాధ్యత. .ప్రకృతిని ప్రేమిద్దాం... పర్యావరణాన్ని కాపాడుదాం ముందు తరాలకు ఆదర్శంగా నిలుద్దాం. ఇందులో భాగంగానే ప్రపంచ పర్యావరణ దినోత్సవంను ప్రతీ ఏఢాది జూన్ 5 వ తేదీన మనం జరుపుకుంటున్నాము.. మొట్టమొదటిసారిగా 1973 జూన్ 5 వ మొదటి ప్రపంచ పర్యావరణ దినోత్సవం ను జరుపుకున్నాము..

అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రపంచ పర్యావరణ దినోత్సవం ను నిర్వహించుకోవడం ఆనవా యితీగా వస్తోంది ఈ సందర్భం గా 1973 జూన్ 5 వ తేదీన జరిగిన మొదటి సమావేశంలో ప్రపంచమంతా ఒక్కటే అనే థీమ్ తో ప్రపంచ పర్యావరణ దినోత్సవము ప్రారంభమైంది. అలా ప్రతి ఏడాది ఒక థీమ్ తో ఈ దినోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో ఈ ఏడాది 2025 "ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం". అనే నినాదంతో పర్యావరణాన్ని కాపాడు కోవలసిన బాధ్యత అందరిపై ఉంది. ఒక జీవి పుట్టుకకు జీవించడానికి పర్యావరణం చాలా ముఖ్యమైనదని భావించాలి. లేకపోతే మానవుడు పర్యావరణానికి చేసే కీడు వలన గ్లోబల్ వార్మింగ్ లాంటి విపరీత పరిణామాలు చవిచూడవలసి వస్తుందని గమనించాలి. కనుక పర్యావరణ హితమే జన హితమని ప్రతి ఒక్కరూ గమనించాలి..

## వారపు సంతలో ట్రాఫిక్ కు అంతరాయం కలిగించ వద్దు

**ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఎస్ ఐ ఎం వి రమణ ఆధ్వర్యంలో గస్తీ నిర్వహిస్తున్న పోలీసులు**



**చింతపల్లి, జూన్ 4, మేజర్‌న్యూస్:** ట్రాఫిక్ సమస్య నియంత్రణలో భాగంగా బుధవారం చింతపల్లి వారపు సంతలో ఎస్సై ఎం వి రమణ ఆధ్వర్యంలో పోలీసులు గస్తీ నిర్వహించారు. ప్రతి బుధవా రం చింతపల్లి లో వారపు సంత జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో వారపు సంతలో చిరు వ్యాపా రులు రహదారికి ఇరువైపులా తారురోడ్డును ఆనుకుని వ్యాపారాలు నిర్వహిస్తున్న క్రమంలో, ప్రతివారం పోలీసులు, రెవెన్యూ, పంచాయతీ శాఖల సమన్వయంతో వారపు సంతలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూస్తున్నారు. ఈ క్రమంలో గడచిన ఐదు రోజులుగా చింతపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకున్న ప్రభుత్వ స్థలాల ఆక్రమణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణల నేపథ్యంలో న్యాయస్థానాల ఉత్తర్వులు, జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జరుగుతున్న రహదారి విస్తరణ కార్యక్రమం లో భాగంగా బుధవారం ఎస్సై ఎం వి రమణ ఆధ్వర్యంలో పోలీసులు హనుమాన్ కూడలి నుండి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం వరకు గస్తీ నిర్వహించారు.ఈ క్రమం లో రహదారికి ఇరువైపులా చిరు వ్యాపారులు రహదారి పైకి దుకాణాలు ఏర్పాటు కాకుండా ముందస్తుగా మార్కెటింగ్ సౌలభ్యం కోసం నాబార్డ్ నిధులతో ఏర్పాటు చేసిన సంత షెడ్లలో దుకా ణాల ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## అల్లంపల్లి ఈశ్వరరావు పై దాడి చేసిన వ్యక్తులపై 307 కేసు నమోదు చేయాలి

**డీఎస్పీని కలిసి వినతిపత్రం అందించిన దళిత నాయకులు**



**నర్సీపట్నం, జూన్ 4, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం దళిత యువకుడు అల్లంపల్లి ఈశ్వరరావుపై ఇటీవల రౌడీషీటర్లు దాడి చేసి చంపేందుకు ప్రయత్నం చేసిన వారిపై అత్యాయత్నం(307) కేసు నమోదు చేయాలని నర్సీపట్నం డీఎస్పీ పి.శ్రీనివాసరావును బుధవారం దళిత, బహుజన సంఘాల నాయకులు కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విధసం రాష్ట్ర అధ్యక్షులు డా. బూసి వెంకట్రావు మాట్లాడుతూ అధికార పార్టీ అండదండలతో, అధికారులు నిందితులను కాపాడే ప్రయత్నం జరుగుతుందని, అందుకే తుమ్మితే ఊడిపోయే కేసు పెట్టి చేతులు దులిపేసుకున్నారన్నారు. ఇతర కులస్తులు కూడా విపరీతంగా దూషించుకున్నారని వారిని ఇలాగే దాడి చేసి చంపేస్తారా? దళితులు అంటే చిన్నచూపా? అని ప్రశ్నించారు. ఇక్కడ న్యాయం జరగలేదని, త్వరలోనే జాతీయ ఎస్సీ కమిషన్ను కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు. ఎప్పటికైనా ఈశ్వరరావును చంపే సూచనలు ఉన్నాయని, కాబట్టి కేసును నీరుగార్చే ప్రయత్నం చేయకుండా నిందితులపై అత్యాయత్నం(307) కేసు పెట్టాలని డిమాండ్ చేసారు. అనంతరం హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అయిన ఈశ్వరరావును ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బహుజన నాయకులు బొట్టా నాగరాజు, రాష్ట్ర ఏయిమ్ పొలిట్ బ్యూరో సభ్యులు సరమండ వీరబాబు, రాష్ట్ర స్వేరోస్ కన్వీనర్ ఎం చిట్టియ్య, ఏయిమ్ జిల్లా నాయకులు తీటి నూకరాజు, రేగిన అప్పారావు, అలమండ నాగరాజు, చేవల నాగేశ్వరావు, ఎన్. చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

## కూటమి హామీ లలో
## నాడు సూపర్ సిక్స్ - నేడు వెన్ను పోటు ఫిక్



**భీమునిపట్నం, జూన్ 4, మేజర్‌న్యూస్:** భీమిలి సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు ఒక్క పిలుపుతో ఆయన పాలన నాయకత్వం పై అపార నమ్మకంతో నలుమూలలు నుంచి వేల సంఖ్య లో తరలి వచ్చి జనసంద్ర మైన భీమిలి. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు తో మజ్జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో "వెన్నుపోటు" శాంతియుత నిరసన ర్యాలీ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం తో పాటు వేల మందితో పాదయాత్ర లో సాగి దారిపోడుగునా కూటమి ప్రభుత్వ పాలనను అంటకడుతూ ప్లకార్డులు చేత బట్టి నిరసనలతో వైసిపి శ్రేణులు హోరెత్తించడం చేశారు. కార్యక్రమం ను ఉద్దేశించి మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి పాలనలో సునరి పాలన కంటే రెడ్ బుక్ పాలనకు అడ్డూ అదుపూ లేకుండా పోయిందని, అన్నదాత సుఖీభవ లో రైతులకు ఏడాదికి ఇవ్వాల్సిన ఇరవై వేల రూపాయలు అటకెక్కించారని, కొత్త పెన్సన్ లు ఇచ్చే దాఖలాలు లేవని, ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలకు గతి లేదు చంద్ర బాబు నాయుడు హామీలకు నీతి లేదని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హమీలకు నాది బాధ్యత అని చెప్పిన పవన్ కళ్యాణ్ నాకు ఉప ముఖ్యమంత్రి పదవి నా అన్న నాగబాబుకు యంయల్సి పదవి చాలు అని ప్రశ్నించడం మరిచిపోయారు అని, బాబు వస్తే ఏటా జాబ్ గ్యారంటీ అని అడ్రస్ లేకుండా పోయిందని, పంట గిట్టు బాటు దర లేక రైతులు పడుతున్న కష్టాలు కూటమి ప్రభుత్వం కంటికి కనపడటం లేదని,50 ఏళ్ళ కే ఎస్సీ, ఎస్టీ, బిసి మైనారిటీ లకు ఇస్తామన్న పెన్షన్ లు ఏమైపోయాయో చెప్పాలని, తల్లి కి వందనం పోయి నాన్న కు ఇంధనం తేవడం లో ప్రభుత్వం సనలీకృతం అయిందని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అని చెప్పి శఠగోపం పెట్టోన ఘనత మీదే అని, ఆరోగ్య శ్రీ నిదులకు తిప్పలు పెట్టి పేద ప్రజల ఆరోగ్యం పై నిప్పులు కక్కారని, మహిళలకు ఉచిత బస్సు అని చెప్పి తుస్సు మనిపించిన ఘనత మీదే అని,నాడు పిల్ల ని ఇచ్చి పార్టీ లో విలువ ఇచ్చి పదవి ఇచ్చినా పదవి ఇచ్చిన సొంత మావ కే వెన్ను పోటు పొడిచిన చంద్రబాబు నాయుడు కి ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు కు తన పాలనతో వెన్నుపోటు పొడవడం కొత్త కాదని పాలు ఇచ్చే ఆవు ను కాదని తన్నే దున్నపోతు లాంటి కూటమి ప్రభుత్వం తెచ్చుకొని చాలా తప్పు చేసామని నేడు ప్రజలు ఎంతో బాద పడుతున్నారని ప్రజలు జగనన్న పాలన అంటే ఏమిటో కూటమి పాలన అంటె ఏమిటో ప్రతీ ది గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు తో కూటమి ప్రభుత్వం కి ఖచ్చితం గా బుద్ది చెబుతారని ఇకనైనా బుద్ధి తెచ్చుకుని ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలు చేయాలన్నారు. అనంతరం భీమిలి బంతాట మైదానం నుంచి ఆర్డీవో కార్యాలయం కి వేల మంది తో పాదయాత్ర గా వెళ్లి ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించారు. ఈ నిరసన కార్యక్రమం లో భీమిలి నియోజకవర్గం వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి
**- కడశిల్ప గ్రామంలో వేడుకలు**

**- జనసేన పార్టీ మండల అధ్యక్షుడు బుజ్జిబాబు**



**చింతపల్లి, జూన్ 4, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అల్లూరి జిల్లా చింతపల్లి మండలం కొత్తపాలెం పంచాయతీ పరిధిలోని కడశిల్ప గ్రామంలో జనసేన, బీజేపీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. మఠం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చింతపల్లి జనసేన పార్టీ మండల అధ్యక్షుడు బుజ్జి బాబు, బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు సాగిన బాలకృష్ణ తో పాటు ఆయా పార్టీల కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు..ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పాలన పూర్తయి, రాష్ట్రంలో సుపరిపాలన ప్రారంభమైన సందర్భంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక ధన్యవాదాలు" తెలిపారు. అన్ని రంగాల్లో వెనుకబడిన ఏజెన్సీ, గిరిజన, మన్య ప్రాంత ప్రజల అభివృద్ధికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కట్టుబడి ఉన్నారని ఆయన అన్నారు. గత వైకాపా ప్రభుత్వ నిరంకుశ పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి లభించిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం రాష్ట్రానికి ఒక మహర్ద శ అని బుజ్జిబాబు అభివర్ణించారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా, అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు దూసుకు పోతోందని అన్నారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలను గాలికొదిలేసి, అవినీతి, నిరంకుశ పాలనతో కొనసాగిన వై కా పా ని ప్రజలు తరిమికొట్టి, కూటమి ప్రభుత్వానికి అధికారం కట్టబెట్టారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశా రు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్య క్రమాలను చూసి ఓర్వలేక వైయస్సార్సీపీ "వెన్నుపోటు దినం" కార్యక్రమాలు చేస్తోందని, రాబోయే ఎన్నికల్లో వైయస్సార్సీపీ కను మరుగైపోవడం ఖాయమని బుజ్జి బాబు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కో- ఆర్డి నేటర్ వంతల రాజుబాబు, సీనియర్ నాయ కులు చల్లంగి రవి, కొర్ర కృష్ణ, కారెగి మచ్చే రాజు, పాంగి సుబ్బా రావు, కొర్ర బాలాజీ, శ్యామ్, త్రినాథ్, బీజేపీ పార్టీ గిరిజన మోర్చా అధ్యక్షు డు వంటారి చిన్నారావు, గ్రామ స్తులు పల్టాసింగి కిషోర్, పి.చంద్రకళ, జి. లక్ష్మి, జి, అజంత కుమారి,, వి. అనిత, పి. భవాని, గోపినాయక చరణ్, గోపినాయక త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అరకులోయలో వెన్నుపోటు దినం విజయవంతం



(తహసిల్దార్ కు వినతి పత్రం అందజేస్తున్న వైసీపీ శ్రేణులు)

**అరకులోయ, జూన్ 4, మేజర్‌న్యూస్:** అరకులోయ నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమం విజయవంతమయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అయిన ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చక పోవడం పట్ల యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్ సీపీ) నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,గిరిజనులు నిరసన వ్యక్తం చేస్తూ భారీ స్థాయిలో ర్యాలీచేపట్టారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ప్రారంభమైన ర్యాలీ పోలీస్ స్టేషన్, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయం మీదుగా స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం వరకు కొనసాగింది.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైఖరిని ఎండకడుతూ కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కదం తొక్కారు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే రేగం.మత్స్య లింగం మాట్లాడుతూ మోసపు హామీలతో ప్రజలను కూటమి ప్రభుత్వ నాయకులు వెన్నుపోటు పొడిచి నేటికీ ఏడాది పూర్తయిందన్నారు. ఎన్నికల్లో సూపర్ సిక్స్ పేరుతో పాటు 140కి పైగా హామీలు ఇచ్చి సంవత్సరం గడిచి పోతున్న సరే ఏ ఒక్క హామీ అమలు చేయకుండా రైతులకు,విద్యార్థులకు, మహిళలకు,నిరుద్యోగులకు ఇలా అన్ని వర్గాల ప్రజలకు వెన్నుపోటు పొడిచిన సందర్భంగా తమ వైయస్సార్సీపి శ్రేణులు వెన్నుపోటు దినంగా ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేసినట్టు ఆయన తెలిపారు.

తల్లికి వందనం పేరుతో పిల్లలకు వెన్నుపోటు, అన్నదాత సుఖీభవ పేరిట రైతులకు వెన్నుపోటు, నిరుద్యోగ భృతి పేరుతో నిరుద్యోగులకు వెన్నుపోటు, ఉచిత బస్సు ప్రయాణం పేరుతో మహిళలకు వెన్నుపోటు ఇలా అన్ని వర్గాల ప్రజలకు చంద్రబాబు నాయుడు వెన్నుపోటు పొడిచారని ఆయన విమర్శించారు.ఈ మేరకు కూటమి ప్రభుత్వంపై ప్రజాపక్షాన యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ పోరాటం మొదలుపెట్టినట్టు ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం తెలిపారు. అనంతరం స్థానిక తహసిల్దార్ ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి. సుభద్ర,జడ్పీటీసీలు, ఎంపీపీలు,ఎంపీటీసీలు, గ్రామపంచాయతీ సర్పంచులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినోత్సవంకు భారీ ర్యాలీ
**- సత్యాల సాగరిక వెంకట్ ఆధ్వర్యంలో..**




**ఆరిలోవ, జూన్ 4, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు ఆదేశాల మేరకు జీవీఎంసీ 13 వ వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు సత్యాల సాగరిక వెంకట్ ఆధ్వర్యంలో ఆరిలోవ చివరి బస్ స్టాప్ వద్ద ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడ నుంచి ఆటోలు, బైకులపై సుమారు 300 పైగా నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తో కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీతో బయలుదేరి వెళ్లారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్నా, ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా సంపూర్ణంగా అమలు చేయకుండా ప్రజలను వెన్నుపోటు పొడవడంతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి విశాఖ ఎస్సీ సెల్ అధ్యక్షులు గుడిపాటి విక్టర్, వార్డు మహిళా అధ్యక్షురాలు శిరీష, నాయకులు వాసు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా నూకాలమ్మ తల్లి ఆలయ ప్రతిష్ట ప్రత్యేక పూజలు

**లక్కవరపుకోట, జూన్ 04, మేజర్ న్యూస్:** మండలంలోని రేఖ గ్రామంలో నూతనంగా నిర్మించిన నూకాలమ్మత ఆలయ ప్రతిష్ట బుధవారం వైభవంగా నిర్వహించారు వేద పండితులు చంద్రమౌళి గిరి నాగేశ్వరావు రావు చైతన్య లా ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కి సంబందించి మొదటి రోజు విగ్నేశ్వర పూజ సర్వదేవతారాధన పుణ్య హావచనం పంచగవ్య ఆరాధన రక్షాబంధనం దీక్ష ఆరాధన ప్రధాన కుంభ ఆవాహన గ్రామోత్సవం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి మధ్యాహ్నం కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా జరిగిన ఊరేగింపులో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు 5వ తేదీన అమ్మవారి దగ్గర ప్రతిష్ట వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీసభ్యులు తెలియజేశారు



## వెన్నుపోటు దినం కార్యక్రమం లో భాగంగా వైసీపీ శ్రేణులు నిరసన ర్యాలీ



**పాయకరావుపేట, జూన్ 4, మేజర్‌న్యూస్:** వెన్నుపోటు దినం కార్యక్రమం లో భాగంగా పాయకరావుపేటలో వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ చేపట్టారు.పట్టణంలో ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వైసిపి నాయకులు పూలమాలలు వేసి అనంతరం ర్యాలీగా నడుచుకుంటూ తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి వినతి పత్రం అందజేశారు.ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుందని వైసిపి నాయకులు మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వైకాపా పాయకరావుపేట నియోజకవర్గం ఇంచార్జ్ కంబాల జోగులు,వైకాపా మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు,వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయి బాబా,జడ్పిటిసి లంక సూర్యనారాయణ,ఉప సర్పంచ్ జగతా శ్రీను,మాజీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబురావు,వైసిపి పట్టణ అధ్యక్షుడు ధనిశెట్టి మహేష్,వైసిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నెల్లిమర్లలో, భోగాపురం పార్టీ కార్యాలయంలో ఘనంగా ప్రభుత్వానికి ఏడాది సభలు





**పూసపాటిరేగ, జూన్ 04: మేజర్ న్యూస్:** అరాచక పాలనకు తెరపడుతూ రాష్ట్రంలో సుపరిపాలన ప్రారంభమై ఏడాది అయిన సందర్భంగా విజయనగరం జిల్లా నెల్లిమర్లలో మరియు భోగాపురం పార్టీ కార్యాలయంలో ఘనంగా సభలు నిర్వహించబడ్డాయి. మొదట నెల్లిమర్ల నగర పంచాయితీలో జనసేన పార్టీ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు జరిగిన బహిరంగ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ి మాట్లాడుతూ "రాష్ట్రంలో ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల అవసరాలను ప్రాధాన్యంగా తీసుకుని పాలన సాగిస్తున్నది. ఈ ఏడాది కాలంలో నియోజకవర్గ అభివృద్ధికి అనేక పనులు చేపట్టాం. ప్రజలందరికీ చేరువ కావడమే నా లక్ష్యం." అని తెలిపారు. ఈ సాయంత్రం భోగాపురం పార్టీ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆమె విస్తృతంగా మాట్లాడారు. "గత ఒక సంవత్సరంలో మా ప్రభుత్వం చేసిన సేవలను, నెరవేర్చిన అభివృద్ధి కార్యక్రమాలను ఈ రోజు మీ అందరితో పంచుకోవడం గర్వంగా ఉంది. నెల్లిమర్ల నియోజకవర్గంలో పక్కా రోడ్లు, త్రాగునీటి పథకాలు, వైద్య సదుపాయాలు, మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే కార్యక్రమాలు మొదలైనవన్నీ వేగంగా అమలవుతున్నాయి. ప్రతి గ్రామానికీ నా సేవ అందేలా చర్యలు తీసుకుంటున్నాం." అని వివరించారు. ఈ రెండు సభల్లోనూ మండల స్థాయి మరియు నియోజకవర్గ స్థాయి ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఈ వీడియోస్ సభలో నాయకులు కోట్ల రఘు, పడాల శ్రీనివాసరావు, బాల అప్పలరాజు, మట్ట అయ్యప్ప రెడ్డి, పల్లంటి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## జీలుగు లోవ గ్రామాన్ని సందర్శించిన తాతయ్య బాబు



**రావికమతం, జూన్ 4, మేజర్‌న్యూస్:** మండలంలో చీమలపాడు పంచాయతీ జీలుగు లోవ గ్రామాన్ని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు బుధవారం సందర్శించారు. ఇటీవల ఈ గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించిన విషయం తెలిసిందే. చీమలపాడు పంచాయతీలో గిరిజన గ్రామాలుకు విద్యుత్ సౌకర్యం లేక గిరిజనులు ఇబ్బంది పడుతున్నారని తమ దృష్టికి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి విద్యుత్ సౌకర్యం కల్పించమని గిరిజనులకు తాతయ్య బాబు తెలిపారు. పక్క రహదారి, త్రాగునీటి సౌకర్యం అంతంత మాత్రమే ఉందని గిరిజనులు తాతయ్య బాబు వద్ద గోడు వెల్లబుచ్చుకున్నారు. సాధ్యమైనంత త్వరలో ఈ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. విద్యుత్ వెలుగులు చూడమనుకున్న తమకు అధికారం చేపట్టిన ఏడాదిలోగా విద్యుత్ సౌకర్యం కల్పించినందుకు కూటమి ప్రభుత్వ నాయకులకు గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు.

## పైడితల్లమ్మ ఆలయ ప్రతిష్ట మహోత్సవం నేడు



**దేవరాపల్లి, జూన్ 4, మేజర్‌న్యూస్:** మండలంలోని ముసిడిపల్లి శివారు గౌరీ కాలనీ (నేడు ) గురువారం శ్రీ పైడితల్లమ్మ వారి ఆలయ ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవంగా జరుగుతుందని ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఉదయం 6 గంటల నుండి రత్నన్యాసం గతన్యాసం, బీజాన్యాసం, గోపూజ, మహా పూర్ణాహుతి, దాసున్యాం, యంత్ర ప్రతిష్ట శిఖర, ఆలయ విగ్రహ ప్రతిష్టలు, కల న్యాసం, దృష్ట కుంభం, దేవ దర్శనం దర్ప దర్శనం, సర్వదర్శనం, అమ్మవారికి సామూహిక పూజ, పండిత సత్కారం, మహా దాశీర్వచనం కార్యక్రమాలు జరుగుతాయి అన్నారు. ఉదయం 8:30 కు వేద పండితులచే శ్రీ పైడితల్లి అమ్మ వారి ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుండి ఆలయం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమం జరుగుతుందన్నారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి వివిధ గ్రామాల వారిచే కోలాటాలు తప్పిడుగులు కార్యక్రమం అంగరంగ వైభవంగా జరుగుతుందని కమిటీ నిర్వాహకులు తెలిపారు.

## అటల్ మార్తాన్ పోటీలకు ఏ కొత్తపల్లి విద్యార్థుల ఎంపిక

**దేవరాపల్లి, జూన్ 4, మేజర్‌న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏ. కొత్తపల్లి విద్యార్థుల సైన్స్ ప్రాజెక్ట్ అటల్ మార్తాన్ పోటీలకు ఎంపికైందని పాఠశాలలో పనిచేసే బదిలీపై జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల గోపాలపట్నం ప్రధానోపాధ్యాయిని వై. స్వర్ణలత తెలిపారు. దేశం మొత్తం మీద ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థుల నుండి 1000 మంది విద్యార్థుల ప్రాజెక్టు సెలెక్ట్ అయినట్టు ఆ పోటీలలో ఏ.కొత్తపల్లి విద్యార్థి ప్రాజెక్టు ఎంపికైనందుకు గర్వంగా ఉందని విద్యార్థులకు పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు వి శ్రీనివాస్ ని శివప్రసాద్ ని ఆమె అభినందించారు. ఈ విషయాన్ని ధ్రువీకరిస్తూ అటల్ ఇన్నోవేషన్ మిషన్ అధికారులు ఎంపికైన విద్యార్థుల జాబితాను ప్రకటించారు.

## వెన్నుపోటు దినం కార్యక్రమంలో భాగంగా వైసీపీ శ్రేణులు నిరసన ర్యాలీ



**మునగపాక, జూన్ 4, మేజర్‌న్యూస్:** వెన్నుపోటు దినం కార్యక్రమం లో భాగంగా మునగపాకలో లో వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ చేపట్టారు.పట్టణంలో ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వైసిపి నాయకులు పూలమాలలు వేసి అనంతరం ర్యాలీగా నడుచుకుంటూ తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి వినతి పత్రం అందజేశారు.ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుందని వైసిపి నాయకులు మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు దాసరి అప్పారావు, దిమ్మల అప్పారావు, బొడ్డేడ శ్రీనివాసరావు, దొడ్డి వరాహ, మొల్లేటి శంకర్, మల్ల సంజీవరావు,దొడ్డి బుజ్జి, బి శెట్టి గంగప్పలనాయుడు, ఆడారి కాశి బాబు, పథకం శెట్టి రామ జోగినాయుడు, కాంద్రేగుల నూకరాజు, కాంద్రేగుల జగన్, మద్దాల వీరు నాయుడు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా కూటమి ప్రభుత్వం ఏడాది సంబరాలు



**పాయకరావుపేట, జూన్ 4, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా పాయకరావుపేటలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఏడాది సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు కేక్ కట్ చేసి,స్వీట్లు పంచిపెట్టి పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు,పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాల బాబు,టిడిపి మాజీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు,జనసేన నాయ కుడు తోట నగేష్,కొప్పిశెట్టి వెంకటేష్,పెదిరెడ్డి శ్రీను,కంకిపాటి వెంకటేశ్వ రరావు,గొర్రెల రాజబాబు,మజ్జూరి నారాయణరావు,విలియం కేరి,ఆచంట దొర,గొల్లపల్లి నాగు ముంజులూరి దుర్గాప్రసాద్,గంపల చినరాజు, వేములపూడి అప్పారావు,బోడపాటి శ్రీను,అది తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినం కార్యక్రమానికి తరలి వెళ్లిన వైసీపీ శ్రేణులు



**దేవరాపల్లి, జూన్ 4, మేజర్‌న్యూస్:** నియోజవర్గ కేంద్రమైన మాడుగులలో బుధవారం జరిగిన కూటమి ప్రభుత్వం చేస్తున్న వెన్నుపోటు కార్యక్రమానికి దేవరాపల్లి మండలానికి చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు బారీ స్థాయిలో తరలి వెళ్లారు. మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఈర్లె అనురాధ ఆధ్వర్యంలో వైసిపి శ్రేణులు ఈ కార్యక్రమానికి బైకులపై ర్యాలీగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి,, జడ్పీటీసీ కర్రి సత్యం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూరే బాబురావు, ఎం. అలమండ సర్పంచ్ దాడి జగన్, ఏ. కొత్తపల్లి సర్పంచ్ చింతల సత్య వెంకట్ రమణ, కొత్తపెంట సర్పంచ్ రొంగలి వెంకట్రావు (నీలిమ ), రైవాడ సర్పంచ్ చల్లా లక్ష్మి నాయుడు, కె.వి రమణ, వివిధ గ్రామాల సర్పంచులు మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు, వైసిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.